PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 259 | విజయవాడ, శనివారం 22 ఏప్రిల్ 2023 | 8 + 8 పేజీలు వెల : 5. 50

Vol No | Vijayawada, Saturday 22 April 2023 | Rs



నేడు లెనిన్ 153వ జయంతి

ఖజానాకు సొమ్ము పెంచండి

- లీకేజీలు లేకుండా చూడండి
- ఆదాయ శాఖలపై సమీక్షలో సిఎం జగన్

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర ఖజానాకు రావాల్సిన ఆదాయాన్ని పెంచుకునేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆదాయ వనరుల శాఖలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదాయం రాబట్టడంలో, పన్నుల వసూళ్లలో ఎక్కడా లీకేజీలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. సంక్షేమ పథకాలు అమలు చేయాల్సిన నేపథ్యంలో అందుకు అవసరమైన నిధులపై దృష్టి సారించాలని తేల్చిచెప్పారు. అందుకుగాను సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా ఉపయోగించుకోవాలని సూచించారు. ఆదాయానికి కీలకమైన వాణిజ్యపన్నుల శాఖ, అబ్కారీ శాఖలపై మరింతగా దృష్టి సారించాలని నిర్దేశించారు.గతం కంటే వాణిజ్య పన్నుల ఆదాయం పెరిగిందని ఈ సందర్భంగా అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అంతకు ముందు ఏడాదికన్నా 2022-23లో ఆదాయంలో వృద్ధి కనిపించిందని అధికారులు వివరించారు. కర్ణాటక, మహారాష్ట్రకన్నా ఆంధ్రప్రదేశ్‌లో వృద్ధి అధికంగా నమోదైనట్లు పేర్కొన్నారు. మొత్తం మీద 2022-23లో రూ.51,481 కోట్ల ఆదాయం వచ్చిందని, ఈ ఏడాది రూ.60,191 కోట్లు లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు అధికారులు వెల్లడించారు. పన్నుల వసూళ్లలో లీకేజీలను అరికట్టి, పర్యవేక్షణ పెంచడం ద్వారా లక్ష్యాలను చేరుకుంటున్నట్లు పేర్కొన్నారు. సిఎం ఆదేశాల మేరకు డేటా అనలిటిక్స్, ఆటోమేషన్ విధానాలను అనుసరిస్తున్నట్లు వివరించారు.

రాష్ట్రంలో మత్తు పదార్ధాల వినియోగాన్ని నివారించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. వాటి సరఫరాపై దృష్టి సారించాలని ఆదేశించారు. దీనికోసం విద్యా సంస్థలు, విశ్వవిద్యాలయాల వద్ద టోల్‌ఫ్రీ నంబర్‌ను ప్రదర్శించాలని ఆదేశించారు. డ్రగ్స్ నివారణ, టోల్‌ఫ్రీ నంబర్ల పనితీరుపై ప్రతి 15 రోజులకు ఒకసారి జిల్లాల్లో మాక్ డ్రిల్ నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అధికారులు వివరిస్తూ రాష్ట్రంలో గతం కన్నా మద్యం వినియోగం తగ్గిందని వివరించారు. 2018-19లో 384.3 లక్షల కేసుల మద్యం అమ్మకాలు జరగ్గా, ఈ ఏడాది 335.9 లక్షల కేసుల అమ్మకాలు జరిగాయని, 2018-19లో 277.1 లక్షల కేసుల బీర్లు అమ్మగా, ప్రస్తుతం 116.7 లక్షల కేసుల బీర్లు అమ్ముడయ్యాయని వివరించారు.స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖలో ఆదాయం పెరుగుతున్నట్లు ఆ శాఖ అధికారులు వివరించారు. 2018-19లో రూ.4725 కోట్లు ఆదాయం రాగా, ఈ ఏడాది రూ.8071 కోట్లు వచ్చినట్లు పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ల సమయంలో ఎక్కడా అవినీతి లేకుండా క్షేత్ర స్థాయి నుంచి చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. దీనికోసం అన్ని కార్యాలయాల్లో అవినీతి నిరోధక శాఖ నంబర్లు ప్రముఖంగా ప్రదర్శించాలని తెలిపారు. కార్యక్రమాల్లో మానవ ప్రమేయాన్ని తగ్గించి, సాంకేతిక విధానాలను అనుసరించేందుకు అధ్యయనం చేయాలని, దీనిపై వచ్చే సమీక్షలో చర్చించనున్నట్లు వివరించారు. రవాణా శాఖలో 95.42 శాతంతో రూ.4,294 కోట్ల ఆదాయం లభించినట్లు వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.6,999 కోట్ల ఆదాయం లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ సమీక్షలో పలువురు మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెంలో

టెన్షన్... టెన్షన్

చంద్రబాబు రాకకు వ్యతిరేకంగా వైసిపి నిరసన

కర్రలు, రాళ్లు రువ్వుకున్న ఇరు గ్రూపులు

- గాయపడ్డ ఇద్దరు వైసిపి కార్యకర్తలు
- సెక్యూరిటీ అధికారికీ గాయాలు

పోటాపోటీ నినాదాలు చేస్తున్న టిడిపి, వైసిపి కార్యకర్తలు

ప్రజాశక్తి- యర్రగొండపాలెం, మార్కాపురం (ప్రకాశం జిల్లా)

టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లా పర్యటన నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆరు గంటల వరకు యర్రగొండపాలెంలోని మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. వైసిపి, టిడిపి శ్రేణులు ఒకరిపై ఒకరు రాళ్లు విసురుకోవడంతో వైసిపి కార్యకర్తలు ఇద్దరికి, చంద్రబాబు సెక్యూరిటీ అధికారికి గాయాలయ్యాయి. దళితులను అవమానపరిచిన చంద్రబాబు నాయుడు దళిత నియోజకవర్గంలో పర్యటించడానికి వీలులేదంటూ రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు మంత్రి క్యాంపు ఆఫీస్ వద్ద నిరసన తెలిపారు. ఎవరైనా దళితులుగా పుట్టాలని అనుకుంటారా? అంటూ గతంలో చంద్రబాబు దళిత జాతిని హీనంగా మాట్లాడారని, చంద్రబాబు కుమారుడు లోకేష్ కూడా అంబేద్కర్ జయంతి రోజునే 'దళితులు ఏమి పీకుతారు'? అనడం దళితులను అవమానించడమేనన్నారు. చంద్రబాబుకు, లోకేష్‌కు యర్రగొండపాలెంలో పర్యటించే అర్హత లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ చొక్కా విప్పి నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న టిడిపి శ్రేణులు భారీ సంఖ్యలో మంత్రి క్యాంపు ఆఫీస్ దగ్గర్లోకి వెళ్లారు. పోలీసులు వారిని అడ్డుకున్నారు. చంద్రబాబు కాన్వాయ్ మంత్రి కార్యాలయం దగ్గరకు వచ్చేసరికి వైసిపి శ్రేణులు నల్ల జెండాలు ఊపడం, బెలూన్‌లు వదలడం చేశారు. దళితులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. టిడిపి కార్యకర్తలు కూడా తమ పార్టీ జెండాలు ఊపుతూ జై చంద్రబాబు అంటూ ప్రతి నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు వాహనాన్ని అడ్డుకునేందుకు నిరసనకారులు ప్రయత్నించడంతో పోలీసులు వారిని నియంత్రించారు. చంద్రబాబు కార్లో నుంచి లేచి నిలబడి మంత్రి సురేష్ ఇంటి ముందు మాట్లాడుతూ ఒళ్లు దగ్గర పెట్టుకోవాలని వైసిపి శ్రేణులను హెచ్చరించారు. ఈ నేపథ్యంలో వైసిపి, టిడిపి శ్రేణులు సరస్పరం పార్టీ జెండాలను, రాళ్లను విసురుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఇద్దరు వైసిపి కార్యకర్తలకు గాయాలయ్యాయి. చంద్రబాబు సెక్యూరిటీ అధికారి (ఎన్‌ఎస్‌జి కమాండెంట్) సంతోష్ కుమార్ తలకు గాయమైంది. ఆయనకు మూడు కుట్లు పడ్డాయి. గిరిజనులపై అక్రమ మిగతా 2లో

సత్యపాల్ మాలిక్‌కు సిబిఐ సమన్లు

దేశంలో... (ఇంకా)

కుట్ర చేసి ఇరికించారు

- ఫేక్ ఆధార్‌పై నేనే ఫిర్యాదు చేశా
- తిరుమలలో మీడియాతో ఎంఎల్‌సి షేక్ సాబ్జీ

రాష్ట్రంలో... (ఇంకా)

డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని పునరుద్ధరించాలి

- సిలబస్‌లో తొలగింపులపై శాస్త్రవేత్తలు, విద్యావేత్తల ఆగ్రహం
- 1,800 మంది సంతకాలతో ఎన్‌సిఈఆర్‌టి డైరెక్టర్‌కు లేఖ

దేశంలో... (ఇంకా)

మోడీ పాలనను తిప్పికొడదాం

- వామపక్షాల ప్రచారభేరి సభలో వక్తలు

మ్యాజిక్ సోక్ పిట్!

- జగనన్న కాలనీల్లో ఇంకుడు గుంతలు
- రూ.3,600 కోట్ల డ్రైనేజీ వ్యవస్థ బదులు రూ.65 కోట్లతో సరిపెట్టే యోచన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జగనన్న ఇళ్ల పేరుతో ప్రభుత్వం మంజూరు చేసిన కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ, కాలువల నిర్మాణానికి ప్రభుత్వం మంగళం పాడుతోంది. రూ.3,600 కోట్లు ఖర్చయ్యే ఆ ప్రాజెక్టును చేపట్టలేమనే నిర్ణయానికి వచ్చిన ప్రభుత్వం వాటిస్థానంలో తక్కువ ఖర్చుతో సోక్‌పిట్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అవయితే రూ.65 కోట్లతో పూర్తి చేయొచ్చని ప్రతిపాదనలు రూపొందించారు. దీనిపై త్వరలోనే ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. రాష్ట్రంలో జగనన్న నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకం కింద 30 లక్షల మందికి ప్లాట్లు ఇచ్చారు. వాటిల్లో 15 లక్షలు మొదటిదశలో టార్గెట్ కాగా, ప్రస్తుతం 3.42 లక్షల ఇళ్లు పూర్తి చేశారు. జగనన్న కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి రూ.3600 కోట్లు ఖర్చవుతుందని అధికారులు ప్రతిపాదించారు. దీనిలో కాలువలు, సీవరేజ్ ట్రీట్‌మెంటు ప్లాంట్లు, పైపులైన్లు తదితర అంచనాలు వేశారు. దీనిపై టెండర్లు పిలవాలని నిర్ణయించినా అంత మొత్తం వెచ్చించలేని పరిస్థితి ఏర్పడింది. నిధులు లేమి, టెండర్లు వేసినా కాంట్రాక్టర్లు ఆసక్తి చూపించకపోవడం, బిల్లులు బకాయిలు ఉండటంతో పనులు ఇప్పట్లో చేయలేమనే నిర్ణయానికి అధికారులొచ్చారు. ప్రభుత్వం కూడా అంత ఖర్చు చేసేందుకు సుముఖంగా లేదు. దీంతో ప్రతి ఇంటికీ మ్యాజిక్ సోక్‌పిట్ల పేరుతో ఇంకుడు గుంతలు తవ్వించాలని నిర్ణయించారు. ఒక్కోదానికి రూ.6000 ఖర్చవుతుందని లెక్కవేయగా రూ.5000కు ఏర్పాటు చేసేందుకు ఓ కాంట్రాక్టరు ముందుకు వచ్చారు. ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో దీంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఇళ్లలోనూ ఇంకుడు గుంతలు తవ్వాలని నిర్ణయించారు. డ్రైనేజీ వ్యవస్థ ఇప్పట్లో ఏర్పాటు చేయడం సాధ్యం కాదని తేల్చేశారు. కట్టిన ఇళ్లలో నలుగురు సభ్యులుంటారని, ఎంత వాడుకనీరు వస్తుంది, డ్రైనేజీ నీరు ఎంత వస్తుందనే అంచనాలూ వేశారు. దీని ప్రకారం ఇంకుడు గుంతలు తీయాలని నిర్ణయించారు.

60 లీటర్లు ఇంకిపోయేలా...

ప్రస్తుతం నలుగురు సభ్యుల కోసం నిర్మిస్తున్న ఇళ్లుకావడంతో ప్రతి ఇంట్లోనూ 220 లీటర్ల నీరు వినియోగం అవుతుంది. కార్పొరేషన్లు, మున్సిపాలిటీతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో నీటి వాడకం తక్కువ. దీనిలో 110 లీటర్లు ఏదో ఒక రూపంలో వినియోగం అవుతుంది. అందులో 50 లీటర్లు టాయిలెట్లకు అవి కమోడ్ ద్వారా భూమిలోకి వెళ్లిపోతాయి. మిగిలిన 60 లీటర్లు మాత్రమే బయటకు వెళుతుంది. ఈ నీరు ఇంకిపోయేలా సోక్‌పిట్లు నిర్మించాలనేది ప్రభుత్వ నిర్ణయం.

ఎక్కడ తవ్వాలో...

ఎక్కువగా ఇళ్లస్థలాలు ఇచ్చిన చోట్ల ఎక్కువ మంది సెంటు స్థలం కేటాయించారు. అప్పట్లో ఇళ్లు నిర్మించుకోవాలి. లేకపోతే రద్దుచేస్తారనే ప్రచారంతో ఎక్కువమంది సెంటు స్థలం మొత్తానికి పునాది వేసి దానిలోనే పూర్తిగా నిర్మాణం చేపట్టారు. అప్పట్లో డ్రైనేజీ వ్యవస్థతో కలిపి ఇంటి ప్లాను రూపొందించారు. ఇప్పుడు ఇంకుడు గుంతలు ఎక్కడ ఏర్పాటు చేయాలనేది సమస్యగా మారింది. రోడ్డుపై వేస్తే ప్లాను ప్రకారం సాధ్యం కాదు. గుంతలన్నీ రోడ్లపక్కన ఇంటి ముందు తవ్వితే మురుగునీరు గుంతలోకి పోకుండా రోడ్లపైకి వస్తే మరలా మురికివాడల మాదిరి తయారవుతాయనే సంశయం కూడా అధికారులు వ్యక్తం చేస్తున్నారు. మ్యాజిక్ సోక్‌పిట్లు తప్ప మరో ప్రత్యామ్నాయం లేదని, వెంటనే వాటిని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీనిపై ఇటీవల జరిగిన గృహ నిర్మాణశాఖ సమీక్షా సమావేశంలో అధికారులు ముఖ్యమంత్రికి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. మ్యాజిక్ సోక్‌పిట్ ఏర్పాటు చేస్తామని వివరించారు. ఖర్చు తగ్గనున్న నేపథ్యంలో వెంటనే పనులు ప్రారంభించాలని సిఎం కూడా సూచించారు. అందుకోసం ఒక ఏజెన్సీని కూడా నియమించారు.

టీచర్ల బదిలీల కోసం చట్టం

- త్వరలో డిఎస్‌సి నోటిఫికేషన్
- మంత్రి బొత్స సత్యనారాయణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల బదిలీల కోసం చట్టం తీసుకొస్తామని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడించారు. బదిలీలను పారదర్శకంగా జరపాలని ప్రభుత్వం ఆలోచన అని చెప్పారు. జూనియర్ కళాశాలల లెక్చరర్ల బదిలీలు, ఇతర అంశాలపై ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి ఎంవి శేషగిరి బాబుతో శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లో ఉపాధ్యాయ బదిలీల కోసం చట్టం ఉందని, రాష్ట్రంలో కూడా అలాంటి చట్టం చేయాలనే ఆలోచన చేస్తున్నామని చెప్పారు. చట్టం తేవాలని ఉపాధ్యాయ సంఘాలు, ఎమ్మెల్సీలు కూడా ప్రభుత్వాన్ని కోరారని తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించి విధానపరమైన నిర్ణయాన్ని త్వరలోనే తీసుకుంటారని చెప్పారు. వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి బదిలీలు పూర్తిచేయాలనే ఆలోచన చేస్తున్నామన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులర్ చేస్తామన్నారు. సిఎం కూడా దీనిపై తమకు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. త్వరలో ఉపాధ్యాయ నియామకాలకు సంబంధించిన డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేస్తామని, ఖాళీలపై కసరత్తు జరుగుతుందన్నారు.

రాష్ట్రంలో ఉపాధ్యాయ ఖాళీలు 717 మాత్రమే ఉన్నాయని ఇటీవల శాసనమండలిలో చెప్పారని మంత్రిని విలేకరులు ప్రశ్నించగా.. సందర్భాన్ని బట్టి చెబుతామని, ఇటీవల డిఎస్‌సి-1998 అభ్యర్థులతో పాటు మరికొంతమందికి పోస్టింగులు ఇచ్చామన్నారు. దీనిని తీసుకుని మాట్లాడితే ఎలా అని అన్నారు. డిఎస్‌సి-1998 అభ్యర్థులను ఎంటిఎస్ విధానంలో నియామకాలు చేపడుతున్నామని, కాబట్టి ఇందులో రిజర్వేషన్లు పాటించాల్సిన అవసరం లేదనే అభిప్రాయానికి వచ్చామని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. నియామకాల్లో రిజర్వేషన్లు పాటించాలని అభ్యర్థులు తమకు వినతిపత్రాలు అందించారని తెలిపారు. విశాఖకు రాజధాని తరలించాలనేది తమ ప్రభుత్వ విధానమని, పొలిటికల్ డైవర్షన్ కాదన్నారు. న్యాయపరమైన అంశాలు వల్ల ఆలస్యమవుతోందన్నారు. విశాఖ ప్లాంట్ కేంద్ర ప్రభుత్వంలోనే ఉండాలని, ప్రైవేటీకరణ చేయకూడదనే తమ ప్రభుత్వం విధానమని చెప్పారు. విశాఖకు కావాల్సిన గనులను కేంద్ర ప్రభుత్వం కేటాయించి, ఆర్థికంగా దానిని పటిష్టపరచాలని అన్నారు.

అవినాష్ బెయిల్ వ్యవహారం..

హైకోర్టు ఆదేశాలపై సుప్రీం స్టే

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో కడప ఎంపి అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్‌కు సంబంధించి తెలంగాణ హైకోర్టు ఆదేశాలపై సుప్రీంకోర్టు స్టే ఇచ్చింది. ఈ నెల 25 వరకూ అవినాష్‌ను అరెస్ట్ చేయొద్దంటూ హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులను వివేకా కుమార్తె సునీత నర్రెడ్డి సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఆమె పిటిషన్‌పై సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహతో కూడిన ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. అవినాష్ ముందస్తు బెయిల్ అంశంలో హైకోర్టు ఉత్తర్వులు దారుణంగా ఉన్నాయని, ఆమోదయోగ్యం కాదని తప్పుబట్టింది. అవినాష్‌కు ముందస్తు బెయిల్ ఇస్తే కేసు విచారణపై ప్రభావం పడుతుందని సిబిఐ న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ధర్మాసనం స్పందిస్తూ ఈ కేసు వివరాలు వింటామని, సోమవారం మరోసారి విచారణ చేపడతామని పేర్కొంది. ఈ నెల 24 వరకు అవినాష్‌ను అరెస్ట్ చేయొద్దని సిబిఐని ఆదేశించింది. ఈ నెల 30లోపు కేసు విచారణ పూర్తి చేయాలంటూ గతంలో తాము ఇచ్చిన ఆదేశాలను పొడిగిస్తామని ధర్మాసనం తెలిపింది. హైకోర్టు ఆదేశాలపైనా, హైకోర్టు ముందున్న విచారణలపైనా స్టే విధిస్తున్నామని పేర్కొంది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసి, తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేసింది.

నేడు పిఎస్‌ఎల్‌వి -సి55 ప్రయోగం కౌంట్ డౌన్ ప్రారంభం

ప్రజాశక్తి- సూళ్లూరుపేట

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శనివారం మరో వాణిజ్య ప్రయోగానికి సర్వం సిద్ధం చేసింది. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్‌లోని మొదటి ప్రయోగ వేదికపై నుండి శనివారం మధ్యాహ్నం 2.19 గంటలకు ఇస్రో పి ఎస్ ఎల్ వి - సి 55 రాకెట్ ద్వారా సింగపూర్‌కు చెందిన టెల్ ఇయోస్ -2 ఉపగ్రహాన్ని ప్రయోగించనుంది. 741 కిలోల బరువు కలిగిన సింగపూర్ ఉపగ్రహంతో పాటు 16 కిలోల లుమొలైట్ అనే ఉపగ్రహాన్ని ప్రయోగించడానికి సర్వం సిద్ధం చేసింది. ఈ ప్రయోగానికి సంబంధించిన కౌంట్ డౌన్ ప్రయోగానికి శుక్రవారం మధ్యాహ్నం 12.50 గంటల నుండి ప్రారంభించారు. రాకెట్ ప్రయోగాన్ని విజయవంతం చేసి నెల రోజులు పూర్తి కాకముందే ఇస్రో మరో రాకెట్ సిద్ధం చేసి ప్రయోగించడం మరో రికార్డును సొంతం చేసుకోబోతుంది.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడు తున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు. అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

- సౌత్ సెంట్రల్ మజ్దూర్ రైల్వే యూనియన్ నిరసన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నేషనల్ పెన్షన్ స్కీమ్‌ను తొలగించి, పాత పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలని కోరుతూ సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు విజయవాడ రైల్వే రిజర్వేషన్ కౌంటర్ ఎంట్రన్స్ వద్ద విజయవాడ డివిజన్ ఎసిఆర్ఎమ్‌యు డివిజనల్ సెక్రటరీ జిఎన్ శ్రీనివాసరావు పిలుపులో భాగంగా ఉద్యోగులు శుక్రవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ అడిషనల్ డివిజనల్ సెక్రటరీ ఎ శ్రీనివాసరావు, డివిజనల్ ఆఫీసు బ్రాంచ్ సెక్రటరీ మోహన్‌రావు, ఆపరేటింగ్ బ్రాంచ్ సెక్రటరీ కెఎన్‌ఆర్‌కె ప్రసాద్, లోకో బ్రాంచ్ సెక్రటరీ క్రాంతికుమార్, స్టేషన్ బ్రాంచ్ సెక్రటరీ అహ్మద్ షరీఫ్, టికెట్ చెకింగ్ బ్రాంచ్ సెక్రటరీ పోలిరెడ్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల నిల్వలు వెల్లడించని వ్యాపారులపై చర్యలు

- పౌర సరఫరాలశాఖ కమిషనరు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని వ్యాపారస్తులు, మిల్లర్లు, వారి వద్ద ఉన్న నిల్వలను వెల్లడి చేయని వారితో, అక్రమంగా నిల్వలు కలిగిన వారిపై నిత్యావసరాల చట్టం-1955 సెక్షన్ 3(2)(హెచ్), 3(2)(1) ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పౌర సరఫరాలశాఖ కమిషనరు హెచ్ అరుణ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు ముఖ్యంగా కందిపప్పు ధరల్లో రెండు నెలలుగా క్రమేపి పెరుగుదల కనిపిస్తోందని ఈ నేపథ్యంలో పౌరసరఫరాలశాఖ నిత్యావసర వస్తువుల ధరలపై రెగ్యులర్‌గా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రతి బిపిఎల్ కుటుంబానికి కిలో రూ.67కు సబ్సిడీ ధరపై కందిపప్పు సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. పప్పు ధాన్యాలతో వ్యాపారం చేసే వారి వద్ద ఉన్న నిల్వలు కందిపప్పు 49,768 టన్నులు, మినపప్పు 33,216 టన్నులు, పెసలు / పెసరపప్పు 6,016 టన్నులు, శనగలు / శనగపప్పు 22,869 టన్నులు ఉన్నాయని వెల్లడించారు.

మోడీ పాలనను తిప్పికొడదాం

- వామపక్షాల ప్రచారభేరి సభలో వక్తలు

తిరుపతి బహిరంగసభలో అభివాదం చేస్తున్న నారాయణ, సీతారాం తదితరులు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ,తాడేపల్లిగూడెం

మోడీ దుర్మార్గ పాలన నుంచి విపక్షాలతో పాటు ప్రజలందరినీ చైతన్యవంతులను చేసి దేశాన్ని రక్షించుకోవాల్సిన కర్తవ్యం వామపక్షాలపై ఉందని సిపిఎం, సిపిఐ నాయకులు ఉద్ఘాటించారు. మనువాదాన్ని పారదోలి అంబేద్కర్ రాజ్యాంగాన్ని రక్షించుకోవాలన్నారు. 'బిజెపిని సాగనంపుదాం.. దేశాన్ని కాపాడుకుందాం' అనే నినాదంతో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యాన తిరుపతి, పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో శుక్రవారం బహిరంగ సభలు జరిగాయి. తిరుపతిలో సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ మాట్లాడుతూ.. గంజాయి, మత్తు పదార్థాల సరఫరాకు అదానీ పోర్టులు కేంద్రంగా మారాయని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో గ్యాస్ సిలిండర్ రూ.410 ఉండేదని, బిజెపి హయాంలో రూ.1200కు చేరిందని తెలిపారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం మాట్లాడుతూ.. మోడీ దుర్మార్గ పాలన నుంచి దేశాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 80 శాతం పేద బడుగు బలహీన వర్గాలను 20 శాతం ధనికులు శాసిస్తున్నారని తెలిపారు.

బందిపోట్లు లాంటి దేశీయ, విదేశీ కార్పొరేట్ల శక్తులతో మోడీ జతకట్టి దేశ సంపదను కట్టబెడుతోందని విమర్శించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఓబులేసు, రామానాయుడు మాట్లాడారు. పశ్చిమగోదావరిలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ.. మతోన్మాదాన్ని రెచ్చగొట్టి, లౌకికతత్వాన్ని దెబ్బతీస్తూ అట్టడుగు తరగతుల వారిపై బిజెపి పాలకులు దాడులు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రాజధాని నిర్మాణానికి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులివ్వకపోవడం దుర్మార్గమన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్. బాబూరావు మాట్లాడుతూ.. ప్రపంచ జనాభాలో మొదటి స్థానంలో ఉన్న మన దేశం, ఆకలి చావులు,, దారిద్ర్యంలోనూ మొదటి స్థానంలో నిలిచిందన్నారు. మోడీతో ప్రత్యక్షంగా, పరోక్షంగా జతకట్టిన పార్టీలను రాష్ట్రం, దేశం నుండి తరిమికొట్టాలని కోరారు. స్వాతంత్రోద్యమంలో కనీసం పాత్రలేని వారు దేశాన్ని పాలిస్తున్నారని తెలిపారు. సిపిఐ రాష్ట్ర నాయకులు నెక్కంటి సుబ్బారావు, సిపిఎం, సిపిఐ తిరుపతి, పశ్చిమగోదావరి జిల్లాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని మార్చే పనిలో బిజెపి

- కార్పొరేట్, మతోన్మాద విధానాల అమలు : బి.వెంకట్
- సునీత్ చోప్రాకు పలువురి నివాళి

సునీత్ చోప్రాకు నివాళులర్పిస్తున్న బి వెంకట్, వి శ్రీనివాసరావు, కృష్ణయ్య, దడాల సుబ్బారావు తదితరులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆశ్రిత పెట్టుబడికి, మతోన్మాద విధానాలకు అనుకూలంగా ఉండేలా రాజ్యాంగాన్ని మార్చాలని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్ విమర్శించారు. ఈ ప్రయత్నాన్ని కమ్యూనిస్టులతోపాటు లౌకిక, ప్రజాతంత్ర శక్తులు అడ్డుకోవాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ నాయకులు సునీత్ చోప్రా సంతాప సభ సందర్భంగా 'ఆశ్రిత పెట్టుబడి, మతం-గ్రామీణ పేదలపై ప్రభావం' అనే అంశంపై ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన కొరటాల భవన్‌లో శుక్రవారం సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ నరేంద్రమోడీ ప్రధాన మంత్రి అయిన తరువాత మోడీ-అదానీ బంధంతో అందరికీ ఆశ్రిత పెట్టుబడి విధానం గురించి అర్థమైందన్నారు. మతం, కులం ఆధారంగా బిజెపి రాజకీయాలు చేస్తూ ఎన్నికల్లో గెలవాలని చూస్తోందన్నారు. చరిత్రను వక్రీకరిస్తూ పాఠ్యపుస్తకాల్లో సిలబస్ మార్చిందన్నారు. బిజెపి చేస్తున్న ఈ ప్రయత్నాలను తిప్పికొట్టాలని కోరారు.

డివిఎంఎం జాతీయ నాయకులు వి శ్రీనివాసరావు మాట్లాడుతూ అదానీ పైసా పెట్టుబడి పెట్టకపోయినా రాష్ట్రంలోని సహజ వనరులను దోచిపెట్టే ప్రయత్నం జరుగుతుందని తెలిపారు. ఇది ఆశ్రిత పెట్టుబడిదారీకి పరాకాష్ట అని చెప్పారు. రాష్ట్రంలో జరుగుతున్న ఈ దోపిడీని సునీత్ చోప్రా స్ఫూర్తితో అడ్డుకోవాలని చెప్పారు. ఎపి రైతు సంఘం అధ్యక్షులు వి కృష్ణయ్య మాట్లాడుతూ మోడీ హయాంలో లక్షలాది మంది రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు ఆత్మహత్యలకు పాల్పడ్డారని చెప్పారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు నాగరాణి వందన సమర్పణ చేసిన ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం అధ్యక్షులు హరిబాబు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు దడాల సుబ్బారావు పాల్గొన్నారు.

30 మందికి ఎఎస్‌పిలుగా ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో 30 మంది డిఎస్‌పిలకు అడిషనల్ ఎస్‌పిలుగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ డిజిపి కెవి రాజేంద్రనాథ్‌రెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. సిఐడి డిఎస్‌పిలు ఎంకెఎం నాయుడు, సిహెచ్ రవికుమార్, వి శ్రీరాంబాబు, ఎన్ సురేంద్ర, మదనపల్లి డిఎస్‌పి కె కాశప్ప, తూర్పుగోదావరి సెంట్రల్ డిఎస్‌పి జెవి సంతోష్, పిసిఎస్ అండ్ ఎస్ డిఎస్‌పి పి ఉమాపతి వర్మ, ద్వారకా డిఎస్‌పి ఆర్‌విఎస్‌ఎన్ మూర్తి, వెయిటింగ్‌లో వున్న జె శ్రీనివాసులు, వై హరినాథ్‌రెడ్డి, వి భీమారావు, అనంతపురం ఎస్‌సి, ఎస్‌టి సెల్ డిఎస్‌పి ఎం అంథోనప్ప, ఎపిఎస్‌పి డిఎస్‌పిలు పి శంకర్, బిఆర్ శ్రీనివాసులు, కావలి డిఎస్‌పి ఎం వెంకటరమణ, జమ్మలమడుగు డిఎస్‌పి ఎన్ నాగరాజు, తూర్పుగోదావరి దిశ డిఎస్‌పి కె తిరుమలరావు, కాకినాడ డిఎస్‌పి ఎం వెంకటేశ్వరరావు, కాశీబుగ్గ డిఎస్‌పి ఎం శివరామిరెడ్డి, నర్సారావుపేట డిఎస్‌పి సిహెచ్ విజయ భాస్కర్‌రావు, ఏలూరు దిశ డిఎస్‌పి ఎం రమేష్‌రెడ్డి, సస్పెన్షన్‌లో వున్న డిఎస్‌పి జి రామాంజనేయులు, విజయవాడ డిఎస్‌ఆర్‌పి పి నాగరాజరెడ్డి, విజయవాడ దిశ డిఎస్‌పి వివి నాయుడు, ఇంటెలిజెన్స్ డిఎస్‌పి జె రమేష్‌రెడ్డి, కందుకూరు డిఎస్‌పి డిఎస్‌పి కె శ్రీనివాసులుకు అడిషనల్ ఎస్‌పిలుగా ఉద్యోగోన్నతి కల్పించారు.

కుట్రచేసి ఇరికించారు

- ఫేక్ ఆధార్‌పై నేనే ఫిర్యాదు చేశా
- తిరుమలలో మీడియాతో ఎంఎల్‌సి షేక్ సాబ్జీ

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో

ఫేక్ ఆధార్ కార్డులపై విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేసిన కాపీని చూపుతున్న ఎంఎల్‌సి షేక్ సాబ్జీ

'నాకేం తెలియదు. కావాలనే దర్శనం టికెట్ల కేసులో నన్ను ఇరికించారు. నాపై ఉద్దేశపూర్వకంగా కుట్రపన్నారు. న్యాయస్థానాన్ని ఆశ్రయించి నా నిజాయితీని నిరూపించుకుంటా' అని ఎంఎల్‌సి షేక్ సాబ్జీ అన్నారు. ఫేక్ ఆధార్, దర్శనం సిఫార్సు లేఖలకు సంబంధించి తనపై వచ్చిన అభియోగం నేపథ్యంలో పైవిధంగా తిరుమలలో ఆయన స్పందించారు. 32 ఏళ్లుగా ఉద్యోగ, ఉపాధ్యాయ ఉద్యమాల్లో ఉన్నానని, తనకంటూ సొంత ఆస్తి లేదని, టీచర్‌గా తనకు వచ్చే జీతం సైతం పేద పిల్లల చదువుల కోసం ఖర్చు చేస్తున్నానని తెలిపారు. ఎంఎల్‌సిగా తనకు వస్తున్న నెల జీతం లక్షా 75 వేలను ప్రజా ఉద్యమానికే ఖర్చు చేస్తున్నానని చెప్పారు. బెంగళూరుకు చెందిన తన స్నేహితుడు ఎల్.రవీంద్ర కొడుకు పుట్టిన రోజు శుక్రవారం కావడంతో వాళ్ల కుటుంబ సమేతంగా ఆరుగురు తనతోపాటు తిరుమల వచ్చారని తెలిపారు. వారి ఒరిజినల్ ఆధార్ కార్డులతోనే దర్శనానికి వచ్చారని చెప్పారు. అయితే, తనకు ప్రభుత్వం ఇచ్చిన పిఆర్ఓ ఉభయగోదావరి జిల్లాలో ఉన్నారని, ఇక్కడ తిరుపతిలో వేణుగోపాల్ అనే వ్యక్తిని పిఆర్‌ఓగా పెట్టుకున్నానని, ఆయన బంధువులు హైదరాబాద్ నుంచి నలుగురు వస్తున్నారని చెప్పడంతో తనతోపాటు వచ్చేందుకు సరేనని చెప్పానని తెలిపారు. అయితే, వారి ఆధార్ కార్డులు ఫేక్ అని తనకు తెలియదని, తెలిసిన వెంటనే తానే టిటిడి విజిలెన్స్‌కు ఫిర్యాదు చేశానని చెప్పారు. తన కారు డ్రైవర్‌కు డబ్బులు ఫోన్ పే చేశాడన్నది ఒట్టి మాటని, ఇదంతా కుట్రపూరితంగా జరిగిందని తెలిపారు. డేగా రాజు తన కారు డ్రైవరే కాదని చెప్పారు. రెండు పేజీల కంప్లయిట్‌ను విజిలెన్స్ అధికారులు తమకు అనుకూలంగా రాసి దీనిపై ఆరుగురితో బలవంతంగా సంతకాలు పెట్టించుకున్నారని విమర్శించారు. కోర్టును ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తానని తెలిపారు. కేసును తిరుమల వన్‌టౌన్ పోలీసులకు అప్పగించారని, అయితే, అక్కడ ఆ ఆరుగురూ తనపై ఫిర్యాదు చేయలేదని చెప్పారు.

ఆ నాలుగు ఆధార్ కార్డులు ఫేక్ : తిరుమల విజిలెన్స్ డిఎస్‌పి

ఎంఎల్‌సి షేక్ సాబ్జీ లెటర్‌పై పది టికెట్లు విఐపి బ్రేక్‌కు కేటాయించారని, వాటిలో నాలుగు ఆధార్ కార్డులు ఫేక్ అని తేలిందని తిరుమల విజిలెన్స్ డిఎస్‌పి గిరిధర్ తెలిపారు. దీంతో, అనుమానం వచ్చి తమ సిబ్బంది విచారణ చేపట్టారని చెప్పారు. నిందితులను అదుపులోకి తీసుకొని విచారించారని, డబ్బులు ఇచ్చామని చెప్పారని తెలిపారు. దీంతో, ఈ కేసును తిరుమల వన్‌టౌన్ పోలీసులకు అప్పగించామని చెప్పారు. ఈ కేసును సిఐలు జగన్మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్ విచారించారు. ఈ సందర్భంగా మీడియాతో సిఐ జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ సిఫార్సు టికెట్లకు సంబంధించి విచారణ జరిపామని, ఎంఎల్‌సి పిఆర్‌ఓ వేణుగోపాల్, కారు డ్రైవర్ డేగా రాజు, ఎంఎల్‌సి షేక్ సాబ్జీపై ఐపిసి సెక్షన్లు కింద 420, 468, 472, రెడ్ విత్ 34 కేసు నమోదు చేశామని తెలిపారు.

ఉద్యమ నేత వసంతకుమార్ ఆకస్మిక మృతి

- నివాళులర్పించిన పలువురు నేతలు

ప్రజాశక్తి-అమలాపురం

వసంత్ కుమార్ భౌతికయానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ వెంకటేశ్వరరావు

కెవిపిఎస్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కార్యదర్శి, ప్రజా సంఘాల నాయకులు పచ్చిమాల వసంత కుమార్ (52) గురువారం అర్ధరాత్రి గుండెపోటుతో మరణించారు. అనారోగ్యంతో అమలాపురం కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మృతదేహాన్ని ఆయన స్వగ్రామమైన వన్నె చింతలపూడి అంబేద్కర్ నగర్‌కు తరలించారు. కుటుంబ సభ్యులు, ప్రజాసంఘాల నాయకులు, సిపిఎం అభిమానుల మధ్య శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. పెద్ద కుమారుడు లెనిన్ ఎస్ఎఫ్ఐలో పని చేస్తున్నారు.

వసంత కుమార్ తండ్రి బాబ్జి ప్రముఖ న్యాయవాది, సామాజికవేత్త, దళిత నాయకులు. వసంత కుమార్ విద్యార్థి దశ నుంచే ఎస్ఎఫ్ఐ నాయకునిగా చురుకైన పాత్ర పోషించారు. కొంతకలం ప్రజాశక్తి దినపత్రిక విలేకరిగా పని చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు తదితర ప్రజా సంఘాల్లో పని చేసిన వసంత కుమార్ ప్రస్తుతం ఆయన కెవిపిఎస్ జిల్లా కార్యదర్శిగా ఉన్నారు. వసంత కుమార్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు, ఎమ్మెల్సీ ఇజ్రాయిల్, మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, సిపిఎం రాష్ట్ర నాయకులు మాల్యాద్రి, సిఐటియు ఆలిండియా ఉపాధ్యక్షులు బేబీ రాణి, సిపిఎం కాకినాడ జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్, కోనసీమ జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, వ్యవసాయ వ్యవసాయ కార్మిక సంఘం కాకినాడ జిల్లా అధ్యక్షుడు కమిడి సత్య శ్రీనివాస్, సిపిఎం నాయకులు జి.దుర్గాప్రసాద్ నూకల బలరాం, ఎం.కష్ణవేణి, పీతల రామచంద్రరావు తదితరులు పరామర్శించి, సానుభూతిని తెలిపారు.

రాజధానిలో ఇళ్ల స్థలాల రగడ

- జంగిల్ క్లియరెన్స్‌ను అడ్డుకున్న రాజధాని రైతులు
- ఆర్-5జోన్ కాలుష్యరహిత పరిశ్రమల జోన్ అని హితవు

జై అమరావతి అంటూ నినాదాలు చేస్తున్న రైతులు, మహిళలు

ప్రజాశక్తి - తుళ్లూరు, మంగళగిరి రూరల్ (గుంటూరు జిల్లా)

'నవరత్నాలు - పేద లందరికీ ఇళ్లు' పథకంలో భాగంగా రాజధాని అమరావతిలో ఇతర ప్రాంతాల వార్కి సెంటు స్థల చొప్పున పంపిణీ కోసం ఆర్ - 5 జోన్‌లో చేపట్టిన జంగిల్ క్లియరెన్స్ పనులను శుక్రవారం రాజధాని రైతులు అడ్డుకున్నారు. రాజధాని అమరావతిలో ఇతర ప్రాంతాల వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చే నిమిత్తం ప్రభుత్వం ఇటీవల జిఒ 45 జారీ చేసింది. ఇందులో భాగంగా అధికారులు జంగిల్ క్లియరెన్స్‌కు చర్యలు చేపట్టారు. రాజధానిలోని కృష్ణాయపాలెం సమీపంలో ప్రభుత్వ యంత్రాంగం పోలీసుల సహకారంతో జెసిబిలతో పిచ్చి కంపలను తొలగించే ప్రయత్నం చేయగా కష్ణాయపాలెం, మందడం, వెలగపూడి, తుళ్లూరు, రాయపూడి తదితర గ్రామాల రైతులు, మహిళలు అడ్డుకున్నారు. దీంతో రైతులకు, పోలీస్‌ల మధ్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది. వర్క్ ఆర్డర్ కాపీ లేకుండా పనులు చేయడానికి వీల్లేదని నిడమర్రులోనూ అడ్డుకోవడంతో జంగిల్ క్లియరెన్స్ నిలిచిపోయింది. ఈ సందర్భంగా వెలగపూడికి చెందిన రైతు ఇడుపుల పాటి సీతారామయ్య, కంచర్ల గాంధీ, రాయపూడికి చెందిన చిలకా బసవయ్య మాట్లాడుతూ రాజధానిలో రైతులకు ఇప్పటివరకు ప్లాట్లు ఇవ్వడం పూర్తి చేయలేదని, అభివృద్ధి ఊసే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 45 జిఒతో పేదల మీద ప్రేమ కన్నా అమరావతిని నిర్వీర్యం చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని విమర్శించారు. కోర్టులో ఉన్న అంశంపై ప్రభుత్వానికి తొందరపాటు తగదన్నారు. తుళ్లూరుకు చెందిన కాటా అప్పారావు, ఉద్దండరాయునిపాలెంకు చెందిన పులి చిన్నా మాట్లాడుతూ ముందు రాజధానిలో పేదలను ఉద్ధరించాలని ఆ తరువాత ఇతర ప్రాంతాల వారి గురించి ఆలోచించాలని కోరారు. పేదల పేరు చెప్పి ఇతర ప్రాంతాలలోని వైసిపి నాయకులకు, కార్యకర్తలకు రాజధాని భూములను కేటాయించే కుట్రలను ఆపాలని డిమాండ్ చేశారు.

రాయపూడికి చెందిన కంభంపాటి శిరీష మాట్లాడుతూ ఆర్ - 5 జోన్‌లో కాలుష్య రహిత పరిశ్రమల జోన్, టౌన్ సెంటరు జోన్, బిజినెస్ పార్క్, ఎడ్యుకేషన్ జోన్ వస్తాయని చెప్పారు. పేదలకు వారు ఉంటున్న ప్రాంతాల్లోనే ఐదు సెంట్లు స్థలం, ఇంటి నిర్మాణం కోసం రుణం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలని, తాము కూడా అండగా ఉంటామని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలతో బెంబేలెత్తుతున్న ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించేందుకు పేదలకు స్థలాలంటూ డ్రామా లాడుతోందని వారు మండిపడ్డారు.

చేనేతలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్

- యువగళం పాదయాత్రలో లోకేష్

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

మహిళలకు రంజాన్ తోఫా అందజేస్తున్న లోకేష్

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే చేనేతలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తామని, ముడి సరుకుపై రాయితీ ఇస్తామని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర శుక్రవారం కర్నూలు జిల్లా ఆదోని పట్టణంలో కొనసాగింది. ఆదోని శివారు నుండి ప్రారంభమైన పాదయాత్ర బైపాస్ క్రాస్, ఆర్ట్స్ కాలేజీ, దర్గా, ఎమ్మిగనూరు సర్కిల్, రైల్వే స్టేషన్ రోడ్డు, మేదరగేరి బ్రిడ్జి, రాయల్ మిల్ మీదుగా కడితోట క్రాస్ వరకు సాగింది. ఆదోని బైపాస్ బాధితులు లోకేష్‌ను కలిశారు. జాతీయ రహదారి 167లో భాగంగా ప్రతిపాదించిన అలైన్‌మెంట్ -2 పట్టణ మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధమైనదని, దీనివల్ల 400 కుటుంబాలపై ప్రభావం పడుతోందని తెలిపారు. అలైన్‌మెంట్ 3ను పరిగణలోకి తీసుకుని రోడ్డు నిర్మించాలని కోరారు. దీనిపై లోకేష్ స్పందిస్తూ ఆదోని మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధంగా అలైన్‌మెంట్ మార్పుపై హైవే అథారిటీకి లేఖరాస్తామని తెలిపారు. ఆదోని బైపాస్ రోడ్డు బాధితులకు న్యాయం జరిగే వరకు వారికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. కడితోట వద్ద నిర్వహించిన బహిరంగ సభలో లోకేష్ మాట్లాడుతూ తనను అడ్డుకోవడానికి పేటిఎం బ్యాచ్ వచ్చిందని, తనను గో బ్యాక్ అనడానికి వారు కర్నూలు జిల్లాకు చేసిందేమిటని ప్రశ్నించారు. రాయలసీమకు పరిశ్రమలు తీసుకొస్తే ఈ ప్రభుత్వం వాటిని పంపేసిందని విమర్శించారు. టిడిపి అధికారంలోకి రాగానే నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి అందిస్తామని, చేనేతలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. చంద్రబాబునాయుడును మంత్రి సురేష్ అడ్డుకుంటున్నారని, ధైర్యముంటే ముఖ్యమంత్రిని అడ్డుకోవాలని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి యువతను, రైతులను, బిసిలను, దళితులను మోసం చేశారని విమర్శించారు. జగనన్నను ప్రజలు తరిమికొట్టే రోజు తొందరలోనే వస్తుందన్నారు. సభకు ముందు సిరిగుప్ప క్రాస్ వద్ద పాదయాత్ర వెయ్యి కిలోమీటర్ల మైలురాయిని లోకేష్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ మంత్రులు భూమా అఖిలప్రియ, అమర్నాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీటీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

రాజధానిలో పేదలకూ నివాస కల్పనే ధ్యేయం : ప్రభుత్వం

- తీర్పును రిజర్వులో పెట్టిన హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

రాజధాని అమరావతి ప్రాంతంలో పేదలకు నివాస కల్పన చేయడం ద్వారా సామాజిక న్యాయ సాధనే తమ లక్ష్యమని హైకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం తెలియజేసింది. మొత్తం రాజధాని భూమిలో ఐదు శాతం పేదల ఇళ్లకు కేటాయించాలన్న చట్ట నిబంధనను అమలు చేయడమే తమ ఉద్దేశమని ప్రభుత్వం తరఫున అదనపు ఎజి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి చెప్పారు. గత ప్రభుత్వం 44 ఎకరాలనే కేటాయించిందన్నారు. సిఆర్‌డిఎ చట్టాన్ని సవరించి మాస్టర్ ప్లాన్‌లో ఆర్ 5 జోన్‌ను కొత్తగా ఏర్పాటు చేసి పేదలకు 1,134 ఎకరాల భూమిని ఇళ్ల స్థలాలకు కేటాయించాలని నిర్ణయించినట్లు వివరించారు. ఈ చర్యను తప్పుపడుతూ అమరావతి రైతులు చేస్తున్న వాదనను కొట్టేయాలని కోరారు. సిఆర్‌డిఎ నుంచి 1,134 ఎకరాలను రూ.1100 కోట్లను రాష్ట్రం వెచ్చించి కొనుగోలు చేస్తోందన్నారు. సిఆర్‌డిఎ ప్రతిపాదనలను గ్రామసభలు తిరస్కరించాయని పిటిషనర్ల తరఫున న్యాయవాదుల వాదించారు. ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకున్న చర్యలను అడ్డుకోవాలని కోరారు. ఆర్ 5ను సవాల్ చేసిన కేసులో మధ్యంతర పిటిషన్లపై వాదనలు పూర్తి కావడంతో ఉత్తర్వులను తర్వాత వెలువరిస్తామని చీఫ్ జస్టిస్ పికె మిశ్రా, జస్టిస్ నైనాల జయసూర్యతో కూడిన డివిజన్ బెంచ్ శుక్రవారం ప్రకటించింది.

యర్రగొండపాలెంలో టెన్షన్.. టెన్షన్



గాయపడిన సెక్యూరిటీ సిబ్బందితో మాట్లాడుతున్న చంద్రబాబు

మొదటిపేజి తరువాయి

కేసులు రద్దు చేస్తా అధికారంలోకి రాగానే గిరిజనులపై అక్రమ కేసులు రద్దు చేస్తానని చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు. ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి ఆయన యర్రగొండపాలెం వచ్చారు. ముందుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ఎన్‌టిఆర్ విగ్రహం వరకు రోడ్డు షో నిర్వహించారు. అనంతరం చైతన్య రథంపై నుంచే మాట్లాడారు. దేశానికి 80 శాతం గంజాయి మన రాష్ట్రం నుంచే సరఫరా అవుతోందని ఆరోపించారు. ఎండూరివారిపాలెం, గణపవరం, పుల్లలచెరువు గ్రామాల్లోని అసైన్డ్ భూములపై ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తామన్నారు. దోర్నాల మండలంలో 205 ఎకరాలు, పెద్దారవీడు మండలంలో 230 ఎకరాలు, పుల్లలచెరువు మండలో 289 ఎకరాల అసైన్డ్ భూములను మంత్రి సురేష్ అనుచరులు ఆక్రమించుకున్నారని ఆరోపించారు. వీటిపై కూడా ట్రిబ్యునల్ ఏర్పాటు చేసి అసలైన లబ్ధిదారులకు పంపిణీ చేస్తానని తెలిపారు. నా మీద దాడికి మంత్రి సురేష్ ప్రయత్నించాడని, వైసిపి నాయకులకు, కార్యకర్తలకు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నానని చంద్రబాబు అన్నారు. 'అధికారంలోకి వచ్చేది మేమే. మీ అంతు చూస్తాం' అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

జగన్ ఆదాయం పెరిగింది... రైతన్నల ఆదాయం తగ్గింది.. : చంద్రబాబు

రాష్ట్రంలో సిఎం జగన్ ఆదాయం పెరిగిందని, రైతుల ఆదాయం మాత్రం తగ్గిందని చంద్రబాబునాయుడు విమర్శించారు. ప్రతి రైతుపై రూ.2.45 లక్షల అప్పు భారం మోపారన్నారు. తాను మాత్రం రైతుని రాజుని చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నానని తెలిపారు. ప్రకాశం జిల్లా మార్కాపురంలోని శ్రీసాయి బాలాజీ హైస్కూల్ సమీపంలో నిర్వహించిన రైతుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. 'నేను రైతు బిడ్డను. వ్యవసాయం తెలిసిన వాడిని. రైతుల కష్టాలు చూసిన వాడిని. మీరు చేసే సలహాలు, సూచనలతో వచ్చే ఎన్నికల్లో టిడిపి మేనిఫెస్టో ఉంటుంది' అని అన్నారు. ప్రజా అవసరాల కోసం భూములిచ్చిన రైతులపై ఈ ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టి వేధిస్తోందని విమర్శించారు. ప్రశ్నించిన వారిని జైళ్లకు పంపుతోందని దుయ్యబట్టారు. ఈ ప్రభుత్వం వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించి రైతుల మెడలకు ఉచ్చు బిగిస్తోందన్నారు. పలువురు రైతుల ప్రశ్నలకు చంద్రబాబు సమాధానం ఇచ్చారు.

అమెరికాలో ఏలూరు యువకుడు దుర్మరణం

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్, పాలకొల్లు

ఉన్నత విద్యాభ్యాసానికి అమెరికా వెళ్లి పార్ట్‌టైమ్ ఉద్యోగం చేసుకుంటున్న తెలుగు యువకుడు తుపాకీ తూటాలకు బలయ్యారు. దీంతో ఏలూరులో విషాదఛాయలు అలుముకున్నాయి. ఏలూరు అశోక్‌నగర్‌కు చెందిన వీర వెంకటరమణ, జయశ్రీ దంపతులకు పెద్దకొడుకు వెంకటేష్, చిన్న కుమారుడు సాయేశ్ (24) ఉన్నారు. తండ్రి ఆకాంక్ష మేరకు కెనరా బ్యాంకులో రూ.30 లక్షలు ఎడ్యుకేషన్ లోన్ తీసుకుని ఇంజినీరింగ్ ఆఫ్ మాస్టర్స్ (ఎంఎస్) చేసేందుకు 2020లో అమెరికా వెళ్లాడు. అక్కడ గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్‌లో సాయేశ్ పార్ట్‌టైమ్‌గా పని చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్‌లోకి దుండగుడు చొరబడి డబ్బులు డిమాండ్ చేశాడు. పోలీసులకు సమాచారం ఇచ్చేందుకు అలారం బటన్ నొక్కేందుకు సాయేశ్ ప్రయత్నించడంతో దుండగుడు కాల్పులు జరిపాడు. తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఈ సంఘటన భారత కాలమానం ప్రకారం బుధవారం అర్ధరాత్రి 12.50 గంటల సమయంలో జరిగింది. భౌతికకాయాన్ని ఇండియాకు తీసుకు వచ్చేందుకు ఏలూరు జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టారు. మృతుని తండ్రి వీర వెంకటరమణ ఏలూరులోని సిఆర్ఆర్ కళాశాలలో ఎకనామిక్స్ లెక్చరర్‌గా పనిచేస్తూ నాలుగేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. తల్లి జయశ్రీ గృహిణి. పాలకొల్లుకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ వీర సత్యం కుమారుడు వెంకటరమణ.

అటవీ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్‌గా శ్రీనివాస్

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ శాఖ అభివృద్ధి సంస్థ డైరెక్టర్‌గా తిరుపతికి చెందిన వైసిపి నాయకులు నైనారు శ్రీనివాస్ నియమితులయ్యారు. ఇందుకు సంబంధించి రెండు సంవత్సరాల కాలపరిమితితో రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు విడుదల చేసింది. గత ఎన్నికల్లో వైసిపి గెలుపునకు కృషి చేసిన శ్రీనివాస్ సేవలను గుర్తించి, ఆయనకు ఈ పదవిని కట్టబెట్టింది. తనపై నమ్మకముంచి పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

దోసపాడు భూపోరాటంపై నిర్బంధం

- నడి రోడ్డుపై దళిత మహిళల ఆందోళన
- అధికారుల హామీతో తాత్కాలిక విరామం

ప్రజాశక్తి - దెందులూరు (ఏలూరు)

ఏలూరు జిల్లా దెందులూరు మండలం దోసపాడు గ్రామంలో దళితుల భూ పోరాటంపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. రోజురోజుకీ పోరు ఉధృతం అవుతుండటంతో పోలీసు బలగాలను జిల్లా అధికారులు రంగంలోకి దింపారు. చెరువుల్లోకి దళితులను వెళ్లనీయకుండా ప్రత్యేక బలగాలతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అయినా మండుటెండను లెక్కచేయకుండా దళిత మహిళలు నడిరోడ్డుపై బైఠాయించి అధికారుల తీరుపై నిరసన తెలిపారు. దీంతో పోలీసులకు, ఆందోళనకారులకు తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది. ఓ దశలో మహిళలను పక్కకు ఈడ్చేయడానికి పోలీసులు ప్రయత్నించగా మహిళలు ప్రతిఘటించారు. సమస్య తీవ్రతను పోలీసులు ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లి ఆందోళనకారులతో చర్చలు జరిపారు. ఈ నెల 29న జాయింట్ కలెక్టర్ కోర్టులో ఈ కేసు విచారణకు వస్తుందని, అప్పుడు మీ అందరికీ కోర్టు నుంచి నోటీసులు వస్తాయని, మీ వద్ద ఉన్న ఆధారాలను కోర్టుకు సమర్పించాలని ఆందోళనకారులకు దెందులూరు తహశీల్దార్ ఎన్‌వి.నాంచారయ్య సూచించారు. కోర్టు తీర్పు వచ్చే వరకు ఇరుపక్షాలు వివాదాస్పద చెరువులోకి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని ఆందోళనకారులు పట్టుబట్టడంతో పోలీసు, రెవెన్యూ అధికారులు ఇందుకు అంగీకరించారు. రెవెన్యూ శాఖ నుంచి ఇద్దరిని, పోలీసు శాఖ నుంచి ఇద్దరిని కాపలాగా నియమిస్తున్నట్లు రెవెన్యూ, పోలీసు అధికారులు తెలిపారు. ఆందోళనకారులు శాంతించి ఆందోళనను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో దళిత మహిళలు చవళ్లమూడి ఏసుమణి, లలిత, దేవ కృపామణి తదితరులు పాల్గొన్నారు.

చెరువుల్లోకి వెళ్తున్న దళిత మహిళలను అడ్డుకుంటున్న పోలీసులు

డిఇఒ సహా నలుగురిపై సస్పెన్షన్ వేటు

- మరో ముగ్గురిపై చర్యలకు ఆర్‌జెడికి విద్యా శాఖ ముఖ్యకార్యదర్శి ఆదేశం

ప్రజాశక్తి-సీతంపేట, భామిని (పార్వతీపురం మన్యం జిల్లా)

విధుల్లో అలసత్యం వహిస్తున్నారంటూ పార్వతీపురం మన్యం జిల్లా డిఇఒ సహా నలుగురిపై పాఠశాల విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ సస్పెన్షన్ వేటు వేశారు. మరో ముగ్గురిపై చర్యలు తీసుకోవాలని ఆర్‌జెడి జ్యోతికుమారిని ఆదేశించారు. రెండు రోజులుగా జిల్లాలో పాఠశాలలను పరిశీలిస్తున్న ప్రవీణ్ ప్రకాష్ అధికారుల పనితీరు బాగోలేదంటూ మండిపడ్డారు. శుక్రవారం సీతంపేట, భామిని మండలాల్లోని పలు పాఠశాలలను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలు బాగోలేవని, సెలవులు వచ్చేస్తున్నా ఇంకా పాఠ్యపుస్తకాలు ఇవ్వలేదని అధికారులపై మండిపడ్డారు. గురువారం వీరఘట్టాంలో పర్యటించి రేగులపాడు కెజిబివిలో నవంబర్‌లో ఇవ్వాల్సిన ఎన్‌సిఆర్‌టి 8వ తరగతి సెమిస్టర్ పుస్తకాలు నేటికీ పంపిణీ చేయలేదంటూ అక్కడి ఎంఇఒపైనా, పాఠశాల ప్రిన్సిపల్‌పైనా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే డిఇఒ ఎస్‌డిఇ రమణ, వీరఘట్టం ఎంఇఒ పి కృష్ణమూర్తి, అసిస్టెంట్ గర్ల్ చైల్డ్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె రోజా రమణి, కెజిబివి ప్రిన్సిపల్ రోహిణిని సస్పెండ్ చేస్తూ ఉత్తుర్వులు జారీ చేశారు. మన్యం జిల్లా డిఇఒగా ఇన్‌ఛార్జి బాధ్యతలను ఆర్‌జెడి జ్యోతికుమారికి అప్పగిస్తున్నట్లు తెలిపారు. పాఠ్యపుస్తకాల పంపిణీ సక్రమంగా జరగకపోవడంపై సీతంపేట ఐటిడిఎ పిఒ కల్పన కుమారిని విచారణ చేయాలని ఆదేశించారు. సీతంపేట మండలం మర్రిపాడు పాఠశాలలో సగం మంది విద్యార్థులు బెంచీల మీద, సగం మంది విద్యార్థులు నేల మీద కూర్చోవడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో వర్క్‌బుక్‌లు రాయించకపోవడం, పాఠశాలలో తాగునీటి ప్లాంట్ పనిచేయకపోవడం, గడువు తేదీ ముగిసి చక్కీలు పాఠశాలలో ఉండడంతో ఎంఇఒ ఆనందరావు, మర్రిపాడు ఎంపిపి స్కూలు హెచ్‌ఎం రామినాయుడు, నాలుగో తరగతి విద్యార్థితో వర్క్‌బుక్ రాయించని భామిని జెడ్‌పి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు (ప్రస్తుతం దిమ్మిడిజోల ఉపాధ్యాయుడు) రాంబాబుపై చర్యలు తీసుకోవాలని జ్యోతి కుమారిని ఆదేశించారు.

భామినిలో జూనియర్ కళాశాల నాడు-నేడు పనులను పరిశీలిస్తున్న ప్రవీణ్ ప్రకాష్

చంద్రబాబువి హత్యా రాజకీయాలు

- మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో హత్యా రాజకీయాలను పెంచి పోషిస్తున్నది చంద్రబాబు నాయుడేనని పౌరసరఫరాలశాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు విమర్శించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో వంగవీటి రంగాను చంద్రబాబే హత్య చేయించారని మాజీ మంత్రి హరిరామజోగయ్య చెప్పారని అన్నారు. మల్లెల బాబ్జీ మృతి వెనుక, వివేకానందరెడ్డి హత్య వెనుక చంద్రబాబు వున్నారని ఆరోపించారు. విశాఖ విమానాశ్రయంలో కోడి కత్తితో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై హత్యాయత్నం చేయించారన్నారు. అధికారంలో వున్నపుడు ప్రజలకు ఏమీ చేయని చంద్రబాబు.. ఇప్పుడు మళ్లీ పేదలను మోసం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. చంద్రబాబు కుట్రలు తమనేత ముందు సాగవని అన్నారు. ప్రజలు కూడా చంద్రబాబు కొత్తగా చేస్తున్న వాగ్దానాల పట్ల అప్రమత్తంగా వుండాలని కోరారు.

ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు

- ఐదుగురు మావోయిస్టులకు గాయాలు

ప్రజాశక్తి - చింతూరు (అల్లూరి సీతారామరాజు జిల్లా)

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుకుమా జిల్లా కుంట బ్లాక్ పరిధిలో శుక్రవారం తెల్లవారుజామున మావోయిస్టులకూ, పోలీసులకూ మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఐదుగురు మావోయిస్టులకు బుల్లెట్ గాయాలైనట్లు సుకుమా జిల్లా ఎస్‌పి సునీల్ శర్మ తెలిపారు. విత్ అభియాన్ పేరుతో దండకారణ్యంలో మావోయిస్టుల ఏరివేతలో భాగంగా డిఆర్‌జి పోలీసు బలగాలు కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. కుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని గుంపాడు అటవీ ప్రాంతంలో మావోయిస్టు అగ్రనేత కమాండర్ కోసి సమావేశం నిర్వహిస్తున్నట్టు సమాచారం అందింది. ఈ నేపథ్యంలో డిఆర్‌జి బలగాలు అటుగా వెళ్తున్న క్రమంలో మావోయిస్టులు ఒక్కసారిగా కాల్పులు జరిపారు. పోలీసులు ఎదురుదాడికి దిగారు. ఈ ఘటనలో ఐదుగురు మావోయిస్టులు గాయపడ్డారు.

లారీని తగలబెట్టిన మావోయిస్టులు

నారాయణపూర్ జిల్లాలో శుక్రవారం ఉదయం మావోయిస్టులు రోడ్డుకు అడ్డంగా చెట్లు నరికేశారు. ఓ లారీకి నిప్పు పెట్టారు. డోన్గరి నుంచి ఇనుప ఖనిజం తీసుకువచ్చేందుకు వెళ్తుండగా ఓర్చా, కాప్సీ వద్ద మావోయిస్టులు లారీని నిలుపుదల చేసి నిప్పుపెట్టారు. ఈ ఘటనతో స్థానిక పోలీసులు అప్రమత్తమయ్యారు.

నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా

రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము
ప్రాజెక్ట్స్ ఇంప్లిమెంటేషన్ యూనిట్, డి.నెం. 1-5-564/సి, బాలాజీ కాలనీ,
లక్ష్మీ నారాయణ కళ్యాణ మండపం ఎదురుగా, తిరుపతి - 517502.
ఫోన్: 08772245060, e-mail: nhaitirupati@gmail.com

బహిరంగ ప్రకటన

దిగువ పట్టికలో పేర్కొనబడిన అధికారిక ప్రకటన నెంబరును పాటిస్తూ, ప్రజానీకానికి ఇందుమూలముగా, తెలియజేయునది ఏమనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్‌హెచ్ నెం. 565 మీద సంబంధిత రూటు వద్ద దిగువ తెలిపిన వినియోగ రుసుము ప్లాజాను ఉపయోగించే ప్రయాణీకుల నుండి మార్చబడిన (సవరించబడిన) వినియోగ రుసుము 23-4-2023 (00.00గం.) నుండి వర్తింపుతో వసూలు చేయబడుతుంది.

క్రమ సంఖ్య	టోల్ ప్లాజా పేరు	సెక్షన్	ఎస్.ఒ. నెంబరు & తేదీ.
1.	రాపూర్ టోల్ ప్లాజా తిరుపతి జిల్లా, ఆంధ్రప్రదేశ్	ఎన్.హెచ్-565లో దోర్నాల టి జంక్షన్ - పెంచలకోన - ఏర్పేడు సెక్షన్ (డిజైన్ కిమీ 360+156 నుండి కిమీ 485+718 మరియు ప్రస్తుతం ఉన్న కిమీ.361+330 నుండి కిమీ.509+400)	ఎస్.ఒ. నెం. 1516(ఇ) తేది: 29-03-2023

పైన తెలిపిన వివరాల మేరకు 23-04-2023 (00.00 గం.) నుండి 31-03-2024 (24.00 గం.) వరకు వసూలు చేయబడనున్న అనుమతించబడిన రుసుము వివరాలు దిగువన యివ్వబడినవి.

రాపూర్ టోల్ ప్లాజా

వాహనాల రకము	ఒకవైపు ప్రయాణానికి రుసుము	ఒకరోజు లోపు తిరుగు ప్రయాణానికి రుసుము	ఒక నెలలో 50 ఒకవైపు (సింగిల్ ప్రయాణాలకు నెలవారీ పాస్ కొరకు రుసుము	ఫీజు ప్లాజా ఉన్న జిల్లాలో రిజిస్టరైన వాణిజ్య వాహనాల కొరకు ఒకవైపు ప్రయాణానికి రుసుము
కారు, జీపు, వ్యాన్ లేదా తేలికపాటి మోటరు వాహనం	85	125	2810	40
తేలికపాటి వాణిజ్య వాహనం, తేలికపాటి సరుకుల వాహనం లేదా మినీ బస్సు	135	205	4540	70
బస్సు లేదా ట్రక్కు (2 ఇరుసులు)	285	430	9510	145
మూడు - ఇరుసులు వాణిజ్య వాహనాలు	310	465	10375	155
HCM లేదా EME లేదా MAV (నాలుగు నుండి ఆరు ఇరుసులు)	445	670	14910	225
భారీ వాహనాలు (ఏడు లేదా అంతకన్నా ఎక్కువ ఇరుసులు)	545	815	18155	270

2023-24 సంవత్సరానికి టోల్ ప్లాజా నుండి 20 కి.మీ. పరిధిలో నివసిస్తున్నవారి స్థానిక వాణిజ్యేతర వాహనాల కొరకు వర్తించే నెలవారీ పాస్ రేటు రూ. 330.00. దిగువ తెలిపిన విధంగా విధించబడే మరియు వసూలు చేయబడే రుసుము సదరు టోల్ ప్లాజా కొరకు నిర్దేశించబడిన నికర రోడ్డు పొడవు నిమిత్తం దిగువ తెలిపిన టోల్ ప్లాజా వద్ద చెల్లించాల్సి ఉంటుంది.

టోల్ ప్లాజా ప్రదేశము	దేని నిమిత్తం రుసుము చెల్లించవల్సి ఉన్నదో సదరు రోడ్డు & కట్టడము పొడవు (కి.మీ.లలో)
రాపూర్ టోల్ ప్లాజా - కి.మీ. 443+800 తిరుపతి జిల్లా, రాపూరు గ్రామ సమీపంలో	83.562 కి.మీలు

హైవేస్ సెక్షన్ పై బహుళ ప్రయాణాలు, పాస్‌లు దిగువ తెలిపిన రేట్ల చొప్పున జారీ చేయబడతాయి:

చెల్లించవలసిని సొమ్ము	అనుమతించబడే గరిష్ఠ ఒకవైపు ప్రయాణాలు	చెల్లుబాటు వ్యవధి
ఒకవైపు ప్రయాణానికి ఒకటిన్నర రెట్ల రుసుము	రెండు	చెల్లింపు సమయం నుండి ఇరవై నాలుగు గంటలు
యాభై సింగిల్ ప్రయాణాలకు చెల్లించవల్సిన సొమ్ములో 2/3వ వంతు	యాభై	చెల్లింపు తేదీ నుండి ఒక నెల

రూల్స్‌కి అనుసరించి ఆయా కేటగిరీల కొరకు నిర్దిష్టంగా అనుమతించబడిన లోడ్‌కు మించి లోడ్ చేయబడిన మెకానికల్ వెహికల్స్, తదుపరి హయ్యర్ కేటగిరీ వెహికల్స్‌కు వర్తించే రేట్ల చొప్పున రుసుమును చెల్లించవల్సి ఉంటుంది మరియు పరిమితికి మించి ఉన్న లోడ్‌ను తొలిగిస్తే తప్ప హైవే సెక్షన్‌ను వినియోగించుకునేందుకు అట్టి మెకానికల్ వెహికల్స్ అనుమతించబడవు.

సం/- ప్రాజెక్ట్ డైరెక్టర్, NHAI, PIU - తిరుపతి

రోడ్లను మాత్రమే కాదు, దేశాన్ని నిర్మిస్తుంది

నంద్యాల ఎంపి కాన్వాయ్‌ని అడ్డుకున్న రైతులు

గ్రామసభ జరుపుతామని హామీతో ఆందోళన విరమణ

ప్రజాశక్తి-నంద్యాల కలెక్టరేట్

నంద్యాల నుంచి జమ్ములమడుగు వరకు ఏర్పాటు చేయనున్న జాతీయ రహదారి నిర్మాణం కోసం తమ భూములు తీసుకోవడాన్ని నిరసిస్తూ శుక్రవారం కానాల, రైతు నగరం గ్రామాల రైతులు కోవెలకుంట్ల నంద్యాల రహదారిపై రాస్తారోకో చేపట్టారు. నంద్యాల నుండి కోవెలకుంట్ల వైపుగా వెళ్తున్న ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి కాన్వాయ్‌ను రైతులు, సిపిఎం, ఎపి రైతు సంఘం నాయకులు అడ్డుకున్నారు. తమ భూముల్లో అధికారుల సర్వేను ఆపాలని రైతులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం మొదట సూచించిన ప్రకారం కాకుండా, రియల్ ఎస్టేట్ భూములను, అధికార పార్టీ నాయకుల భూములను కాపాడేందుకే అలైన్‌మెంట్ మార్చి సర్వే చేస్తున్నారని, తక్షణమే సర్వే పనులు ఆపాలని రైతు సంఘం నాయకులు, బాధిత రైతులు ఎంపిని నిలదీశారు. సర్వే పనులు ఆపే వరకు ఆందోళన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. దీంతో ట్రాఫిక్ స్తంభించి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సర్వే పనులు ఆపితేనే కాన్వాయ్‌కి అడ్డు తప్పుకుంటామని రైతులు తేల్చిచెప్పడంతో చివరకు ఎంపి నేరుగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతితో ఫోన్లో మాట్లాడారు. జాతీయ రహదారి నిర్మాణం కోసం భూసేకరణకు చేపడుతున్న సర్వే పనులు ఆపాలని సూచించారు. ప్రత్యామ్నాయం కోసం గ్రామసభ జరిపి భూసేకరణ పనులు చేపడుతామని ఎంపి హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. ఎంపి హామీతో తాత్కాలికంగా ఆందోళన విరమిస్తున్నామని, హామీలు అమలు చేయకుంటే పోరాటం చేస్తామని తెలిపారు. ఈ ఆందోళనకు సిపిఎం, ఎపి రైతు సంఘం నాయకులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎ.రాజశేఖర్, సహాయ కార్యదర్శి టి.రామచంద్రుడు, సిపిఎం నాయకులు నరసింహ, బాలవెంకట్, నిరంజన్ పాల్గొన్నారు.

నంద్యాల ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి కాన్వాయ్‌ను అడ్డుకున్న రైతులు, ఎపి రైతు సంఘం నాయకులు

జగన్ ప్రభుత్వం ఓడిపోవడం ఖాయం

- మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

వచ్చే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం ఓడిపోవడం ఖాయమని, జగన్ ఇంటి ముఖం పట్టడానికి ఇంకా 350 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని టిడిపి మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర వెయ్యి కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విజయోత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తితో కలిసి గంటా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకేష్ పాదయాత్రను అడ్డుకునేందుకు ప్రభుత్వం ఎన్నో అడ్డంకులు సృష్టించిందని, ప్రజల ఆదరణ చూసి వెనక్కు తగ్గిందని తెలిపారు. జగన్ ఇంటికి వెళ్లిపోవడం ఖాయమని, మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే దీనికి తార్కాణమని అన్నారు. విశాఖలో దసపల్లా, సిబిసిఎన్‌సి, ఎన్‌సిసి, హయగ్రీవ భూములు, రామానాయుడు స్టూడియోలో లేఅవుట్ తదితరాల గురించి సిఎం జగన్మోహన్‌రెడ్డి, మంత్రి అమర్‌నాథ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ముందు విశాఖ ప్రజలకు భరోసా కల్పించి, ఆ తర్వాత రాజాధాని కోసం మాట్లాడాలని అన్నారు. సీతకొండకు వైఎస్ఆర్ వ్యూ పాయింట్‌గా పేరు మార్చడం దారుణమని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

కాలిపోతున్న ప్లాస్టిక్ పైపులు

రాజధాని ప్రాంతంలో అగ్నిప్రమాదం

ఆహుతైన నిర్మాణ సామగ్రి

ప్రజాశక్తి - తుళ్లూరు (గుంటూరు జిల్లా)

రాజధాని ప్రాంతంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం నెక్కల్లులో బిఎస్ఆర్ ఇన్ఫ్రాటెక్ ఇండియా లిమిటెడ్ సంస్థకు చెందిన ప్లాస్టిక్ పైపుల నిల్వల డంప్‌లో శుక్రవారం ఉదయం జరిగిన అగ్నిప్రమాదంలో భారీ నష్టం వాటిల్లింది. సుమారు 20 ఎకరాల్లో పెద్ద ఎత్తున నిల్వ ఉంచిన ప్లాస్టిక్ పైపులు మంటలకు కాలిపోయాయి. పైపులతోపాటు లారీలు, ఇతర వాహనాలను మరమ్మతులు చేసే షెడ్డు పూర్తిగా దగ్ధమైంది. అగ్నిమాపక అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. దీంతో కార్మికుల నివాసం కోసం నిర్మించిన షెడ్డులకు ప్రమాదం తప్పింది.

పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి, సంస్థ సూపర్‌వైజర్ లక్ష్మణ్ బెహరా, కాపలాదారులు బాపయ్య, ప్రభాకరరావులను విచారించారు. ఉదయం 10 గంటల సమయంలో పైపులు ఉన్న చోట నుంచి మంటలు వచ్చాయని, వెంటనే సంస్థ డైరెక్టర్ నారాయణ మూర్తి, అశోక్‌లకు సమాచారం అందించామని వారు పోలీసులకు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రాజధాని ప్రాంతంలో మురుగునీటి కాలువల నిర్మాణం కోసం పెద్దఎత్తున పైపులను తీసుకొచ్చారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజధాని పనులు నిలిచిపోవడంతో పైపులను నెక్కల్లులో డంప్ వద్ద నిల్వ చేశారు. అగ్నిప్రమాదంలో పైపులు, వాహనాలను రిపేర్ చేసే గ్యారేజ్ పూర్తిగా కాలిపోయాయి. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదంలో ఎంత మేర నష్టం వాటిల్లింది...ప్రమాదానికి కారణం ఏమిటనేది తెలియాల్సి ఉంది.

పసిడి డిమాండ్‌కు దెబ్బ

- అధిక ధరల ప్రభావం
- అక్షయ తృతీయ అమ్మకాల్లో పతనమే..!
- 10 గ్రాముల ధర రూ.60,550

హైదరాబాద్ : బంగారం ధర రికార్డ్ స్థాయిలో పెరగడంతో డిమాండ్‌పై ప్రతికూల ప్రభావం పడుతోంది. 10 గ్రాముల పసిడి ధర రూ.60 వేలు దాటిన నేపథ్యంలో సామాన్యులు కొనలేకపోతున్నారు. హెచ్చు ధరలతో ఈ ఏడాది అక్షయ తతీయ అమ్మకాలు తగ్గొచ్చని బులియన్ వర్గాలు, వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈసారి అమ్మకాలు కనీసం 20 శాతం పడిపోవచ్చని అభరణాల వర్తకులు అభిప్రాయపడుతున్నారు. ఏప్రిల్ 22న అక్షయ తృతీయ రోజున రిటైలర్లకు నిరాశనే ఎదురుకానుందని భావిస్తున్నారు. గతేడాదితో పోల్చితే 20-30 శాతం అమ్మకాలు తగ్గొచ్చని ఆ వర్గాలు అంచనా వేస్తున్నాయి. 2022 అక్టోబర్‌లో రూ.50,600గా ఉన్న బంగారం ధర తాజాగా రూ.61వేల చేరువలో ఉంది. శుక్రవారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల బంగారంపై రూ.430 తగ్గి రూ.60,550గా పలికిందని హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ తెలిపింది. కిలో వెండి ధర రూ.670 తగ్గి రూ.75,080గా నమోదయ్యింది."ఇటీవల 10 గ్రాముల బంగారం ధర రూ.60,000 దాటింది. దీంతో పసిడి కొనుగోళ్ల విషయంలో వినియోగదారులు అచీతూచీ వ్యవహరిస్తున్నారు. ఈ పరిస్థితి అక్షయ తతీయ అమ్మకాలను ప్రభావితం చేయనుంది. ఈ దఫా అమ్మకాల్లో 20 శాతం మేర తగ్గుదల చోటు చేసుకోవచ్చు. అధిక ద్రవ్యోల్బణం ప్రజల కొనుగోలు శక్తిని దెబ్బతీస్తుంది. దీంతో బంగారం, వజ్రాల లాంటి అనవసర కొనుగోళ్లకు దూరంగా ఉంటున్నారు." అని మెటల్ ఫోకస్ కన్సల్టెంట్ చిరాగ్ సేత్ పేర్కొన్నారు. ఈ దఫా అక్షయ తృతీయ అమ్మకాలపై అధిక ధరల ప్రభావం ఉండొచ్చని ఆల్ ఇండియా జెమ్స్ అండ్ జ్యువెల్లరీ కౌన్సిల్ (జిజెసి) ఛైర్మన్ శ్యామ్ మెహ్రా విశ్లేషించారు. ఇదే తరహా అభిప్రాయాన్ని చెన్నయ్‌లోని ఎన్‌ఎసి జ్యువెల్లర్స్ ఎండి అనంత పద్మనాభన్ వ్యక్తం చేశారు. బంగారం ధరల్లో ఈ ఆకస్మిక పెరుగుదల ప్రభావం ఇప్పటికే మార్కెట్‌లో కనిపిస్తుందన్నారు. గతేడాదితో పోల్చితే ఈ ఏడాది అక్షయ తతీయ రోజున అమ్మకాల విలువ 10 శాతం, డిమాండ్ 20 శాతం క్షీణించవచ్చన్నారు. ఇప్పటి వరకు ఏ అక్షయ తృతీయ రోజున కూడా ఈ స్థాయిలో బంగారం ధరలు లేవని వాల్డ్ గోల్డ్ కౌన్సిల్ (డబ్ల్యుజిసి) ఇండియా సిఇఒ సోమ సుందరం పిఆర్ అన్నారు. ఈ సమయంలో కనీసం పెళ్లిళ్ల లేకపోవడం కూడా డిమాండ్‌ను ప్రభావితం చేస్తోందని ఇండియన్ బులియన్ అండ్ జ్యువెల్లర్స్ నేషనల్ సెక్రటరీ సురేంద్ర మెహాతా పేర్కొన్నారు. అధిక పసిడి ధరల వల్ల స్టోర్‌లకు రావడానికి జనాలు వెనకాడుతున్నారని తెలిపారు.

భారత వృద్ధి తగ్గొచ్చు : అక్యూట్ రేటింగ్స్

న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత వృద్ధి రేటు తగ్గొచ్చని అక్యూట్ రేటింగ్స్ ఓ రిపోర్ట్‌లో పేర్కొంది. ఎగుమతుల రంగంలో నెలకొన్న బలహీనతలు, గ్రామీణ డిమాండ్‌లో లేమి జిడిపి తగ్గుదలకు కారణం కానుందని పేర్కొంది. "2022-23లో స్థూల జిడిపి 7 శాతంగా నమోదు కావొచ్చు.. మార్చి త్రైమాసికంలో 4.0-4.5 శాతంగా చోటు చేసుకోవచ్చు. 2023-24లో 6 శాతానికి పరిమితం కావొచ్చు." అని అక్యూట్ రేటింగ్స్ చీఫ్ అనలిటికల్ ఆఫీసర్ సుమన్ చౌదరీ పేర్కొన్నారు.

భారత రాజపత్రం

అసాధారణం
భాగం-II, సెక్షన్ 3, సబ్-సెక్షన్ (ii)
భారత ప్రభుత్వం
రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ
న్యూఢిల్లీ, ఏప్రిల్ 17, 2023

ప్రకటన

S.O. 1756(E).— జాతీయ రహదారుల చట్టం,1956 (48 ఆఫ్ 1956)లోని సెక్షను 3A లోని సబ్-సెక్షన్(1) (ఇకమీదట సదరు చట్టంగా నిర్దేశించబడును) ద్వారా సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ కేంద్ర ప్రభుత్వం, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని వై.ఎస్.ఆర్ (కడప) జిల్లాలోని కి.మీ. 0.000 నుండి కి.మీ. 29.031 (కడప నుండి రెణిగుంట సెక్షన్) వరకు భూమి స్ట్రెచ్‌లోని NH-716 (వెడల్పు చేయుట/నాలుగు లేనింగ్ మొ॥) నిర్వహణ, మేనేజ్‌మెంట్, ఆపరేషన్ కోసం దిగువ షెడ్యూలులో ఇవ్వబడిన సంక్షిప్త వివరణగల భూమి ప్రజోపయోగార్థం కావలసివున్నదని సంతృప్తి చెందిన మీదట సదరు భూసేకరణకు తన ఉద్దేశాన్ని ఇందుమూలంగా ప్రకటిస్తోంది.

సదరు భూమిలో ప్రయోజనం గల ఏ వ్యక్తి అయినా అధికారిక గెజిట్‌లో ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 21 రోజులలోగా సదరు చట్టంలోని సెక్షన్ 3Cలో సబ్-సెక్షన్ (1) క్రింద పైన తెలిపిన అవసరార్థం సదరు భూమి ఉపయోగానికి ఆక్షేపణ తెలియచేయవచ్చును.

అట్టి ప్రతి ఆక్షేపణ అధికృత అధికారికి అంటే జాయింట్ కలెక్టర్, వై.ఎస్.ఆర్ కడప వారికి వ్రాతపూర్వకముగా దానికి గల కారణాలతో తెలియచేయవలెను మరియు అధికృత అధికారి ఆక్షేపణదారుకు స్వయంగా గాని లేదా లీగల్ ప్రాక్టిషనర్ ద్వారా విచారించబడేందుకు ఆవకాశం కల్పిస్తారు మరియు అట్టి ఆక్షేపణలన్నీ విచారించిన తర్వాత అధికృత అధికారికి అవసరమని భావిస్తే తదుపరి విచారణ జరిపిన తర్వాత ఆక్షేపణలను అనుమతిస్తూ లేదా నిరాకరిస్తూ ఉత్తర్వు జారీచేస్తారు.
సదరు చట్టంలోని సెక్షన్ 3Cలోని సబ్-సెక్షన్ (2) క్రింద అధికృత అధికారిచే చేయబడే ఏ ఉత్తర్వు అయినా తుదిగా ఉంటుంది.

ఈ ప్రకటన క్రింద తెలియజేసిన భూమి ప్లాన్లు మరియు భూమి ఇతర వివరాలు అధికృత అధికారి యొక్క పైన తెలిపిన కార్యాలయంలో లభిస్తాయి, ప్రయోజనం గల వ్యక్తులు తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జాతీయ రహదారి నెంబరు 716 కి.మీ 0.000 నుండి కి.మీ 29.031 (కడప నుండి రేణిగుంట సెక్షన్) వరకు ఉన్న స్థలంలో నిర్మాణంతో లేదా నిర్మాణం లేకుండా సేకరించాల్సిన భూమి యొక్క సంక్షిప్త వివరణ.

రాష్ట్రం : ఆంధ్రప్రదేశ్ — జిల్లా : వై.ఎస్.ఆర్ (కడప)

క్రమ సం.	సర్వే /ప్లాట్ నంబరు	భూమి రకం	భూమి స్వభావం	విస్తీర్ణం (స్థానిక యూనిట్)	విస్తీర్ణం హెక్టార్లలో
తాలుకా : సిద్దౌట్					గ్రామం : పెద్దపల్లె
1	610/1	ప్రభుత్వ	అసైన్డ్/డికెటి	5,463.4500000(చదరపు మీటర్)	0.5463450
తాలుకా : ఒంటిమిట్ట					గ్రామం : మంటపంపల్లె
1	401	ప్రైవేట్	మెట్ట	161.8800000(చదరపు మీటర్)	0.0161880
2	455/2	ప్రైవేట్	మెట్ట	202.3500000(చదరపు మీటర్)	0.0202350
3	589/2	ప్రైవేట్	మాగాణి	80.9400000(చదరపు మీటర్)	0.0080940
4	623/1	ప్రభుత్వ	హిల్లాక్	5,989.5600000(చదరపు మీటర్)	0.5989560
5	628	ప్రభుత్వ	హిల్లాక్	30,838.1400000(చదరపు మీటర్)	3.0838140
6	629/1	ప్రభుత్వ	హిల్లాక్	20,477.8200000(చదరపు మీటర్)	2.0477820
7	630/2	ప్రభుత్వ	హిల్లాక్	14,933.4300000(చదరపు మీటర్)	1.4933430

[F. No. PIU-TPT/18016/NH-716/3a/2019/278 Kadapa District/3A]
అభయ్ జైన్, డిప్యూటీ సెక్రటరీ

సంపాదకీయం

వాసి ముఖ్యం

ప్రపంచ జనాభాలో మనమే టాప్. ఐక్యరాజ్యసమితి ప్రపంచ జనాభా స్థాయినివేదిక అంచనాల ప్రకారం మన దేశం 142.86 కోట్ల జనాభాతో జన చైనా (142.5 కోట్లు)ను వెనక్కి నెట్టింది. నంబర్ వన్‌గా రికార్డులకెక్కింది. జనరాశిలో ప్రపంచ రికార్డు సృష్టించినంత మాత్రాన సంబరాలు చేసుకునే పరిస్థితిలో దేశముందా? వలస కార్మికులు, అసంఘటిత కార్మికులకు తిండి గింజలు అందజేసే కార్డులు ఇవ్వండి అని సర్వోన్నత న్యాయస్థానమే పదేపదే చీవాట్లు పెడుతున్నా మీనమేషాలు లెక్కిస్తూ పాలకులు జాప్యం చేస్తున్నారంటే దేశంలో పరిస్థితులు ఎంతటి దయనీయంగా ఉన్నాయో వేరే చెప్పనవసరం లేదు. అందువల్ల జనరాశి కంటే దేశంలో జనోద్ధరణ ఏపాటిగా ఉందో అన్నదే ముఖ్యం.

జనాభాలో మనం వెనక్కు కొట్టిన చైనాతో పోల్చుకుంటే ప్రపంచ బ్యాంకు గణాంకాల ప్రకారం.. చైనా జిడిపి 17.73 ట్రిలియన్ డాలర్లు ఉండగా, మన దేశ జిడిపి 3.18 ట్రిలియన్ డాలర్లకే పరిమితమైంది. నిరుద్యోగిత రేటు దేశంలో 7.7 శాతంగా ఉంటే, చైనాలో మనకంటే మెరుగైన స్థితిలో 4.8 శాతం మాత్రమే ఉంది. వార్షిక ద్రవ్యోల్బణం రేటు (వినియోగదారుల ధరలు) చైనాలో ఒక్క శాతమే ఉండగా, భారత్‌లో 5.1 శాతంతో నిత్యావసరాల ధరలు నిత్యం ఎగబాకుతూనే ఉన్నాయి. తలసరి ఆదాయంలోనూ ఎక్కడో అట్టడుగున 147 స్థానంలో ఉండగా, చైనా 63వ ర్యాంకులో ఉంది. భారతీయుల కంటే చైనీయులు సగటున 5.4 రెట్లు సంపన్నవంతులు. పేదరికం, నాణ్యమైన పాఠశాల విద్య అందకపోవడం, నిరుద్యోగం భారత్‌లో ప్రధాన సవాళ్లుగా ఉన్నాయి. వీటికి పరిష్కారం చూపాల్సిన పాలకులు ఆ పని చేయకుండా ప్రజల మధ్య విద్వేషాలు రాజేయడం, ఒకరి సమస్యలకు ఇంకొకరిని కారణం చూపుతూ చేతులు దులిపేసుకుంటున్నారు.

జన విస్ఫోటనానికి అనుగుణంగా భూమి, నీరు, ఖనిజ వనరులు పెరగవు. అవి పరిమితమైనవి. సహజ వనరులను ప్రజలందరికీ యోగ్యమైనవాటికీ తీర్చిదిద్దాలి. కానీ పెట్టుబడి ఏలుబడిలో నయా ఉదారవాద ఉచ్ఛస్థితిలో సంపదంతా కొద్దిపాటి క్రోనీల ఖాతాల్లో పోగుపడుతోంది. దేశంలో 2012-21 మధ్యకాలంలో ప్రజలందరూ సమిష్టిగా సృష్టించిన సంపదలో 40 శాతం ఒక్క శాతం జనాభా వద్దే కేంద్రీకృతమైంది. 2022లో అదానీల సంపద 46 శాతం పెరిగింది. వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) వసూళ్లలో 50 శాతం మొత్తం అట్టడుగునున్న 50 శాతం ప్రజల నుంచి పిండుకోగా.. సంపదలో అగ్రభాగంలో ఉన్న 10 శాతం వద్ద నుంచి కేవలం 4 శాతం మాత్రమే వసూలు చేశారు. ఇలా సంపదంతా కేంద్రీకృతం చేస్తున్నందునే పేదరికం, నిరుద్యోగం సహా అన్ని సామాజిక రుగ్మతలూ కోరలు చాస్తున్నాయి.

ప్రపంచంలోనే అత్యధిక యువత ఉన్న దేశంగా భారత్ నవ యవ్వనంతో తొణికిసలాడుతోందంటూ గొప్పలకు పోతే సరిపోదు. వారందరినీ శ్రామిక శక్తిగా తీర్చిదిద్ది సకల జనుల కొనుగోలు శక్తి పెంచితేనే దేశం అభివృద్ధి పట్టాలెక్కేది. సంపద కేంద్రీకరణ కాకుండా ప్రజలందరికీ పంపిణీ జరిగేలా చూస్తేనే దేశం దశ, దిశ మారేది. కానీ పాలకులు చేస్తున్నదేమిటి? దేశ జనాభాలో 68 శాతంగా ఉన్న యువతను విద్యా కాషాయీకరణ వంటి విధానాలతో మతోన్మాదంలో ముంచేసి, నైపుణ్య రహితంగా మార్చేసి కారు చౌకకు దొరికే శ్రమశక్తిగా కార్పొరేట్ దోపిడీకి బలి చేసే విధానాలు అవలంభిస్తున్నారు. మేరా భారత్ మహాన్ అని బిగ్గరగా కేకలు వేస్తే దేశం గొప్ప దేశమైపోదు. 'జనాభా ప్రయోజనాలు సంఖ్యా బలంపై మాత్రమే ఆధారపడి వుండవు. నాణ్యత, సమర్థత మీద ఆధారపడి వుంటాయి' అంటూ జనాభా తగ్గుదలపై చైనా విదేశాంగ మంత్రి వెన్‌బిన్ చేసిన వ్యాఖ్యలు అలోచించదగినవి. 'చైనా జనాభా 140 కోట్ల పైమాటే. ఇందులో శ్రామిక శక్తి సంఖ్య దాదాపు 90 కోట్లు. ప్రజల ప్రయోజనాలు అదృశ్యమైపోలేదు. రోజురోజుకీ వృద్ధి చెందుతూ అభివృద్ధికి ప్రేరణగా నిలుస్తున్నాయి' అని ఆయన పేర్కొన్నారు. రాశి కంటే వాసి ముఖ్యమని పెద్దలు ఏనాడో ఉద్బోధించారు. దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్...తిండి కలిగితే కండ కలదోయ్.. కండ కలవాడేను మనిషోయ్...అని మహనీయుడు గురజాడ అప్పారావు చేసిన ఉద్బోధ శిరోధార్యం.

మహనీయుల మాట



విప్లవకారులు సాదాసీదాగా, నమ్రతగా, నిగర్వంగా వుంటారు. సానుకూల పరిస్థితులు, విజయాలు పలుకరించినా...అగ్ని పరీక్షలెదురైనా ధైర్యంగా ఎదుర్కొంటారు.

- హోచిమిన్

నిత్య నూతన మార్గదర్శకుడు లెనిన్

వి. రాంభూపాల్

విశ్లేషణ

దోపిడి, పీడనల నుండి మానవ జాతిని విముక్తి చేసేందుకు ఈ భూమండలంపై ఆవిష్కరించబడిన గొప్ప శాస్త్రీయ సిద్ధాంతం మార్క్సిజం. అన్ని సంపదలకు మూలం శ్రమ అని, చరిత్ర పురోగతికి పరస్పర విరుద్ధ శక్తుల ఘర్షణే కారణమని, చరిత్రను నిర్మించేది ప్రజలేనని, ప్రస్తుత దశలో కార్మికవర్గ ప్రత్యేకత, దాని నాయకత్వ శక్తిని ప్రకటించి, రానున్న సమసమాజ నిర్మాణానికి మార్క్స్, ఎంగెల్స్‌లు సిద్ధాంత పునాది వేశారు. ఆ అత్యున్నత మేధో సిద్ధాంతాన్ని ఆచరణ సాధ్యం చేసిన విప్లవ సారథి లెనిన్. నిర్దిష్ట పరిస్థితులను నిర్దిష్టంగా అంచనా వేసి, సరైన ఎత్తుగడలు రూపొందించి రష్యాలో విప్లవాన్ని జయప్రదం చేసిన విప్లవ యోధుడు లెనిన్. ఆయన జయంతి నేడు.

లెనిన్ అసలు పేరు వ్లదిమిర్ ఇల్యిచ్ ఉల్యనోవ్. 1870 ఏప్రిల్ 22న జన్మించిన ఆయన 54 ఏళ్ళ వయసులో అస్తమించారు. జీవించింది తక్కువ కాలమే అయినా, ఆయన అనుసరించిన అనేక ఆచరణాత్మక మార్గాలు, రూపొందించిన బోధనలు నేటికీ నిత్యనూతనమే, ఆచరణీయమే. నేడు భారతదేశంలో మితవాద శక్తులు రాజ్యాధికారాన్ని స్వాధీనం చేసుకొని పెట్టుబడిదారీ ప్రజాస్వామ్య వ్యవస్థలను, విలువలను ధ్వంసం చేస్తున్నాయి. ఈ ఆధునిక కాలంలో ప్రాచీన కాలం నాటి మత విశ్వాసాలను, మూఢాచారాలను అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. దేశ చరిత్రను వక్రీకరిస్తున్నాయి. ఒకవైపు కార్మిక వర్గ హక్కులను కాలరాచి, వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించి, నిరుద్యోగం, దారిద్ర్యం, ఆకలిని పెంచి పోషిస్తున్నాయి. మరోవైపు దేశ సంపదను, సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు, వ్యక్తులకు అప్పగించేస్తున్నాయి. రాజకీయ పక్షాలన్నింటిని తమ గుప్పిట్లోకి తెచ్చుకొని దేశాధిపత్యం సాధించాలని చూస్తున్నాయి. భారతదేశంలోని భిన్న సంస్కృతులు, ఆచారాలు, భాషలు, జాతులన్నింటిని మతం ఆధారంగా ఏకీకృతం చేయడానికి సిద్ధమయ్యాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ సైద్ధాంతిక, రాజకీయ శక్తిగా ప్రజల ముందు నిలిచి, ప్రజలను సమీకరించి, పోరాడాల్సిన చారిత్రక కర్తవ్యం నేటి కమ్యూనిస్టు ఉద్యమంపై వుంది. ఆ కృషిని కొనసాగించేందుకు లెనిన్ బోధనలు ఎంతో అవసరం.

రష్యాలో విప్లవానికి ముందున్న రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక పరిస్థితులను లెనిన్ ఎప్పటికప్పుడు మార్క్సిజం వెలుగులో పరిశీలించి అనేక రచనలు చేశారు. ఆ రచనలు నాటి రష్యా పరిస్థితులను దృష్టిలో వుంచుకొని వ్రాసినవే అయినప్పటికీ అందులోని సూత్రీకరణలు నేటికి మనకు ఆచరణీయంగానే వున్నాయి. ముఖ్యంగా బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాల ఫలితంగా వర్గ పోరాటాలను, మతోన్మాద విధానాల ఫలితంగా సామాజిక ప్రజాతంత్ర ఉద్యమాలను నిర్మించాల్సిన అవసరం మరింతగా పెరిగింది. భూస్వామ్య వ్యవస్థను సమూలంగా నిర్మూలించకుండా, పెట్టుబడిదారీ వ్యవస్థను నిర్మించడం, అది పురోగమించడం సాధ్యం కాదు. అయితే ఆధునిక పెట్టుబడిదారీవర్గం తన గత అనుభవాలను, భవిష్యత్తును దృష్టిలో వుంచుకొని భూస్వామ్య వ్యవస్థతో రాజీ పడింది. మన దేశంలో ఇది మరింత స్పష్టంగా కనిపిస్తుంది. ప్రజలు ఒకవైపు ఆధునిక శాస్త్రవిజ్ఞాన ఫలితంగా సృష్టించబడిన పరికరాలను, సరుకులను ఉపయోగిస్తూనే, మరొకవైపు ఆదిమ, ప్రాచీన కాలం నాటి ఆచారాలు, సాంప్రదాయాలను ఆచరిస్తుండడాన్ని రోజూ చూస్తునే వున్నాము. కులం, మతం, లింగ వివక్షలు నేటికీ కొనసాగుతున్నాయి. పెట్టుబడిదారీ వ్యవస్థ పూర్తిచేయాల్సిన ప్రజాస్వామిక కర్తవ్యాలను అది పూర్తిచేయకుండా వదలి వేయడం నేటి ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి భావజాలం సులభంగా ప్రజల్లోకి చొరబడడానికి, అది రాజకీయంగా బలపడడానికి పునాదిగా తోడ్పడుతుంది.

ఈ పరిస్థితులను మార్చాలి. అందుకు నాడు లెనిన్ సోషల్ డెమోక్రాట్లకు చేసిన బోధనలు మనకు మార్గదర్శకంగా వున్నాయి. కమ్యూనిస్టుల ఆచరణాత్మక కార్యకలాపాల లక్ష్యం ఏమిటని లెనిన్ ప్రశ్నించి అందుకు జవాబుగా రెండు ముఖ్యమైన కార్యకలాపాల గురించి వివరించాడు. ఒకటి కార్మిక వర్గ పోరాటానికి నాయకత్వం వహించడం, ఆ వర్గ పోరాటాన్ని కర్షక, పీడిత వర్గాల వరకు విస్తరించి వర్గపోరాటాలను ఉధృతం చేయడం, ప్రస్తుత దోపిడి, పీడనలకు కారణమైన పెట్టుబడిదారీ వ్యవస్థను కూల్చివేసి, సోషలిస్టు వ్యవస్థ ఔన్నత్యాన్ని ప్రచారం చేయడం. రెండు ప్రజాస్వామిక ప్రచార, ఆందోళన కార్యకలాపాలు చేపట్టడం. రాజకీయ, సామాజిక వ్యవస్థలను పురోగామి భావాల వైపు మళ్లించడం.

నేడు వి.ఐ.లెనిన్ 153వ జయంతి

వర్గ పోరాటాలు - కమ్యూనిస్టుల కృషి

ఇప్పటి వరకు జరిగిన చరిత్రను మార్చింది, భవిష్యత్తులో మార్చేది వర్గ పోరాటాలే. ప్రస్తుత బిజెపి పాలనా దుష్ఫలితాలు వర్గ పోరాటాలకు కొత్త అవకాశాలను సృష్టిస్తున్నాయి. దేశంలోని ఈ దోపిడి వ్యవస్థకు నాయకత్వ స్థానంలో వుంటూ, ప్రభుత్వాలను తమ అదుపాజ్ఞల్లో పెట్టుకొని ప్రజల సంపదను, శ్రమను దోచుకొని లాభపడిన పెద్ద పెట్టుబడిదారులు నేటి ఆధునిక కార్పొరేట్ సంస్థల నగ్నస్వరూపం ఎప్పటి కంటే బిజెపి పాలనలో మరింత బట్టబయలవుతుంది. కొద్దిమంది దగ్గర సంపద ఎలా పోగుపడుతుందో, దానికి రాజ్యం ఎలా తోడ్పడుతుందో అదానీ వ్యవహారం ప్రత్యక్ష సాక్ష్యంగా వుంది. దేశ ప్రజలు సృష్టించిన సంపద, ప్రకృతి సహజ వనరులు ఎలా వీరి కబంధ హస్తాల్లోకి పోతున్నాయో కళ్ళ ముందే కనిపిస్తున్నాయి. శ్రమజీవుల హక్కులను కాలరాస్తూ ఆధునిక వెట్టి బానిసలుగా మారుస్తున్న తీరు, వ్యవసాయాన్ని కార్పొరేటీకరించి గ్రామాల నుండి ప్రజలను తరిమికొడుతున్న విధానాలు, కొందరు ఐ.టి ఉద్యోగుల కృతిమ ఆదాయాలు ఐసు ముక్కల్లా రోజురోజుకు కరిగిపోతున్న పరిస్థితులు వర్గపోరాటాల అవసరాన్ని పెంచుతున్నాయి. అనేక ఆటంకాలు, పరిమితులున్న నేటి పరిస్థితుల్లో కమ్యూనిస్టులు చేసిన చొరవ, కృషి ఫలితంగా మన కళ్ళ ముందే జరిగిన చారిత్రాత్మక ఐక్య రైతాంగ ఉద్యమం, కార్మిక వర్గ సమ్మెలు, ఆ సమ్మెలకు మద్దతుగా రైతాంగం, వ్యవసాయ కార్మికులు నిలవడం, ఈ నెలలో దేశ రాజధానిలో కార్మిక, కర్షకులు సమీకరణ శక్తి, దేశంలో పెరుగుతున్న వర్గ పోరాటాల ఉధృతికి నిదర్శనాలు.

ఈ వర్గ పోరాటాలను ముందుకు తీసుకు వెళ్లే క్రమంలో కమ్యూనిస్టులు ఎలా పని చేయాలో లెనిన్ బోధించాడు. కమ్యూనిస్టులు కేవలం పోరాటాలు చేయడమే కాదు, పోరాడుతున్న ప్రజల్లో శాస్త్రీయ సోషలిస్టు బోధనలను ప్రచారం చేయడం, సమాజంలోని వివిధ వర్గాల గురించి, వాటి మధ్య ఐక్యత అవసరం గురించి, ఆ వర్గ పోరాటాల్లో కార్మికవర్గ పాత్ర గురించి, సరైన అవగాహన వ్యాప్తి చేయడం, ఉమ్మడి ప్రయోజనాల పట్ల చైతన్యవంతం చేయడం, అనుభవజ్ఞులైన ఆందోళనకారులకు శిక్షణ ఇవ్వడం చేయాలన్నారు. తప్పుడు భావాల నుండి, అస్పష్టమైన వాగాడంబర సిద్ధాంతాల నుండి కార్మిక, కష్టజీవులను రక్షించేందుకు కమ్యూనిస్టులు నిరంతరం కృషి చేయాలన్నారు.

ప్రచార, ఆందోళనలు

ఈ రెండింటిలో ఏది ముందు, ఏది వెనుక అని కాకుండా రెండూ ప్రధానమైనవేనని, రెండింటిని మేళవించి అమలు చేయ్యాలని లెనిన్ చెప్పాడు. సామాజిక మార్పు కోరే భావజాలానికి, సమాజాన్ని తిరోగమన దిశకు మళ్లించాలనే ఆలోచనలకు మధ్య నిరంతరం పోరాటం జరుగుతూ వుంటుంది. మానవ జీవితంలో ఆర్థిక వ్యవస్థ ఎంత ప్రాధాన్యత వహిస్తుందో, దానికి ఏ మాత్రం తీసిపోకుండా సాంస్కృతిక అంశాలు కూడా అంతే పాత్ర నిర్వహిస్తాయి. అందుకని ఈ రెండు రంగాల ప్రాధాన్యత, వాటిల్లో కమ్యూనిస్టులు పని ఎలా చేయాలనేదానికి లెనిన్ రచనల్లో సమాధానం వుంది. ఆర్థిక పోరాటాల్లో భూస్వాములకు, పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా కార్మికవర్గం ఒక్కటే నిలబడుతుంది. కాని ప్రజాతంత్ర కార్యక్రమాల్లో అనేక మంది మిత్రులు దొరుకుతారు. వివిధ ప్రతిపక్షాలకు చెందిన వ్యక్తులు, బృందాలు, మేధావుల్లోని ఒక భాగం ప్రజాస్వామ్య హక్కులను సాధించుకునేందుకు, వున్న హక్కులను నిలుపుకునేందుకు, సమాజంలో ప్రజాస్వామిక విలువలను బలపర్చేందుకు ముందుకు వస్తారు. ఇందుకు కలిసి వచ్చే శక్తులతో విశాల ప్రాతిపదికన బహుముఖాలుగా కృషి చేయాలి. అనేక సమూహాలతో ఇచ్చి పుచ్చుకునే పద్ధతుల్లో పనిచేయాలి. ఇలాంటి వారితో కలిసి పనిచేసేటప్పుడు ఎలా వ్యవహరించాలో లెనిన్ బోధించాడు.

దేశంలో చిన్న పిల్లల్లో మతోన్మాద విషబీజాలు నాటుతూ, యువతను పెడదారి పట్టిస్తూ, దళితులను, మహిళలను సనాతన సంప్రదాయాల పేరుతో సామాజికంగా అణచివేస్తున్న శక్తులకు వ్యతిరేకంగా పెద్దఎత్తున కృషి చేయాల్సిన అవసరముంది. అనేక శక్తులు ఈ కృషిలో భాగస్వాములు కావాలి. అలాంటివారికి వేదికలు కల్పించడం, వారి భావాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకవెళ్లడం కమ్యూనిస్టుల కర్తవ్యం. ఒకనాడు ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు ఉద్యమం వర్గపోరాటాల్లో, సామాజిక, సాంస్కృతిక, సాహిత్య రంగాల్లో గర్వించదగ్గ కృషి చేసింది. లెనిన్ నిరంతర అధ్యయనశీలి, బోధకుడు, కార్యసాధకుడు. తన బలాన్ని, బౌద్ధిక శక్తులను పూర్తిగా శ్రమజీవుల ప్రయోజనాల కోసం, సౌభాగ్యం కోసం జరిగే పోరాటానికి అర్పించిన మహోన్నత మార్గదర్శకుడు.

నిర్దిష్ట పరిస్థితులను నిర్దిష్టంగా అంచనా వేస్తూ, సమాజ మార్పును వేగం చేయడమే లెనిన్‌కు నిజమైన నివాళి.

(వ్యాసకర్త సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు)

★

చరిత్ర ఆయుధంగా హిందూత్వ మతోన్మాద ప్రాజెక్టు

ఆదిత్య ముఖర్జీ **మృదులా ముఖర్జీ**

మహాత్మా గాంధీ హత్య నేపథ్యంలో ఆర్‌ఎస్‌ఎస్ పై నిషేధం విధించారు. రాజకీయాలకు దూరంగా ఉంటూ తమ సంస్థ కేవలం ఒక సాంస్కృతిక సంస్థగానే పని చేస్తుందని ప్రమాణం చేసిన తరువాత మాత్రమే ఆర్‌ఎస్‌ఎస్ పై నిషేధాన్ని తొలగించారు. తరువాత ఆర్‌ఎస్‌ఎస్ తన భావజాలాన్ని వ్యాప్తి చేసే పనిలో నిమగ్నమైంది. 1950 నుండి ఆర్‌ఎస్‌ఎస్ తమ పాఠశాలలు (మొట్టమొదటి సరస్వతీ శిశుమందిర్‌కు నాటి ఆర్‌ఎస్‌ఎస్ అధినేత ఎం.ఎస్.గోల్వాల్కర్ ప్రారంభోత్సవం చేశాడు), పాఠ్యపుస్తకాల ద్వారా వక్రీకరించబడిన చరిత్రను, పూర్తిగా ఊహాజనితమైన చారిత్రిక దృక్పథాన్ని ప్రచారం చేసేందుకు ప్రయత్నించింది.



విశ్లేషణ

కోవిడ్-19 మహమ్మారి వ్యాప్తి కారణంగా విద్యా కార్యక్రమాలను కోల్పోయిన పిల్లలపై భారాన్ని తగ్గించడానికే పాఠ్య పుస్తకాల నుండి కొన్ని భాగాలను తొలగించాల్సి వచ్చిందని ఎన్‌సిఇఆర్‌టి డైరెక్టర్ వివరణ ఇచ్చారు. చరిత్ర, సామాజిక శాస్త్రం, రాజనీతి శాస్త్రాల పాఠ్యపుస్తకాల నుండి తొలగింపులు, ఆ సందర్భంగా పాలక పార్టీ సభ్యుల రాజకీయ ప్రకటనలు, చరిత్ర వక్రీకరణ కోసం హిందూ మతతత్వవాదులు సుదీర్ఘకాలంగా చేస్తున్న ప్రయత్నాల చరిత్రను విశ్లేషిస్తే మనకు అసలు విషయం స్పష్టమౌతుంది. మతపరమైన ప్రాజెక్టుకు మతపరమైన భావజాలం అత్యంత ముఖ్యమని ఆర్‌ఎస్‌ఎస్ చాలా ముందుగానే గుర్తించింది.

మహాత్మా గాంధీ హత్య నేపథ్యంలో ఆర్‌ఎస్‌ఎస్ పై నిషేధం విధించారు. రాజకీయాలకు దూరంగా ఉంటూ తమ సంస్థ కేవలం ఒక సాంస్కృతిక సంస్థగానే పని చేస్తుందని ప్రమాణం చేసిన తరువాత మాత్రమే ఆర్‌ఎస్‌ఎస్ పై నిషేధాన్ని తొలగించారు. తరువాత ఆర్‌ఎస్‌ఎస్ తన భావజాలాన్ని వ్యాప్తి చేసే పనిలో నిమగ్నమైంది. 1950 నుండి ఆర్‌ఎస్‌ఎస్ తమ పాఠశాలలు (మొట్టమొదటి సరస్వతీ శిశుమందిర్‌కు నాటి ఆర్‌ఎస్‌ఎస్ అధినేత ఎం.ఎస్.గోల్వాల్కర్ ప్రారంభోత్సవం చేశాడు), పాఠ్యపుస్తకాల ద్వారా వక్రీకరించబడిన చరిత్రను, పూర్తిగా ఊహాజనితమైన చారిత్రిక దృక్పథాన్ని ప్రచారం చేసేందుకు ప్రయత్నించింది. ఇతర మతాల వారిని ప్రమాదకారులుగా కూడా చిత్రించింది.

చరిత్రను వక్రీకరించడానికి, లౌకిక వైజ్ఞానిక చరిత్రపై దాడి చేయడానికి ఆర్‌ఎస్‌ఎస్ తన రాజ్యాధికారాన్ని ఉపయోగించుకునే ప్రయత్నం చేసింది. 1977-79 మధ్య కాలంలో కేంద్రంలో జనతాపార్టీ అధికారం చేపట్టినప్పుడు మొదటిసారి చరిత్రపై పెద్దఎత్తున దాడి జరిగింది. అప్పటికే ఆర్‌ఎస్‌ఎస్ రాజకీయ అనుబంధ సంస్థ జనసంఘ్, జనతా పార్టీలో విలీనమై అధికారంలో భాగస్వామిగా ఉంది. ప్రపంచ ప్రసిద్ధ మేధావులైన రొమిల్లా థాపర్, బిపన్ చంద్ర, సతీష్ చంద్ర, ఆర్.ఎస్.శర్మ, అర్జున్‌దేవ్ లాంటి వారు రచించిన ఎన్‌సిఇఆర్‌టి పాఠ్యపుస్తకాలను నిషేధించాలని చూశారు. కానీ ఈ విషయమై ఎన్‌సిఇఆర్‌టి లోపల, మీడియా, విశ్వవిద్యాలయాల్లో దేశవ్యాప్తంగా ప్రతిఘటన రావడంతో వాటినే కొనసాగించారు.

ఆ తరువాత 1999లో కేంద్రంలో ఎన్.డి.ఎ ప్రభుత్వం అధికారాన్ని చేపట్టింది. ఆర్‌ఎస్‌ఎస్ కు ఒకప్పుడు రాజకీయ అంగంగా ఉన్న జనసంఘ్ స్థానంలోకి వచ్చిన భారతీయ జనతా పార్టీ ఈ ప్రభుత్వానికి సారథ్యం వహించింది. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని (లౌకిక వైజ్ఞానిక చరిత్రకారులపై దాడి ప్రారంభించడానికి ముందు), సిలబస్ కమిటీలలోని కీలకమైన వ్యక్తుల్ని, ఎన్‌సిఇఆర్‌టి, యుజిసి, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ రీసెర్చ్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ హిస్టారికల్ రీసెర్చ్ సంస్థల్లో ఉన్నత స్థానాల్లోని కీలక వ్యక్తులను తొలగించింది. మతపరమైన భావనలు గాయపడ్డాయనే కారణంగా ఆర్.ఎస్. శర్మ, రొమిల్లా థాపర్, బిపన్ చంద్ర, సతీష్ చంద్ర లాంటి వారు రచించిన ఎన్‌సిఇఆర్‌టి పాఠ్యపుస్తకాల్లోని 41 పేరాలను తొలగించాలని కోరారు. ఆ పేరాల్ని తర్వాత తొలగించారు. ఎన్‌సిఇఆర్‌టి నూతన డైరెక్టర్‌గా నియమితుడైన జె.ఎస్.రాజ్‌పుత్ తన వ్యాసంలో లౌకిక మేధావులు, వారిని సమర్థించిన వారిని (వీరిలో నోబెల్ బహుమతి గ్రహీత అమర్త్యసేన్, భారత రాష్ట్రపతి కె.ఆర్.నారాయణన్, ప్రధాన వార్తాపత్రికల సంపాదకులు వున్నారు) 'జాతి వ్యతిరేకులు'గా అభివర్ణించారు.

హిందూ మతోన్మాద చారిత్రిక దృక్పథాన్ని అంగీకరించని వారిపై దాడి చేసే ధోరణి పెరిగింది. ముఖ్యంగా భారత జాతీయ వాదానికి స్వీయ నియమిత రక్షకులుగా చెప్పుకునే ఒక గ్రూప్ వారు నాటి కేంద్ర విద్యాశాఖ మంత్రి మురళీ మనోహర్ జోషి ఇంటి దగ్గర చేరి రొమిల్లా థాపర్, ఆర్.ఎస్.శర్మ, అర్జున్ దేవ్ లాంటి చరిత్రకారులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేసినప్పుడు ఆ విషయం స్పష్టమైంది. వీరు రచించిన చరిత్రను 'మేథో తీవ్రవాదం'గా ముద్ర వేయడం ద్వారా తమ ఫాసిస్ట్ ధోరణికి విద్యామంత్రి మరింత ఆజ్యం పోశారు. అంతేకాక ఈ మేథో తీవ్రవాదం సరిహద్దు తీవ్రవాదం కంటే ప్రమాదమైనదనీ, దీనిని సమర్థవంతంగా ఎదుర్కొనాల్సిన అవసరం ఉందని కూడా మంత్రి వ్యాఖ్యానించారు. చివరకు వారు రచించిన ఎన్‌సిఇఆర్‌టి పాఠ్యపుస్తకాలు తొలగించి, కొత్త పాఠ్యపుస్తకాలను తెప్పించారు. తిరిగి 2004లో కేంద్రంలో హిందూత్వ శక్తులు అధికారం కోల్పోవడంతో మతతత్వ దాడుల నుంచి కొంత ఉపశమనం కలిగింది.

2014, 2019లో బిజెపి నాయకత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావడంతో ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి లు తమకు అనుకూలమైన చరిత్రను తిరగరాసే అవకాశాన్ని పొందాయి. ముద్రణలో ఉన్న ఎన్‌సిఇఆర్‌టి పాఠ్యపుస్తకాల్లోని తొలగింపుల నివేదికలు బయటపడడం మొదలయ్యాయి. 2001లో మాదిరిగా ఎన్‌సిఇఆర్‌టి పాఠ్యాంశాల తొలగింపుకు ముందు ఆర్‌ఎస్‌ఎస్ ప్రచురణలు కూడా దాన్నే డిమాండ్ చేశాయి. జూన్ 2021లో బిజెపి ఈ-ట్రైనింగ్ సెల్ నేషనల్ కన్వీనర్ నేతృత్వంలోని 'పబ్లిక్ పాలసీ రీసెర్చ్ సెంటర్' ప్రస్తుత చరిత్ర పాఠ్యాంశాల్లో మార్పుల్ని డిమాండ్ చేస్తూ ఒక నివేదికను రూపొందించింది. అదేవిధంగా బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతకర్త సహస్ర బుద్ధే నేతృత్వంలోని పార్లమెంటరీ కమిటీ కూడా ఇలాంటి నివేదికనే రూపొందించింది. ఎన్‌సిఇఆర్‌టి సవరించిన సిలబస్‌ను రూపొందించింది. ఈ సిలబస్‌లో మొఘలుల కాలంనాటి చరిత్రతో పాటు ఢిల్లీ సుల్తానులు, తుగ్లక్‌లు, ఖిల్జీలు, లోడీల చరిత్ర భాగాల్ని పెద్దఎత్తున తొలగించారు.

అన్ని తొలగింపులతో కూడిన కొత్త పాఠ్యపుస్తకాలు ఏప్రిల్ 2023లో మార్కెట్ లోకి వచ్చాయి. పుస్తకాలు విడుదలైన వెంటనే మళ్ళీ బిజెపి నాయకుడు కపిల్ మిశ్రా 2023 ఏప్రిల్ 4న ఇలా ప్రకటన చేశారు: "ఎన్‌సిఇఆర్‌టి సిలబస్ నుండి మొఘలుల తప్పుడు చరిత్ర తొలగింపు గొప్ప నిర్ణయం. దొంగలు, జేబు దొంగల్ని మొఘల్ సుల్తానులని, భారతదేశ చక్రవర్తులని పిలిచారు. అక్బర్, బాబర్, షాజహాన్, ఔరంగజేబులు చరిత్ర పుస్తకాల్లో లేరు. వారంతా చెత్తబుట్టలో ఉన్నారు". ముస్లింలను నిత్యం దూషించడం, రోడ్లకు, నగరాలకు పెట్టిన వారి పేర్లను తొలగించేందుకు ప్రయత్నించడం, ఇప్పుడు కొత్త పాఠ్యపుస్తకాలు తీసుకురావడం... వంటివన్నీ ముస్లింల పట్ల వారికున్న ఆలోచనలకు అనుగుణంగానే జరిగాయి. ముఖ్యంగా 2002 గుజరాత్ అల్లర్లకు సంబంధించిన అంశాలు (నరేంద్ర మోడీ ముఖ్యమంత్రిగా వున్నప్పుడు), ఈ విషయమై జాతీయ మానవ హక్కుల కమిషన్ పరిశీలనలు...తదితర అంశాలను కూడా పాఠ్యాంశాల నుండి తొలగించారు.

మొఘలులు, సుల్తానుల కాలాల్ని చరిత్రలో లేకుండా చెరిపి వేయడం కూడా మన చరిత్ర అవగాహనకు చాలా హానికరం. భారత ప్రజలు ఈ కాలాన్ని హిందువులపై ముస్లింలు కొనసాగించిన ఆగడాలలో ఒకటిగా చూడలేదు. బ్రిటీష్ వలస సిద్ధాంతకర్తలు మొదటిసారిగా ఆ దృష్టితోనే ఈ కాలాన్ని వీక్షించారు. దీనిని హిందూ మతోన్మాదులు ప్రచారంలో పెట్టారు. 1857 సిపాయిల తిరుగుబాటు కాలంలో సైనికులు, అన్ని కులమతాలకు చెందినవారు బ్రిటీష్ వారిని పడగొట్టే ప్రయత్నం చేశారు. వారి స్థానంలో వచ్చింది మొఘల్ చక్రవర్తి బహదూర్ షా జాఫర్ తప్ప వేరెవరో కాదు. మన పిల్లలకు ఈ కాలం గురించి తెలియకుండా చేయడమంటే ఎవరి కాళ్ళని వారే నరికేసుకోవడం లాంటిదే.

మహాత్మా గాంధీ హత్య గురించి కూడా పాఠ్యాంశాల నుంచి తొలగించారు. ఇది కూడా చాలా రహస్యంగా చేశారు. ఏప్రిల్ 2022లో పాఠశాలలకు పంపిన జాబితాలో కూడా ఈ తొలగింపుల గురించి పేర్కొనలేదు. భారత దేశాన్ని హిందువుల కోసం మాత్రమే మార్చే ఏ ప్రయత్నమైనా భారత దేశాన్ని నాశనం చేస్తుందనే గాంధీ దృఢ విశ్వాసం గురించి, హిందూ ముస్లిం ఐక్యత కోసం ఆయన చేసిన కృషి గురించి, ఇది నచ్చని హిందూ తీవ్రవాదులు గాంధీజీని హత్య చేయడానికి ఎలాంటి ప్రయత్నాలు చేశారనే అంశాలు కూడా తొలగించబడ్డాయి. పన్నెండవ తరగతి చరిత్రలో గాంధీజీని హత్య చేసిన వ్యక్తికి సంబంధించిన రాజకీయ (సవరించిన పేరాలో) వివరాల్ని తొలగించారు. అది ఇలా ఉంది: "ఆయన రోజువారీ ప్రార్థనా సమయంలో (జనవరి 30న) గాంధీజీని ఒక యువకుడు కాల్చి చంపాడు. ఆ తరువాత గాంధీ హంతకుడు నాథూరాం గాడ్సే లొంగిపోయాడు".

ఇలాంటి తొలగింపులతో మనం ప్రశ్నలు అడగని, ఆలోచించని భక్తుల తరాన్ని సృష్టించడంలో కృతకృత్యులమౌతాం. అయితే మన పిల్లలు మతాంధులుగా ఉండాలని మనం కోరుకోం. అదృష్టవశాత్తు, ఈ తొలగింపులపై పెద్ద సంఖ్యలో విద్యావేత్తలు, అనేక రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర నిరసనలు వ్యక్తం చేశాయి. అనేక వార్తాపత్రికలు ఎన్‌సిఇఆర్‌టి నిర్ణయాన్ని విమర్శిస్తూ సంపాదకీయాలు ప్రచురించాయి. రాజ్యాంగ ధర్మానికి, భారత ఉపఖండంలోని ప్రజాస్వామ్య, మిశ్రమ సంస్కృతికి వ్యతిరేకంగా విభజన లక్ష్యాలతో పాఠ్యాంశాలలో చేస్తున్న మార్పులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేయాలి.

(వ్యాసకర్తలు జెఎన్‌యులో ప్రొఫెసర్లుగా పని చేశారు)
("ద వైర్" సౌజన్యంతో)

జనవాక్యం

కార్పొరేట్ చేతిలో మో(డి)డల్ బొమ్మ

కార్పొరేట్ సంస్థల కనుసన్నల్లో రెండు దఫాలు అధికారం చేపట్టిన ప్రధాని మోడీ వారి చేతుల్లో మోడల్ బొమ్మగా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే విశాఖ ఉక్కు పరిశ్రమను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు పూనుకున్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రారంభించడానికి ప్రజలు ఓపికగా చాలా కాలం నిరీక్షించారు. దాన్ని జయప్రదంగా నడిపించడంలో కార్మిక వర్గం ముఖ్యపాత్ర వహించింది. అనేక త్యాగాలు చేసింది. అనతి కాలంలోనే విశాఖ ఉక్కు ప్రపంచ చిత్రపటంలో చోటు సంపాదించగలిగింది. పెట్టిన పెట్టుబడికి మించి లాభాలు అందించింది. అయితే దాని పురోగమనానికి చెయ్యి కలపకపోగా కేంద్రం సైంధవ పాత్ర పోషించింది. సుదీర్ఘ సముద్రతీరం, నిపుణులైన కార్మిక ఉద్యోగ అధికార బృందంతో మంచి విజయాలు సాధించే ఈ ఫ్యాక్టరీకి ఇనుప గనులు కేటాయించకుండా మొండికేసింది. పెట్టుబడుల ఉపసంహరణ అనే ప్రక్రియను పెద్ద ఆర్భాటంగా సాగించడం, ఆదాని వంటి ఆశ్రిత పెట్టుబడిదారులకు కట్టబెట్టడం నిత్యకృత్యమైంది. అయినా మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడే విశాఖకు ఎసరుపెట్టే చర్యలు చేపట్టిన కేంద్రం రెండోసారి గద్దెక్కాక దాడి తీవ్రం చేసింది. ఏదేమైనప్పటికీ కార్మిక వర్గానికి తీవ్ర నష్టం చేకూర్చే విధంగానే కాకుండా... ప్రజాస్వామ్య, లౌకిక పునాదులకే ప్రమాదంగా మారిన నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశానికి అతి ప్రమాదకారి. తక్షణమే గద్దె దించుదాం.

- పి. శ్రీనివాసరాజు, లక్కవరపుకోట.

కవిత్వం

అబ్బో ... మనది మనకే గొప్ప...

పెరిగాము...కాళ్ళూ చేతులూ తలల లెక్కల్లో
అక్కడే అనేకం...ఆకలి కడుపుల నకనకల్లో
ఆ పక్కనే వందకొకటి...కార్పొరేట్ పందికొక్కు.
మన నిజం దాచేసుకుని...చైనాతో పోలికెందుకు
ఉన్నోళ్ళవీ లేనోళ్ళవీ...అన్నీ కలబోసి చూపేటి
తరసరి లెక్కలూ తలల లెక్కలతోనా అభివృద్ధి?
దారిద్ర్యంతో దోస్తీ మనది...దానితో పోరాటం వారిది
కాకులగొట్టి గద్దలకు దోచి పెట్టే రాజనీతి మనది
గద్దల అదుపులో పెట్టి కాకుల కడుపు నిమిరే దారి వారిది.
వొద్దొద్దులే....మానేద్దాం....మూసేద్దాం
పనికిరాని పరువు తక్కువ పోలికలు.

- ఉన్నం వెంకటేశ్వర్లు

(భారత జనాభా చైనా జనాభాను దాటిందన్న వార్తకు స్పందనగా)

కుక్కల దాడిలో చిన్నారి మృతి



ప్రజాశక్తి - జి.సిగడాం (శ్రీకాకుళం జిల్లా)

శ్రీకాకుళం జిల్లా జి.సిగడాం మండలంలో శుక్రవారం దారుణం చోటుచేసుకుంది. కుక్కల దాడిలో ఓ చిన్నారి మృతి చెందింది. స్థానికులు, చిన్నారి తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం.. మెట్టవలస గ్రామానికి చెందిన పైల రాంబాబు, మహాలక్ష్మి దంపతులు మెట్టవలస కూడలి వద్ద టిఫిన్ దుకాణం నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి కుసుమ, సాధ్విక(1) కుమార్తెలు ఉన్నారు. చిన్న కుమార్తె సాధ్విక టిఫిన్ దుకాణం వద్ద ఆడుకుంటుండగా కుక్కలు గుంపుగా వచ్చి దాడి చేసి సమీపంలో ఉన్న టేకు తోటలోకి ఈడ్చుకెళ్లాయి. చెల్లిపై కుక్కలు దాడి చేయడాన్ని చూసి కుసుమ పెద్దగా కేకలు వేయడంతో తల్లి మహాలక్ష్మి, స్థానికులు తోటలోకి వెళ్ళి కుక్కలను వెంటబెట్టారు. తీవ్రంగా గాయపడిన చిన్నారిని విజయనగరం జిల్లా రాజాం సామాజిక అసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో చిన్నారి మృతి చెందింది. సాధ్విక మృతి చెందడంతో తల్లిదండ్రుల రోదిస్తున్న తీరు పలువురిని కంటతడిపెట్టించింది.

కెజిబివిల్లో సిబిఎస్ఇ సిలబస్

- విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వచ్చే విద్యా సంవత్సరం (2023-24) నుంచి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కెజిబివి) సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఇ) సిలబస్‌ను ప్రవేశపెడుతున్నట్లు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ వెల్లడించారు. పోటీ ప్రపంచంలో ఇంగ్లీష్ మీడియం ప్రాధాన్యత గుర్తించి సిబిఎస్ఇ సిలబస్‌కు మారాలని ఆదేశాలు ఇచ్చామని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2025 విద్యా సంవత్సరంలో నూతన సిబిఎస్ఇ సిలబస్ ప్రకారం పదో తరగతి పరీక్షలు రాసేందుకు ప్రస్తుతం విద్యా సంవత్సరంలో 8వ తరగతి విద్యార్థులకు బైలింగువల్ పుస్తకాలు సహా అవసరమైన సహకారం అందించామన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా వీరఘట్టం మండలం రేగులపాడు కెజిబివిలో నలుగురు ఉపాధ్యాయులు, అధికారులను సస్పెండ్ చేసినట్లు ప్రవీణ్ ప్రకాష్ తెలిపారు.

మూల్యాంకన కేంద్రం వద్ద ఉపాధ్యాయుడు మృతి

ప్రజాశక్తి - నరసరావుపేట (పల్నాడు జిల్లా)

పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం విధుల్లో ఉండగా ఉపాధ్యాయుడు గుండెపోటుతో మృతి చెందారు. ఈ సంఘటన పల్నాడు జిల్లా నరసరావుపేటలో శుక్రవారం చోటుచేసుకుంది. గుంటూరు జిల్లా ఫిరంగిపురానికి చెందిన పి.జోజప్ప (50) రొంపిచర్ల మండలం వీరవట్నం ఎస్‌సి కాలనీలోని ఎంపిపి పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేస్తున్నారు. ఈ నెల 19వ తేదీ నుండి నరసరావుపేటలోని సెయింట్ ఆన్స్ పాఠశాలలో పదో తరగతి పరీక్షల మ్యూల్యాంకనం విధులు హాజరవుతున్నారు. శుక్రవారం

జోజప్ప (ఫైల్)

మధ్యాహ్నం భోజనం చేసిన అనంతరం అక్కడే కుప్పకూలారు. తోటి ఉపాధ్యాయులు వెంటనే ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు. జోజప్ప మృతిపట్ల యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.ప్రేమ్‌కుమార్, జి.విజయసారథి సంతాపం తెలిపారు.

ప్రభుత్వ వైఫల్యాన్ని ఉద్యోగులపై నెట్టడం మానుకోవాలి

సస్పెండ్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

ఎస్‌ఎస్‌ఎ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ వైఫల్యాన్ని ఉద్యోగులపై నెట్టడం మానుకోవాలని ఎపి ఎస్‌ఎస్‌ఎ కాంట్రాక్టు అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్వతీపురం మన్యం జిల్లా వీరఘట్టం కెజిబివి స్కూల్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ సస్పెండ్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని అసోసియేషన్ అధ్యక్షులు ఎం బాలకాశీ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విద్యార్థులకు పుస్తకాలు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిదని తెలిపారు. 8వ తరగతి విద్యార్థులకు సరిపడే ఇంగ్లీష్ మీడియం మేథ్స్ పుస్తకాలు పంపకుండా ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌పై నెట్టారని పేర్కొన్నారు. ఈ చర్యను ఖండిస్తున్నామని, సస్పెన్షన్ ఉత్తర్వులు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సస్పెండ్ చేయడం వల్ల సమస్య పరిష్కారం కాదని, లోపాలు సరిదిద్ది మెరుగైన సేవలు అందించేలా కృషి చేయాలని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ కింది స్థాయికి మేసేజ్లు పెట్టారని గుర్తుచేశారు. ఇప్పుడు ప్రభుత్వ వైఫల్యాన్ని ఉద్యోగులపై నెట్టడం మంచిది కాదని పేర్కొన్నారు.

రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలు

- త్వరలో టెండర్లు
- 2.08 లక్షల ఎకరాల చుక్కల భూములు తొలగింపు
- సిసిఎల్ఎ కమిషనర్ సాయిప్రసాద్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పాస్‌పోర్టు సేవా కేంద్రాల తరహాలో రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు సిసిఎల్ఎ కమిషనర్ సాయిప్రసాద్ వెల్లడించారు. ఇందుకు సంబంధించి టెండర్లను త్వరలో పిలవనున్నట్లు తెలిపారు. ఇదే అంశాన్ని ముఖ్యమంత్రి వద్ద కూడా ప్రస్తావించినట్లు పేర్కొన్నారు. సచివాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గ్రామ సచివాలయంతోపాటు సేవా కేంద్రాల ద్వారా కూడా రిజిస్ట్రేషన్లు చేసే ప్రక్రియకు శ్రీకారం చుడతామన్నారు. రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల్లో కూడా థర్డ్ ఫ్రంట్ సిబ్బంది ఉంటారని, ఫైనల్ చెకప్ సమయంలో రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు పరిశీలిస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్లకు సంబంధించి రిజిస్ట్రార్లకు ఇటీవల సర్క్యులర్ జారీ చేశామని చెప్పారు. భూములు రిజిస్ట్రేషన్ చేసే సమయంలో రిజిస్ట్రార్లు పలు అంశాలను పరిశీలించాలని ఆదేశాలిచ్చామన్నారు. ఆ తర్వాతే రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిషేధిత జాబితాలో 4 లక్షల ఎకరాల భూములుండగా, అందులో 2.08 లక్షల ఎకరాల భూముల సర్వే నెంబర్లను నిషేధిత జాబితా నుంచి తొలగించామన్నారు. గ్రామ సచివాలయాల్లో 1,798 రిజిస్ట్రేషన్లు జరిగాయన్నారు. అక్కడ కొన్ని సర్వీసులు బాగానే జరుగుతున్నాయన్నారు. 200 గ్రామాల్లో గ్రామ కంఠాలకు సంబంధించిన భూ యాజమాన్య హక్కు పత్రాలు రెండునెలల్లో ఇస్తున్నట్లు తెలిపారు. భూదాన్ భూములను రక్షించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మీడియా సమావేశంలో సర్వే సెటిల్‌మెంట్ అండ్ ల్యాండ్ కమిషనరు సిద్ధార్థ్‌జైన్, సిసిఎల్ఎ సెక్రటరీ ఇంతియాజ్, పిడి సిఎంఆర్‌ఒ రచన, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ కమిషనరు ఐజి రామకృష్ణ పాల్గొన్నారు.

ఆ ప్రచారం అవాస్తవం : ఆరోగ్యశ్రీ ట్రస్టు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నెట్‌వర్క్ ఆస్పత్రులకు రూ.2 వేల కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయని, మే ఒకటో తేదీ నుంచి సేవలు నిలిపేస్తామని ఆస్పత్రులు, సంఘాలు నోటీసులు ఇచ్చాయని సోషల్ మీడియా, టెలివిజన్ ఛానెల్స్‌లో జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని ఆరోగ్యశ్రీ ట్రస్టు పేర్కొంది. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఎప్పటి మాదిరి ఆరోగ్యశ్రీ సేవలు యథాతథంగా కొనసాగుతాయని, పేదలు, అర్హులైనవారు ఆస్పత్రుల్లోని ఆరోగ్యమిత్రలను సంప్రదించి యథావిధిగా సేవలు పొందాలని ఆరోగ్యశ్రీ ట్రస్టు అధికారులు పేర్కొన్నారు.

ORIX

ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్

(గతంలో OAIS ఆటో ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌గా పిలువబడింది) (ఓరిక్స్ ఆటో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క ఒక అనుబంధ సంస్థ)
నమోదిత కార్యాలయం: ప్లాట్ నం.94, మరోల్ కో-ఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, అందేరి కుర్ల రోడ్, అందేరి (ఈ), ముంబాయి-400 059
టెలిఫోన్: +91 22 2859 5093/6707 0100 ఫ్యాక్స్: +91 22 2852 8549 ఇమెయిల్: info@orixindia.com /www.orixindia.com
సిఐఎన్: U74900MH2006PLC163937

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు)

ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ నుండి దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు సెక్యూర్డ్ లోన్‌లు పొందియున్నారు. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు వారికి సంబంధించిన ఆస్తులను సెక్యూర్డ్‌గా తాకట్టుపెట్టి రుణాలు పొందినారు. సంబంధిత లోను ఒప్పందం ప్రకారం నియమాలు మరియు షరతుల అనుసారం విఫలం చెందినారు మరియు ఇవి సక్రమంగా లేవు, వారి రుణాలను ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం ఎన్‌పిఏగా వర్గీకరించడమైనది. ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ వారి బకాయిలు మొత్తం, జారీ చేసిన సంబంధిత నోటీసులలో పేర్కొనడమైనది దిగువ పట్టికలో చాలా వివరించబడింది మరియు సదరు మొత్తానికి తదుపరి వడ్డీ వర్తించును మరియు సంబంధిత తేదీల నుండి ఒప్పందం రేటు ప్రకారం చార్జ్ చేయబడును.

క్ర.సం	లోను ఖాతా నం.	లోను రకం	రుణగ్రహీతల పేరు	13(2) నోటీసు తేది ప్రకారం బకాయిలు	నోటీసు తేది	సెక్యూర్డ్ ఆస్థి వివరాలు
1	LN0000000017015	ఎస్ఎమ్ఇ సెక్యూర్డ్ లోను	1. కాజా అప్పారావు, 2. కాజా అనూష, 3. లక్ష్మి నరసింహ వెజిటబుల్స్ కమిషన్	INR 37,62,095.75/-	17.04.2023	ఆంధ్రప్రదేశ్-522503, గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ రిజిస్ట్రీ, మంగళగిరి మున్సిపల్ ఏరియా, మంగళగిరి, 5వ వార్డు వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ రెసిడెన్షియల్ సైట యొక్క విస్తీర్ణం 24.2 చ.గ.లు. లేదా 20.23 చ.మీ.లు., తో కలిపి ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ మరియు 1వ అంతస్తు రెసిడెన్షియల్ భవనంతో అన్నీ సౌలభ్య హక్కులు, ఆర్.ఎస్.నం.232/1ఎఫ్2, డో.నం.5-143/ఎఫ్33, మూల్యాంకనం నం.2342, ప్రస్తుత మూల్యాంకనం నం.1023020655, హద్దులు: ఉత్తరం: చెరుకుమల్లి వెంకటేశ్వరరావు యొక్క ఆస్తి, దక్షిణం: వీసం పార్వతమ్మ కు చెందిన స్థలం, తూర్పు: కాజా అనూష యొక్క మిగిలిన ఆస్తి, పడమర: తొలిచూరి విశ్వనాథం యొక్క ఆస్తి. అంశం నం.2 (డాక్యుమెంట్ నం.1688/2015కి సంబంధించినది): ఆంధ్రప్రదేశ్-522503, గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ రిజిస్ట్రీ, మంగళగిరి మున్సిపల్ ఏరియా, మంగళగిరి, 5వ వార్డు వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ రెసిడెన్షియల్ సైట్ యొక్క విస్తీర్ణం 96.8 చ.గ.లు. లేదా 80.92 చ.మీ.లు. తో కలిపి ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ మరియు 1వ అంతస్తు రెసిడెన్షియల్ భవనంతో అన్నీ సౌలభ్య హక్కులు, ఆర్.ఎస్.నం.232/1ఎఫ్2, డో.నం.5-143/ఎఫ్33, మూల్యాంకనం నం.2342, ప్రస్తుత మూల్యాంకనం నం.1023020655, హద్దులు: ఉత్తరం: చెరుకుమల్లి వెంకటేశ్వరరావు యొక్క ఆస్తి, దక్షిణం: వీసం పార్వతమ్మకు చెందిన స్థలం, తూర్పు: తాడిబోయిన తిరుమలకు చెందిన స్థలం, పడమర: మున్సిపల్ రోడ్డు. అంశం నం.1 మరియు అంశం నం.2 మొత్తం విస్తీర్ణం సైట్ యొక్క ఆస్తి విస్తీర్ణం 121 చ.గ.లు.,మరియు దానికి అనుకుని ఉన్న బిట్ అధికారం నుండి ఆమోదం పొందిన తర్వాత టైటిల్ హోల్డర్ ఆర్‌సిసి రూఫ్ భవనాన్ని నిర్మించారు.
2	LN0000000016135	ఎస్ఎమ్ఇ సెక్యూర్డ్ లోను	1. శ్రీనివాసరావు అంగడి, 2. ఎ.ప్రదీప్ కుమార్, 3. అంగడి ప్రవీణ్‌కుమార్, 4.అంగడి ధనలక్ష్మి, 5. రాజశేఖర్ అంగడి, 6. అంగడి మంగమ్మ, 7. అంగడి సుజాత, 8. మెసెర్స్. శ్రీ తిరుమల ఇండస్ట్రీస్	INR 95,56,318.83/-	17.04.2023	ఆంధ్రప్రదేశ్-522004, గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ రిజిస్ట్రార్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, ప్రస్తుత గుంటూరు మున్సిపాలిటీ లిమిటెడ్, నల్లపాడు, ఎ.టి. అగ్రహారం 5వ లైన్ వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ రెసిడెన్షియల్ సైట్ విస్తీర్ణం 530 చ.గ.లు. లేదా 443.14 చ.మీ.లు. (రోడ్డు ఎఫెక్టెడ్ ఏరియా 102 చ.గ.లు. లేదా 85.28 చ.మీ.లు. మూల్యాంకనం యొక్క పరిగణనలోకి తీసుకున్న నికర పరిధి 428 చ.గ.లు. లేదా 357 చ.మీ.లు.) తో కలిపి కమర్షియల్ షాపులు మరియు ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ భవనం దానిపై అన్నీ సౌలభ్య హక్కులు డో.నం.105లో ఉన్న పాత మూల్యాంకనం నం.39753, ప్రస్తుత మూల్యాంకనం నం.1021116473, డో.నం.26-31-144/3, మరియు హద్దులు: ఉత్తరం: సుబ్బయమ్మ యొక్క ఆస్తి, కాంపౌండ్ గోడ, దక్షిణం: మున్సిపల్ రోడ్డు, తూర్పు: మున్సిపల్ రోడ్డు, పడమర: కె.విటల్ రావు యొక్క ఆస్తి.

ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా పై పట్టికలో వివరించిన వివరాల ప్రకారం సంబంధిత తేదిలు మరియు ఇతర ఖర్చులతో ఒప్పందం వడ్డీరేటుతో ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్‌కు బకాయిలు చెల్లించవలసిందిగా ఇక్కడ మిమ్మల్ని పిలువడమైనది, మీరు విఫలమైన కారణంగా, ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ వారు బకాయిలు రాబట్టుకొనుటకు పైన పేర్కొన్న తాకట్టుపెట్టిన ఆస్తులకు వ్యతిరకంగా దిగువ సంతకందారుడు SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు సెక్షన్ 14 నిర్బంధంగా నిబంధనలు అమలుపర్చారు. తదుపరిగా సదరు సెక్యూర్డ్ ఆస్తులను విక్రయం/లీజు లేదా ఏవిధంగానైనా బదిలీ చేయుటకు సదరు చట్టం యు/ఎస్ 13(13) ప్రకారం నిషేధించడమైనది.

తేది: 17.04.2023
స్థలం: గుంటూరు

సం/- అధీకృత అధికారి
ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్

పబ్లిక్ నోటీసు

ICICI Home Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబై-400051
కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, జెబి నగర్, అంధేరి కుర్లా రోడ్డు, అంధేరి ఈస్ట్, ముంబై-400059.
బ్రాంచ్ చిరునామా: 2వ అంతస్తు, కనలె ప్లాజా, 82 రైల్వే లైన్స్, షోలాపూర్-413001.

దిగువ రుణగ్రహీత/లు ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ("ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి") నుండి వారి ద్వారా రుణాల సౌకర్యాలు అసలు మరియు వడ్డీ తిరిగిచెల్లించుటలో విఫలమైనారు మరియు రుణాలు నాన్-ఫర్‌ఫార్మింగ్ అస్సెట్స్ (ఎన్‌పిఎ) గా వర్గీకరించబడినాయి. వారి చివరిగా తెలిసిన చిరునామాల మీద సెక్షన్ 13 (2) యొక్క సెక్యూరిటీజైషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 క్రింద నోటీసు జారీచేయబడింది, అయినప్పటికీ ఇది తీసుకొనబడలేదు మరియు కావునా పబ్లిక్ నోటీసు ద్వారా వారు ఇక్కడ గమనించవలసిందిగా కోరుతున్నాము.

క్ర. సం	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారుడు/(లోను ఖాతా నంబర్) & చిరునామా	సెక్యూర్డ్ అస్సెట్ ఆస్థి చిరునామా/అమలుచేయబడిన ఆస్థి	పంపబడిన నోటీసు తేది/నోటీసు తేది నాటికి బకాయిలు	ఎన్‌పిఎ తేది
1.	లక్ష్మి లీలావతి చిలువూరి (రుణగ్రహీత), నాగదుర్గాప్రసాద్ చిలువూరి (సహ రుణగ్రహీత), "29 13 61 కాళేశ్వరరోడ్డు, సూర్యారావుపేట 34ఎ 30 హైదరాబాద్ "హైదరాబాద్ తెలంగాణ-500010. **NHSHR00001246733.**	ఫ్లాట్ నం.301 4వ అంతస్తు హసిత టవర్స్ డో.నం.29 13 63 ఎన్‌టిఎస్ 778 మూల్యాంకనం నం.22692ఎ మున్సిపల్ ప్రస్తుత రెవెన్యూ వార్డు బ్లాక్ నం.8 విజయవాడ కృష్ణా జిల్లా-520002 వార్డు నం.22 పాత 26 కృష్ణ-521001. హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: లిఫ్ట్ మరియు కామన్ కారిడార్, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై.	10-04-2023 Rs. 44,68,127/-	04-04-2023

నోటీసు సర్వీసు ప్రత్యామ్నాయం కొరకు ముందడగు వేయడమైనది. పై రుణగ్రహీత/లు మరియు వారి హామీదారులు (వర్తించబడతారు) ఈ నోటీసు ప్రచురించిన తేది నుండి 60 రోజులలోపట బకాయిలు చెల్లించవలసిందిగా కోరుతున్నాము లేనియెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం తదుపరిగా ముందడగు వేయడం జరుగుతుంది.

తేది: 22 ఏప్రిల్, 2023,
ప్రదేశం: కృష్ణ.

ఆధీకృత అధికారి
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

'వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా'కు జాతీయ స్థాయిలో గుర్తింపు

అభినందించిన సిఎం జగన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా పథకానికి జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం, అవార్డు గెలుచుకోవడం పట్ల వ్యవసాయాధికారులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభినందించారు. సిఎం జగన్‌ను క్యాంపు కార్యాలయంలో శుక్రవారం వ్యవసాయశాఖ ముఖ్యకార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, ఆ శాఖ స్పెషల్ కమిషనరు సి హరికిరణ్ కలిశారు. కేంద్ర వ్యవసాయశాఖ కార్యదర్శి మనోజ్ అహుజా రాయపూర్‌లో జరిగిన పిఎంఎఫ్‌బివై జాతీయ సదస్సులో ఇన్నోవేషన్ కేటగిరిలో అందజేసిన ప్రశంసా పత్రాన్ని, జ్ఞాపికను ఈ సందర్భంగా సిఎంకు అందజేశారు. సాగుచేసిన ప్రతిఎకరా పంట వివరాలను అత్యంత పారదర్శకంగా ఇ-క్రాప్ నమోదు ఆధారంగా అమలు చేయడం ద్వారా యూనివర్శల్ కవరేజీని సాధించిన రాష్ట్రంగా ఎపి నిలిచిందన్నారు.

kotak

కొటక్ మహీంద్ర బ్యాంక్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు: 27 బికెసి, సి-27, జి-బ్లాక్, బంద్ర కుర్ల కాంప్లెక్స్, బంద్ర (ఈస్ట్), ముంబయి-400051
బ్రాంచి ఆఫీసు: 24-4-19, కోదండరామి రెడ్డి వీధి, రహమాన్ పార్క్ వాటర్ ట్యాంకు ఎదురుగా, గోవర్నర్ పేట్, విజయవాడ-520002.

డిమాండ్ నోటీసు

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద చట్టబద్ద ప్రకటన. క్రింది సంతకందారు కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్, బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్, 1949 అర్థంలో ఒక బ్యాంకింగ్ కంపెనీగా దాని అధీకృత అధికారిగా వ్యవహరిస్తూ, దాని **రిజిష్టర్డు ఆఫీసు: 27బికెసి, సి27, జి-బ్లాక్, బంద్రకుర్ల కాంప్లెక్స్, బంద్ర (ఈస్ట్), ముంబయి-400051,** మరియు బ్రాంచి ఆఫీసు: **రీజినల్ ఆఫీసు: 24-4-19, కోదండరామి రెడ్డి వీధి, రహమాన్ పార్క్ వాటర్ ట్యాంకు ఎదురుగా, గోవర్నర్ పేట్, విజయవాడ-520002** (తదుపరి దానిని "బ్యాంకు/కెఎంబిఎల్"గా పేర్కొనబడును) వద్ద కలిగియుండి ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద అపాయింట్‌చేయబడి, ఇందుమూలంగా మీకు దిగువ నోటీసు జారీచేయబడుచున్నది:
సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) యొక్క నియమాలు మరియు సెక్యూరిటీ ఇంటెరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూల్ 3లో ఈ నోటీసు జారీచేయబడుచున్నది.

కస్టమర్ (రుణగ్రహీతలు)/ సహ-రుణగ్రహీతలు & హామీదారుల పేరు వారి రుణ ఖాతా నం.లతోసహా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తాలు
రుణ ఖాతా నం. ఆర్‌హెచ్‌బి369512; రుణ ఖాతా నం. ఆర్‌హెచ్‌బి359625; సిఆర్‌ఎన్ నం.84013117. 1. శ్రీ అల్లం వెంకట సంతు, తండ్రి ఎం. అల్లం ప్రసాద్ రావు, డోర్ నం.1-41/బి, రామనగర్, నిదమనూరు, విజయవాడ-521104 (రుణగ్రహీత), 2. శ్రీ చంద్ర శేఖర్ అల్లం, తండ్రి శ్రీ అల్లం ప్రసాద్ రావు, డోర్ నం.1-41/బి, రామనగర్, నిదమనూరు, విజయవాడ-521104 (సహ-రుణగ్రహీత/హామీదారు), 3. శ్రీమతి అల్లం శాంతి శ్రీ, భర్త శ్రీ అల్లం ప్రసాద్ రావు, డోర్ నం.1-41/బి, రామనగర్, నిదమనూరు, విజయవాడ-521104 (సహ-రుణగ్రహీత/హామీదారు).	డిమాండ్ నోటీసు తేది: 18 ఏప్రిల్ 2023; ఎన్‌పిఏ తేది: 15 మార్చి 2023, రుణ ఒప్పంద నం. ఆర్‌హెచ్‌బి369512నకుగాను రూ.9,76,915.55పై.లు (రూపాయలు తొమ్మిది లక్షల డెబ్బై ఆరు వేల తొమ్మిది వందల పదిహేను మరియు యాభై ఐదు పైసలు మాత్రమే) మరియు రుణ ఒప్పందం నం. ఆర్‌హెచ్‌బి359625నకు 10.04.2023 నాటికి బకాయి రూ.3,74,394.61 పై.లు (రూపాయలు మూడు లక్షల డెబ్బై నాలుగు వేల మూడు వందల తొంబై నాలుగు మరియు అరవై ఒక పైసలు మాత్రమే) ఏదైతే రుణం 1& రుణం 2 కొరకు 10.04.2023 నాటికి సరాసరి బకాయిగా రూ.13,51,310.16 పై.లు (రూపాయలు పదమూడు లక్షల యాభై ఒక వేల మూడు వందల పది మరియు పదహారు పైసలు మాత్రమే)

తాకట్టుపెట్టిన ఆస్తి వివరణ: దిగువ ఆస్తులపై తాకట్టు:

షెడ్యూలు-ఎ: అల్లం చంద్ర శేఖర్ ఆస్తి: ఎస్ఆర్‌ఓ గుడవల్లి, కృష్ణా జిల్లా, నిదమనూరు పంచాయతి ఏరియా పరిధిలు, నిదమనూరు గ్రామంలో అసెస్మెంట్ నం. 21 మరియు 1842, ఆర్ఎస్ నం.119/3లో 96.8చ.గ.ల విస్తీర్ణం కలిగియున్న దాని డోర్ నం.1-41/బి గల ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్, మొదటి మరియు రెండవ అంతస్తుల నివాసిత భవనము యొక్క ఆస్తి యొక్క మొత్తం భాగం. **సరిహద్దులు: తూర్పు:** 20అ.ల వెడల్పు రోడ్డు-24.6అ.లు, **దక్షిణం:** ఏదె వెంకట రమణ కుమారికి చెందిన ఆస్తి-36.3అ.లు, **పడమర:** నల్లూరి సీతారవమ్మకు చెందిన ఆస్తి-24.6అ.లు; **ఉత్తరం:** ముసునూరి రాజ్యలక్ష్మికు చెందిన ఆస్తి-36.3అ.లు.
పై సదరు సరిహద్దుల్లో, ప్రస్తుత మరియు భవిష్యత్ రెండింటి, నేలకు అటాచ్‌చేయబడిన శాశ్వత ఫాస్టెనెడ్ లేదా నేలకు అటాచ్‌చేయబడిన అన్ని ఫిక్షర్స్& ఫర్నీచర్‌లు మరియు ప్లాంట్ మరియు మిషనరీ మరియు దానిపై అన్ని ప్రస్తుత భవనాలు మరియు నిర్మాణాలతోపాటు అన్ని దీని ఈసిమెంట్ హక్కులతో 32.26చ.గ.లు లేదా 26.97చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని 96.8చ.గ.లు లేదా 81.0చ.మీ.ల పూర్తి విస్తీర్ణంగల నివాసిత సైటు.
షెడ్యూలు-బి: అల్లం వెంకట సంతు ఆస్తి: ఎస్ఆర్‌ఓ గుడవల్లి, కృష్ణా జిల్లా, నిదమనూరు పంచాయతి ఏరియా పరిధిలు, నిదమనూరు గ్రామంలో అసెస్మెంట్ నం. 21 మరియు 1842, ఆర్ఎస్ నం.119/3లో 96.8చ.గ.ల విస్తీర్ణం కలిగియున్న దాని డోర్ నం.1-41/బి గల 96.8చ.గ.ల విస్తీర్ణం గల ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్, మొదటి మరియు రెండవ అంతస్తుల నివాసిత భవనము యొక్క ఆస్తి యొక్క మొత్తం భాగం. **సరిహద్దులు: తూర్పు:** 20అ.ల వెడల్పు రోడ్డు-24.6అ.లు, **దక్షిణం:** ఏదె వెంకట రమణ కుమారికి చెందిన ఆస్తి-36.3అ.లు, **పడమర:** నల్లూరి సీతారవమ్మకు చెందిన ఆస్తి-24.6అ.లు; **ఉత్తరం:** ముసునూరి రాజ్యలక్ష్మికు చెందిన ఆస్తి-36.3అ.లు.
పై సదరు సరిహద్దుల్లో, ప్రస్తుత మరియు భవిష్యత్ రెండింటి, నేలకు అటాచ్‌చేయబడిన శాశ్వత ఫాస్టెనెడ్ లేదా నేలకు అటాచ్‌చేయబడిన అన్ని ఫిక్షర్స్& ఫర్నీచర్‌లు మరియు ప్లాంట్ మరియు మిషనరీ మరియు దానిపై అన్ని ప్రస్తుత భవనాలు మరియు నిర్మాణాలతోపాటు అన్ని దీని ఈసిమెంట్ హక్కులతో 64.53చ.గ.లు లేదా 53.95చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని 96.8చ.గ.లు లేదా 81.0చ.మీ.ల పూర్తి విస్తీర్ణంగల నివాసిత సైటు.

తేది: 22.04.2023, ప్రదేశం: విజయవాడ

సం/- అధీకృత అధికారి, కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ తరపున

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయము, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

ఫారం నెం.VII

Ref: B1/263/2022 **ది.19-04-2023**

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావసం, పున:స్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్-25, సబ్ రూల్ (1) ననుసరించి)

రూఢీ ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన భూములను మరియు వాటి విస్తీర్ణము ఎ. 7.70 సెంట్లు భూమిని ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ముంపునకు గురయ్యే నిమిత్తం తూర్పుగోదావరి జిల్లా, వి.ఆర్.పురం మండలం, ములకపల్లి (డి.పట్టా) గ్రామంనకు సంబంధించిన భూములు అవసరమైనవని స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు భావించినందున, 2013వ సంవత్సరము, 30వ చట్టంలోని 15వ విభాగం ననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్‌లను సమకూర్చినారు. ఈ క్రింది రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి చేయబడినది.

రూఢీ ప్రకటన

స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి ఈ దిగువ నుదహరించిన షెడ్యూలు దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణం య. 7.70 సెంట్లు భూమిని ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ముంపునకు గురయ్యే నిమిత్తం అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

జిల్లా: అల్లూరి సీతారామరాజు మండలం: వి.ఆర్.పురం గ్రామం: ములకపల్లి (డి.పట్టా భూమి)

క్రమ సంఖ్య	సర్వే నెం.	మొత్తం విస్తీర్ణం ఎ.సెం.	భూసేకరణ క్రింద విస్తీర్ణం ఎ.సెంట్లు	తరగతి	పట్టాదారుని పేరు	అనుభవదారు/ ఆసక్తి గలవారు	సరిహద్దులు ఉ	తూ	ద	ప	చెట్లు మరియు కట్టడముల వివరాలు
1	3/3	0.99	0.99	మెరక	కోట్ల లక్ష్మి భర్త: వెంకన్న	కోట్ల నరసింహారావు తండ్రి: కృష్ణమూర్తి	1	3/4	9	3/2	--
2	9/1	0.37	0.37	మెరక	కోట్ల వెంకన్న	పల్లా సీతమ్మ భర్త: నారాయణ	3	9/5	9/2	10	--
3	9/3	0.47	0.47	మెరక	ఎడ్ల సీతయ్య	ఎడ్ల చిన రాములు తండ్రి: లక్ష్మయ్య	9/2	9/4	10	10	--
4	34/1	1.33	1.33	మెరక	చదల రామిరెడ్డి	చదల సోమిరెడ్డి తండ్రి: రామిరెడ్డి చదల రామిరెడ్డి తండ్రి:శ్రీరాములరెడ్డి చదల గణేష్‌రెడ్డి తండ్రి:శ్రీరాములరెడ్డి	34/2	34/2	34/2	--	--
5	38/ పార్ట్	2.00	2.00	మెరక	చదల రాములు తండ్రి: కొమ్మిరెడ్డి	చదల రాములు తండ్రి: కొమ్మిరెడ్డి	రేఖపల్లి ఆరీఫ్	కొటారు గొమ్ము	37, 39	34	--
6	40/1	1.53	1.53	మెరక	ఎడ్ల సీతయ్య	యడ్ల చినరాములు తండ్రి: లక్ష్మయ్య	39	40/4	40/2	41	--
7	43/5	1.01	1.01	మెరక	చదల బుల్లెమ్మ భర్త: రామిరెడ్డి	దానే రాంబాబు తండ్రి: నరసింహులు పాగా కన్నమ్మ భర్త: వీర్రాజు యడ్ల చినరాములు	39	40/6	40/4	40/1	--
		7.70	**7.70**								

ఈ భూముల ప్లాన్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, వి.ఆర్.పురం, యూనిట్-1, చింతూరు నందు ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పనివేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకోవచ్చును. ఈ భూసేకరణ వలన నిర్వాసితులయిన వారు ఎవ్వరును లేరు.

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగములను మాత్రమే త్రవ్వుట గాని, తొలగించుట గాని చేయవలెను.

సం/- **సి.వి.ప్రవీణ్ ఆదిత్య,** IAS, స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (FAC), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

kotak

కొటక్ మహీంద్ర బ్యాంక్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు: 27 బికెసి, సి-27, జి-బ్లాక్, బంద్ర కుర్ల కాంప్లెక్స్, బంద్ర (ఈస్ట్), ముంబయి-400051
బ్రాంచి ఆఫీసు: 24-4-19, కోదండరామి రెడ్డి వీధి, రహమాన్ పార్క్ వాటర్ ట్యాంకు ఎదురుగా, గోవర్నర్ పేట్, విజయవాడ-520002.

డిమాండ్ నోటీసు

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద చట్టబద్ద ప్రకటన. క్రింది సంతకందారు కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్, బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్, 1949 అర్థంలో ఒక బ్యాంకింగ్ కంపెనీగా దాని అధీకృత అధికారిగా వ్యవహరిస్తూ, దాని **రిజిష్టర్డు ఆఫీసు: 27బికెసి, సి27, జి-బ్లాక్, బంద్రకుర్ల కాంప్లెక్స్, బంద్ర (ఈస్ట్), ముంబయి-400051,** మరియు బ్రాంచి ఆఫీసు: **రీజినల్ ఆఫీసు: 24-4-19, కోదండరామి రెడ్డి వీధి, రహమాన్ పార్క్ వాటర్ ట్యాంకు ఎదురుగా, గోవర్నర్ పేట్, విజయవాడ-520002** (తదుపరి దానిని "బ్యాంకు/కెఎంబిఎల్"గా పేర్కొనబడును) వద్ద కలిగియుండి ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద అపాయింట్‌చేయబడి, ఇందుమూలంగా మీకు దిగువ నోటీసు జారీచేయబడుచున్నది:
సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) యొక్క నియమాలు మరియు సెక్యూరిటీ ఇంటెరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూల్ 3లో ఈ నోటీసు జారీచేయబడుచున్నది.

కస్టమర్ (రుణగ్రహీతలు)/ సహ-రుణగ్రహీతలు & హామీదారుల పేరు వారి రుణ ఖాతా నం.లతోసహా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తాలు	తాకట్టుపెట్టిన ఆస్తి వివరణ
Loan Account No. BBA_WC 2712778338; Loan Account No. 7747CL0100000001 CRN No. 12718288 1. మెసర్స్ శ్రీ నవత చిల్లీస్ ట్రేడర్స్, ప్రతినిధియైన దీని పార్టనర్, డోర్ నం.11-4-10, 5వ లైన్, రాజాస్ గార్డెన్, గుంటూరు-522001 (రుణగ్రహీత), 2. శ్రీ కె. శ్రీనివాస రావు, మరణించినప్పటి నుండి వారి చట్టబద్ద వారసులు తండ్రి శ్రీ కీ॥శే॥ వెంకట సీతారామ రావు, నివాసం: 10-2-5, 2వ లైన్, సాంబశివపేట్, గుంటూరు-522001 (సహ-రుణగ్రహీత/హామీదారు). 3. శ్రీ జి. శ్రీనివాస రావు, తండ్రి శ్రీ కోటేశ్వర రావు, డోర్ నం.16-12-18, శ్రీసాయి రాఘవ నిలయం. ఆంజనేయస్వామి టెంపుల్ స్ట్రీట్, పాత గుంటూరు, గుంటూరు-522001. (సహ-రుణగ్రహీత/హామీదారు), 4. శ్రీమతి కె. హైమావతి, భర్త శ్రీ కె. శ్రీనివాస రావు, నివాసం: 10-2-5, 2వ లైన్, సాంబశివపేట్, గుంటూరు-522001 (హామీదారు/చట్టబద్ద వారసులు), 5. శ్రీ క్రొవ్విడి వెంకట సత్య జయరామ యసస్వి, తండ్రి శ్రీ కె. శ్రీనివాస రావు, నివాసం: 10-2-5, 2వ లైన్, సాంబశివపేట్, గుంటూరు-522001 (హామీదారు/చట్టబద్ద వారసులు), 6. శ్రీమతి క్రొవ్విడి సత్య రత్న తేజశ్వి, తండ్రి కె. శ్రీనివాస రావు, నివాసం: 10-2-5, 2వ లైన్, సాంబశివపేట్, గుంటూరు-522001 (హామీదారు/ చట్టబద్ద వారసులు)	డిమాండ్ నోటీసు తేది: 18 ఏప్రిల్ 2023; ఎన్‌పిఏ తేది: 27 జూన్ 2022, పూర్తి బకాయి మొత్తాలు: లోన్ నం.1 కొరకు 03.04.2023 నాటికి రూ.3,26,55,668.29 పై.లు (రూపాయలు మూడు కోట్ల ఇరువై ఆరు లక్షల యాభైఐదు వేల ఆరు వందల అరవై ఎనిమిది మరియు ఇరువై తొమ్మిది పైసలు మాత్రమే) & రుణం 2 కొరకు 03.04.2023 నాటికి రూ.54,27,934.89పై.లు (రూపాయలు యాభై నాలుగు లక్షల ఇరువై ఏడు వేల తొమ్మిది వందల ముప్పై నాలుగు మరియు ఎనభై తొమ్మిది పైసలు మాత్రమే) రుణం1&2 కొరకు 03.04.2023 నాటికి ఏదైతే సరాసరిగా రూ.3,80,83,603.18 పై.లు (రూపాయలు మూడు కోట్ల ఎనభై లక్షల ఎనభై మూడు వేల ఆరు వందల మూడు మరియు పద్దెనిమిది పైసలు మాత్రమే)	దిగువ ఆస్తులపై తాకట్టు **ఆస్తి-1:** గుంటూరు జిల్లా, గుంటూరు టౌన్ మున్సిపల్ పరిధులో, వద్ద గల డాక్యుమెంట్ నం.1069/ఎ, వార్డు నం.5, టి.ఎస్.నం.315, డోర్ నం.10-2-5, 2వ లైన్, సాంబశివపేట్, గుంటూరు-2, నివాసిత భవనము దానిపై అన్ని ప్రస్తుతమున్న నిర్మాణాలు మరియు భవనాలు& నిర్మాణాలుగా, ప్రస్తుతం మరియు భవిష్యత్‌లో నేలకు ఏవేని అటాచ్‌చేయబడిన పర్మనెంట్ ఫాస్టెనెడ్ లేదా నేలకు అటాచ్‌చేయబడిన అన్ని ఫిక్షర్స్& ప్లాంట్& మిషనరీ& ఫర్నీచర్‌తో అదనంగా సదరు తాకట్టు తేదిన / తరువాత ఏ సమయమునైనా దానిపై ఎరెక్టెడ్/నిర్మించినవి. సరిహద్దులు: తూర్పు: మున్సిపల్ రోడ్, దక్షిణం: బాలకృష్ణ ప్రహారీగోడ మరియు ఆస్తి 67అ.ల మధ్య బూరగడ్డ కృష్ణా రావు ఆస్తి, పడమర: ఈ సైటు ప్రహారీగోడ మరియు ఎ. రామన్ తుట్టి & ఇతరుల సైటు, 43అ.లు, ఉత్తరం: ఎ-షెడ్యూలు ఆస్తి యొక్క ఆస్తి, 66అ.లు. ఈ సరిహద్దుల్లో 297.77చ.గ.లు ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్& మొదటి అంతస్తులుగల నివాసిత భవనము దానిపై అన్ని ప్రస్తుత ఆర్‌సిసి రూఫ్ భవనము. **ఆస్తి నం.2:** గుంటూరు జిల్లా, గుంటూరుమున్సిపల్ కార్పొరేషన్ పరిధులు, గుంటూరు సిటీ, పాత గుంటూరు ఆంజనేయ స్వామి టెంపుల్ స్ట్రీట్, పాత వార్డు నం.7, కొత్త వార్డు నం.8, టి.ఎస్.నం.771, విస్తీర్ణం 2693చ.అ.లు, గుంటూరు మున్సిపల్ అసెస్మెంట్ నం.22054, మున్సిపల్ డోర్ నం.16-12-18 మరియు 75.16చ.గ.ల విస్తీర్ణంనకుగాను పడమర వైపు సైటు తోపాటు అన్ని ప్రస్తుత నిర్మాణాలు మరియు భవనాలు& నిర్మాణాలు సదరు తాకట్టుపెట్టిన తేదీ నుండి ఎప్పుడైనా ఎరెక్ట్/నిర్మాణం జరుపవచ్చును మరియు ప్రస్తుతం మరియు భవిష్యత్తులో నేలకు అటాచ్‌చేయబడిన ఏదేని పర్మనెంట్ ఫాస్టెనెడ్ లేదా నేలకు అటాచ్‌చేయబడిన అన్ని ఫిక్షర్స్& నిర్మాణాలు మరియు ప్లాంట్& మిషనరీతో దానిపై అందనంగా ఉన్నవి మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు: వెండి (గొల్లముడి శ్రీనివాస రావు)కు చెందిన ఆస్తి, దక్షిణం: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్, 17.4అ.లు, పడమర: కొండేటి విజయ లక్ష్మి ఆస్తి, 38.6అ.లు, ఉత్తరం: మోతుకూరి రాఘవులు& ఇతరుల ఆస్తి, 18.2అ.లు. ఈ సరిహద్దుల్లో దానిపై ప్రస్తుత మున్న నిర్మాణాలు, ఆర్‌సిసి ఇంటి 75.16చ.గ.ల విస్తీర్ణం. **ఆస్తి నం.3:** గుంటూరు జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలు, గుంటూరు సిటీ రాజాస్ గార్డెన్, వార్డు నం.5, బ్లాక్ నం.8, టి.ఎస్.నం.1263 వద్దగల 59.4/9చ.గ.లు విస్తీర్ణం కలిగియున్న డోర్ నం.11-4-243, కొత్త డోర్ నం.11-4-10, పాత అసెస్మెంట్ నం.14305/డి, కొత్త అసెస్మెంట్ నం.54921 గ్రౌండ్ ఫ్లోర్ కమర్షియల్ మరియు మొదటి అంతస్తు నివాసిత ఆర్‌సిసి రూఫ్ భవనము దానిపై అన్ని నిర్మాణాలు& భవనాలు మరియు నిర్మాణాలు ఎరెక్ట్/నిర్మాణం ప్రస్తుతం మరియు ప్రస్తుతం మరియు భవిష్యత్తులో నేలకు అటాచ్‌చేయబడిన ఏదేని పర్మనెంట్ ఫాస్టెనెడ్ లేదా నేలకు అటాచ్‌చేయబడిన అన్ని ఫిక్షర్స్& నిర్మాణాలు మరియు ప్లాంట్& మిషనరీతో దానిపై అందనంగా ఉన్నవి మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు: పసుపులేటి యేడుకొండలు ఆస్తి, దక్షిణం: మెట్టపల్లి కోటి రత్నం ఆస్తి, పడమర: మున్సిపల్ రోడ్, ఉత్తరం: మున్సిపల్ రోడ్. ఈ సరిహద్దుల్లో 59. 4/9చ.గ.లు ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్& మొదటి అంతస్తులుగల నివాసిత భవనము దానిపై అన్ని ప్రస్తుత ఆర్‌సిసి రూఫ్ భవనము. **ఆస్తి నం.4:** గుంటూరు జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధుల్లో, గుంటూరు వద్దగల డి.నం.680/సి, ఎకె.0.50సెంట్ల విస్తీర్ణంతో మరియు దానిని ఇంటి ప్లాట్లుగా విభజించిన మరియు అట్టి ఒక ప్లాటు నం.లు27&28 కవరింగ్ విస్తీర్ణం 300చ.గ.లు ఖాళీ సైటుతో దానిపై అన్ని ప్రస్తుత నిర్మాణాలు మరియు భవనాలు మరియు నిర్మాణాలు ఎరెక్టెడ్/ దానిపై నిర్మాణాలు ఏ సమయమునైనా/ తరువాతనైనా సదరు తాకట్టుపెట్టిన తేది మరియు దానిపై అన్ని అదనపు మరియు అన్ని ఫిక్షర్స్& ఫర్నీచర్స్& ప్లాంట్ & మిషనరీ అటాచ్‌చేయబడిన లేదా ప్రస్తుతం మరియు భవిష్యత్‌లో నేలకు అటాచ్‌చేయబడిన పర్మనెంట్ ఫాస్టెనెడ్ మొత్తం భాగం. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నం.లు 39&40, 45అ.లు, **దక్షిణం:** ప్లాట్ నం.29, 60అ.లు. **పడమర:** 10అ.ల వెడల్పు రోడ్డు, 45అ.లు, **ఉత్తరం:** ప్లాట్ నం.26, 60అ.లు. ఈ సరిహద్దుల్లో 300చ.గ.ల ఖాళీ సైటు మాత్రమే. **ఆస్తి నం.5: ఐటెం-1:** గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్-డిస్ట్రిక్ట్, నల్లపాడు గ్రామ పంచాయతి, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధుల్లో, డి.నం.456/2, కవరింగ్ విస్తీర్ణం ఎక.0.70సెంట్లు మరియు 1152చ.గ.ల ఖాళీ సైటునకుగాను ప్లాట్ నం.8,9,10,11తో దానిపై అన్ని ప్రస్తుత నిర్మాణాలు& భవనాలు మరియు ఏదేని సమయంన/ తరువాత సదరు తాకట్టు తేదీన నిర్మాణాలు ఎరెక్ట్/ నిర్మించబడినవి మరియు అదనంగా ఉన్న అన్ని ఫిక్షర్స్& ఫర్నీచర్‌లు మరియు ప్లాంట్& మిషనరీ నేలకు అటాచ్‌చేయబడినవి. మరియు శాశ్వతంగా ప్రస్తుతం మరియు భవిష్యత్‌లో నేలకు అటాచ్‌చేయబడినవి మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు: 30అ.ల వెడల్పు రోడ్డు, 156అ.లు, దక్షిణం: జిల్లా పరిషత్ రోడ్, 70.6అ.లు, పడమర: దుగ్గింపుడి భూషి రెడ్డి, 161అ.లు, ఉత్తరం: షేక్ ఖలీల్ ల్యాండ్, 62అ.లు, ఈ సరిహద్దుల్లో 1152చ.గ.ల ఖాళీ సైటు మాత్రమే. **ఐటెం నం.2:** గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్-డిస్ట్రిక్ట్, నల్లపాడు గ్రామ పంచాయతి, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధుల్లో, డి.నం.456/2, కవరింగ్ విస్తీర్ణం ఎక.0.70సెంట్లు మరియు 763చ.గ.ల ఖాళీ సైటునకుగాను ప్లాట్ నం.3,4,5తో దానిపై అన్ని ప్రస్తుత నిర్మాణాలు& భవనాలు మరియు ఏదేని సమయంన/ తరువాత సదరు తాకట్టు తేదీన నిర్మాణాలు ఎరెక్ట్/ నిర్మించబడినవి మరియు అదనంగా ఉన్న అన్ని ఫిక్షర్స్& ఫర్నీచర్‌లు మరియు ప్లాంట్& మిషనరీ నేలకు అటాచ్‌చేయబడినవి. మరియు శాశ్వతంగా ప్రస్తుతం మరియు భవిష్యత్‌లో నేలకు అటాచ్‌చేయబడినవి మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు: జిల్లా పరిషత్ రోడ్డు, 65అ.లు, దక్షిణం: జిల్లా పరిషత్ రోడ్, 100అ.లు, పడమర: 30అ.ల వెడల్పు రోడ్డు లిస్టెడ్ బై వెండర్, 72అ.లు, ఉత్తరం: వెండర్‌చేత తమ్మినేని పర్వతమ్మకు విక్రయించిన సైటు ప్లాటు నం.6, కొంత విస్తీర్ణం, మరియు వెండర్‌కు చెందిన ప్లాట్ నం.2 కొంత విస్తీర్ణం అది 117అ.లు. ఈ సరిహద్దుల్లో 763చ.గ.ల ఖాళీ సైటు మాత్రమే.
Loan Account No. Cash Credit 4512827247 Loan Account No. 7747CL0100000002 CRN No. 34513733. 1. మెసర్స్ శ్రీ ప్రకాష్ ట్రేడర్స్, ప్రతినిధియైన దీని పార్టనర్ శ్రీమతి కె. హైమావతి, డోర్ నం.11-4-10, 5వ లైన్, రాజాస్ గార్డెన్, గుంటూరు-522001 (రుణగ్రహీత) 2. శ్రీమతి కె. హైమావతి భర్త శ్రీ కె. శ్రీనివాస రావు, నివాసం: 10-2-5, 2వ లైన్, సాంబశివపేట్, గుంటూరు-522001 (హామీదారు/చట్టబద్ద వారసులు). 3. శ్రీ జి. శ్రీనివాస రావు, తండ్రి శ్రీ కోటేశ్వర రావు, డోర్ నం.16-12-18, శ్రీసాయి రాఘవ నిలయం. ఆంజనేయస్వామి టెంపుల్ స్ట్రీట్, పాత గుంటూరు, గుంటూరు-522001. (సహ-రుణగ్రహీత/హామీదారు), 4. శ్రీ కె. శ్రీనివాస రావు, మరణించినప్పటి నుండి ప్రతినిధియైన వారి చట్టబద్ద వారసులు, తండ్రి శ్రీ కీ॥శే॥ వెంకట సీతా రామ రావు రావు, నివాసం: 10-2-5, 2వ లైన్, సాంబశివపేట్, గుంటూరు-522001 (హామీదారు/ చట్టబద్ద వారసులు), 5. శ్రీ క్రొవ్విడి వెంకట సత్య జయరామ యసస్వి, తండ్రి శ్రీ కె. శ్రీనివాస రావు, నివాసం: 10-2-5, 2వ లైన్, సాంబశివపేట్, గుంటూరు-522001 (హామీదారు/చట్టబద్ద వారసులు), 6. శ్రీమతి క్రొవ్విడి సత్య రత్న తేజశ్వి, తండ్రి శ్రీ కె. శ్రీనివాస రావు, నివాసం: 10-2-5, 2వ లైన్, సాంబశివపేట్, గుంటూరు-522001 (హామీదారు/ చట్టబద్ద వారసులు)	డిమాండ్ నోటీసు తేది: 18 ఏప్రిల్ 2023; ఎన్‌పిఏ తేది: 29 జూన్ 2022, పూర్తి బకాయి మొత్తాలు: లోన్ నం.1 కొరకు 03.04.2023 నాటికి రూ.1,44,06,649.52 పై.లు (రూపాయలు ఒక కోటి నలభై నాలుగు లక్షల ఆరు వేల ఆరు వందల నలభై తొమ్మిది మరియు యాభై రెండు పైసలు మాత్రమే) & రుణం 2 కొరకు 03.04.2023 నాటికి రూ.71,64,874.08పై.లు (రూపాయలు డెబ్బై ఒక లక్షల అరవై నాలుగు వేల ఎనిమిది వందల డెబ్బై నాలుగు మరియు ఎనిమిది పైసలు మాత్రమే) రుణం1&2 కొరకు 03.04.2023 నాటికి ఏదైతే సరాసరిగా రూ.2,15,71,523.60 పై.లు (రూపాయలు రెండు కోట్ల పదిహేను లక్షల డెబ్బై ఒక వేల ఐదు వందల ఇరువై మూడు మరియు అరవై పైసలు మాత్రమే)	

తేది: 22.04.2023, ప్రదేశం: గుంటూరు

సం/- అధీకృత అధికారి, కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ తరపున

ఉపాధ్యాయుల సస్పెన్షన్ తగదు

- టిఎన్‌యుఎస్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

చిన్న, చిన్న కారణాలతో అధికారులను, ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడం తగదని తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం అభ్యంతరం వ్యక్తం చేసింది. లోపాల నివారణకు సస్పెండ్ చేయడం పరిష్కారం కాదని ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మన్నం శ్రీనివాస్, శ్రీరామశెట్టి వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు బోధన కంటే బోధనేతర పనులు ఎక్కువయ్యాయని తెలిపారు. నాడు - నేడు పనులు కాలేదని, బూట్లు, యూనిఫాం వేసుకోలేదని వంటి కారణాలతో సస్పెండ్ చేస్తున్నారని పేర్కొన్నారు. వీటివల్ల ఉపాధ్యాయులు భయాందోళనకు గురవుతున్నారన్నారు. ఉపాధ్యాయులపై బోధనేతర పనులు తగ్గేలా చూడాలని డిమాండ్ చేశారు.

మహాయజ్ఞం విజయవంతానికి 14 సమన్వయ కమిటీలు

- డిప్యూటీ సిఎం కె సత్యనారాయణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మే 12 నుంచి 17 వరకు విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో అష్టోత్తర శత కుండాత్మక శ్రీలక్ష్మి మహాయజ్ఞం నిర్వహించనున్నట్లు డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ తెలిపారు. సచివాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మహాయజ్ఞం విజయవంతం చేసేందుకు వివిధ శాఖల అధికారులతో 14 సమన్వయ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. యజ్ఞంలో కంచికామకోటి, పుష్పగిరి, శృంగేరి, చినజీయర్‌స్వామితోపాటు పలువురు పీఠాధిపతులు పాల్గొంటారని తెలిపారు. వీరితోపాటు చాగంటి కోటేశ్వరరావు, సామవేదం షణ్ముఖశర్మ, ప్రవచన కర్తలు కూడా పాల్గొంటారన్నారు. మొదటిరోజు విజయవాడ శ్రీదుర్గామల్లేశ్వరస్వామి దివ్యకళ్యాణం, రెండోరోజు అన్నవరం వీరవెంకట సత్యనారాయణస్వామి, మూడోరోజు శ్రీశైలం భ్రమరాంభ మల్లికార్జునస్వామి కళ్యాణం, నాలుగోరోజు ద్వారకా తిరుమల వెంకటేశ్వరస్వామి, ఐదోరోజు సింహాచలం వరాహలక్ష్మీ నరసింహస్వామి దివ్య కళ్యాణాలు ఉంటాయని తెలిపారు.

నోటీస్

మహారాజశ్రీ 1వ అదనపు జిల్లా జడ్జి వారి న్యాయస్థానము, ప్రకాశం జిల్లా, ఒంగోలు,

ఇ.పి.నెం.11/2013

ఇన్

ఒ.యస్.నెం.61/2011

తొండపు సాంబశివరావు(డైడ్ ఆన్ 15-08-2020) మరియు ఇతరులు ఇస్సపాలెం, నరసరావుపేట, ...డి.హెచ్.ఆర్స్.

వర్సెస్

1.బల్లిపల్లి ఆంజనేయులు (ఒరిజినల్ జె.డి.ఆర్. డైడ్ ఆన్ 02-10-2014)
2.బల్లిపల్లి సుశీల భర్త లేటు అంజనేయులు...
3.బల్లిపల్లి నాగార్జున తండ్రి లేటు ఆంజనేయులు. జె.డి.ఆర్.2,3 వారలు నివాసము ఇందిరా గాంధీ పథం, శిక్షణాకేంద్రం 2వ ఫ్లోరు, వై.ఎస్.ఆర్ రెడ్డి నగర్,కర్నూలు రోడ్డు, పొదిలి, ప్రకాశం జిల్లా.
4.బల్లిపల్లి అపర్ణ భర్త కందుకూరి కోటేశ్వరరావు, (తండ్రి లేటు ఆంజనేయులు),డి. నెం. 26-15, 329/1, వనంతోపు, క్రిష్ణదేవరాయనగర్, 2వ లైను చివర, నెల్లూరు, యస్.పి.యస్.ఆర్. నెల్లూరు జిల్లా, ... జె.డి.ఆర్స్.

వేలం ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయుట ఏమనగా పై డిక్రీదారుడు (డి.హెచ్.ఆర్.) తమ డిక్రీ బాకీ అమలుకొరకు దాఖలైన ఇ.పి.(ప్రొసీడింగ్స్) నందు గౌరవనీయులైన కోర్టువారు ఈ దిగువ షెడ్యూలు స్థిరాస్థిని బహిరంగ వేలం ద్వారా ప్రోక్లమేషన్ అండ్ సేల్ తేదీని 10-05-2023 న పై కోర్టు వారి ఆవరణలో కోర్టువారు విధించెడి షరతులు మరియు ఉత్తర్వుల ప్రకారం వేలం జరగగలదని ఈ ప్రకటన ద్వారా తెలియ జేయుచున్నందున, ఆసక్తి గల పాటదారులు పాల్గొన వలసినదిగా తెలియజేయ డమైనది.

వేలం తేది. 10-05-2023.
కోర్టు అమీనా వాల్యూ రూ.14,00,000/-
డి. హెచ్.ఆర్. వాల్యూ : రూ.20,00,000/-
రిజిస్ట్రేషన్ వాల్యూ రూ.20,00,000/-

ప్రకాశం జిల్లా, చీరాల సబ్ రిజిస్ట్రేషన్- చీరాల టౌను - ఆర్.సి.సి. రూఫ్డ్ ప్లాట్ డి.నెం. 22-6-8, టి.ఎస్.నెం.478/3, విస్తీర్ణం 45 చదరపు గజాలు, బిల్ట్ ఏరియా 1000 చదరపు గజాలు, ప్లాట్ నెం. 201, సుప్రియ అపార్ట్ మెంట్స్ -రాజేంద్ర థియేటర్ రోడ్డు ఉడ్ నగర్- సర్వేనెంబరు 277/6లలో - ప్లాట్ కు హద్దులు
తూర్పు: కరణం మాధవి ప్లాట్ నెం.202,
దక్షిణం: ఓపెన్ స్పేస్,
పడమర : ఓపెన్ స్పేస్,
ఉత్తరం : ప్లాట్ నెం.204, సుప్రియ అపార్ట్ మెంట్స్ గల అన్ని ఫిట్టింగ్స్ వగైరా రైట్స్ తో సహా

ఇట్లు
N.S.చక్రవర్తి.
అడ్వకేట్ ఫర్ డి.హెచ్.ఆర్స్
ఒంగోలు,ప్రకాశం జిల్లా
Cell . 9440337776

రిజిస్ట్రేషన్ సేవలు ఇక సులభతరం

- స్టాంపింగ్ సేవలను వర్చువల్‌గా ప్రారంభించిన సిఎం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రిజిస్ట్రేషన్ శాఖలో ఇ-స్టాంపింగ్ సేవలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శుక్రవారం ప్రారంభించారు. ఇ-సేవలు అందుబాటులోకి రావడంతో ప్రజలే నేరుగా స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు చెల్లించే ఇ-స్టాంపింగ్ విధానంలో దస్తావేజులు తయారుచేసుకుని సులభతరంగా రిజిస్ట్రేషన్ చేసుకునే విధానం ఆవిష్కరణైంది. www.shcile-stamp.com వెబ్‌సైట్‌లో ఇ-స్టాంపింగ్ మొబైల్ యాప్ ద్వారా ఇ-స్టాంపులు ఆన్‌లైన్‌లో ధ్రువీకరించుకునే అవకాశం ఉంటుంది. నగదు, చెక్కు, ఆన్‌లైన్ ద్వారా సులభంగా చెల్లింపులు చేసుకునే అవకాశం కలుగుతుంది. ఎస్‌బిఐ, ఆప్కాబ్, యూనియన్ బ్యాంకులకు చెందిన ఎంపిక చేసిన బ్రాంచ్‌లు, సిఎస్‌సి కేంద్రాలు, స్టాంప్ అమ్మకం దారులు, స్టాక్ హోల్డింగ్ బ్రాంచ్‌లు కలిపి మొత్తం 1400కు పైగా కేంద్రాల వద్ద ఈ సదుపాయం అందుబాటులోకి రానుంది. మరో వెయ్యి కేంద్రాల వద్ద త్వరలో ఇ-సేవలు అందుబాటులోకి రానున్నాయి. రాష్ట్రంలో క్రయ విక్రయాలు నిర్వహించే పౌరులందరూ 1400కు పైగా ఎంపిక చేసిన కేంద్రాల వద్ద ఇ-స్టాంపింగ్ ద్వారా స్టాంప్ పేపర్లు కొనుగోలు చేసి సులభంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, యూజర్ ఛార్జీలను చెల్లించే అవకాశం కలుగుతుంది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిఎంలు నారాయణస్వామి, కొట్టు సత్యనారాయణ, బూడి ముత్యాలనాయుడు, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ధర్మాన ప్రసాదరావు, ఐటి సలహాదారు శేషిరెడ్డి, రెవెన్యూశాఖ స్పెషల్ సిఎస్ రజత్‌భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

ఇ-స్టాంపింగ్ సేవలను ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

అయ్యన్నపాత్రుడు బినామీలపై చర్యలు

- ఎపిఎమ్‌డిసి ఎమ్‌డి వెంకటరెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

2014-19 మధ్య కాలంలో మంత్రిగా పనిచేసిన అయ్యన్నపాత్రుడు బినామీలు పి దేముడు, ఎస్ భవాని, కె లోవరాజు లేటరైట్ మైనింగ్‌లో అక్రమాలకు పాల్పడ్డారని ఎపిఎమ్‌డిసి విసి అండ్ ఎమ్‌డి విజి వెంకటరెడ్డి తెలిపారు. అక్రమాలకు పాల్పడిన వారందరికీ గనులశాఖ డిమాండ్ నోట్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. విజయవాడలోని ఎపిఎమ్‌డిసి కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. చిత్తూరు జిల్లాలో 2014-19 వరకు అక్రమ మైనింగ్‌పై కేవలం 38 కేసులు నమోదు చేయగా, 2019-23 వరకు విస్తృతంగా తనిఖీలు నిర్వహించి 96 కేసులు నమోదు చేశామన్నారు. చిత్తూరు జిల్లా కుప్పం అటవీ భూములు, ద్రవిడ యూనివర్సిటీ భూముల్లో అక్రమ మైనింగ్‌ను పూర్తిస్థాయిలో గనులశాఖ నియంత్రించిందన్నారు. 2109 సెప్టెంబరు నుంచి ఇప్పటి వరకు ఈ ప్రాంతంలో గనులశాఖ నిర్వహించిన తనిఖీల్లో దాదాపు 4,787 క్యూబిక్ మీటర్ల పరిమాణం గల 555 గ్రానైట్ బ్లాక్‌లను సీజ్ చేసినట్లు వెల్లడించారు. క్వారీయింగ్ యంత్రాలు, ఇతర వాహనాలను సీజ్ చేసి రెవెన్యూ అధికారులకు అప్పగించామన్నారు. అక్రమ క్వారీయింగ్‌కు సంబంధించి సీజ్ చేసిన వాటి విలువే దాదాపు రూ.5 కోట్ల వరకు ఉంటుందన్నారు. మైనింగ్ రంగంలో వైఎస్ జగన్ ప్రభుత్వం సంస్కరణలు తీసుకొచ్చిందన్నారు. 2018-19లో వార్షిక మైనింగ్ ఆదాయం రూ.1,950 కోట్లు ఉండగా, 2022-23 వార్షిక మైనింగ్ ఆదాయం రూ.4,756 కోట్లు అని తెలిపారు. మైనింగ్‌పై ఉక్కుపాదం మోపేందుకు 13 జిల్లాల్లో విజిలెన్స్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేశామన్నారు. అక్రమ మైనింగ్ రవాణాను అరికట్టేందుకు టోల్ ఫ్రీ నెంబరు 1800-5994599ను ఏర్పాటు చేసినట్లు వెంకటరెడ్డి తెలిపారు.

'సంక్షేమం'లో జగన్‌కు సాటిలేరు : మంత్రి మేరుగ నాగార్జున

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రజలకు సంక్షేమ పథకాల అమలులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఎవరూ సాటిరారని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున పేర్కొన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ నాలుగేళ్లలో రాష్ట్రంలోని పేద ప్రజల ఖాతాల్లోకి రూ.2.08 లక్షల కోట్లను నేరుగా జమచేశారని తెలిపారు. వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హులైన పేదలందరికీ పథకాలు అందుతున్నాయని చెప్పారు. వీటిని చూడలేక చంద్రబాబు, లోకేష్ దుష్ప్రచారం మొదలుపెట్టారని అన్నారు. అధికారంలో వున్నప్పుడు అన్ని తరగతుల వారినీ మోసం చేసిన చరిత్ర చంద్రబాబుదని అన్నారు.

మానవాళికి హితాన్ని బోధించే పండగే రంజాన్

- గవర్నరు, సిఎం శుభాకాంక్షలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మానవాళికి హితాన్ని బోధించే రంజాన్ పండగ సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వమానవ సమానత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక అని గవర్నరు జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం వేర్వేరుగా ప్రకటనలు విడుదల చేశారు. కఠోర ఉపవాస దీక్షలతో క్రమశిక్షణ, ధాన ధర్మాలతో దాతృత్వం, సామూహిక ప్రార్థనలతో ధార్మిక చింతన, ఐకమత్యం ఈ పండగ మానవాళికి ఇచ్చే సందేశమని పేర్కొన్నారు.

'పది' మూల్యాంకన కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించండి

- ఉపాధ్యాయుల మృతిపట్ల మంత్రి బొత్స విచారం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పదో తరగతి మూల్యాంకనం కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలని అధికారులను విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఆదేశించారు. రాష్ట్రంలో వేర్వేరు ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తూ ఆకస్మికంగా మృతిచెందిన ముగ్గురు ఉపాధ్యాయుల పట్ల ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు. ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో మూల్యాంకనం కేంద్రాల్లోనూ, ఇతర విద్యాశాఖకు చెందిన అన్ని కార్యాలయాల్లో మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు కూడా వ్యక్తిగతంగా ఆరోగ్య విషయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

దీక్షల్లో పాల్గొన్న స్టీల్‌ప్లాంట్ బ్లాస్ట్ ఫర్నేస్ విభాగం కార్మికులు

'ఉక్కు'పై కేంద్రం కుట్రలు సాగనివ్వం

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటుపరం చేసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేస్తోన్న కుట్రలను పోరాటాలతో తిప్పికొడతామని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నేతలు హెచ్చరించారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో తలపెట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారానికి 799వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో స్టీల్‌ప్లాంట్ బ్లాస్ట్ ఫర్నేష్ విభాగం కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి పోరాట కమిటీ ఛైర్మన్ డి ఆదినారాయణ, నాయకులు జె రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కును పూర్తి ఉత్పత్తి సామర్థ్యంతో నడిపించాలేగానీ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఉద్యమిస్తోందన్న ఉక్రోషంతో ప్లాంట్‌లో ఉత్పత్తి తగ్గించడం దారుణమన్నారు. ఇఒఐ పేరిట దొడ్డిదారిన ప్రయివేటీకరణకు ప్రయత్నిస్తే సహించేది లేదని హెచ్చరించారు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో రూ. 950 కోట్ల నికర లాభంతో ప్లాంట్ రూ.28 వేల కోట్ల పైచిలుకు టర్నోవర్ సాధించిందని, 2022-23 నాటికి నష్టాల్లోకి వెళ్లిందని తెలిపారు. మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌లలో ఒక దానిని మూసివేసి ఉత్పత్తి తగ్గించడం వల్లే ప్లాంట్‌కు నష్టాలు వచ్చాయన్నారు. కష్టకాలంలో ప్లాంట్‌కు ఆర్థిక వనరులు సమకూర్చడం మానేసి ఆర్థిక ఇబ్బందుల సాకుతో అమ్మాలని చూడటం దుర్మార్గమని తెలిపారు. దీక్షల్లో సిహెచ్ సాయిరామ్, నాయనబాబు, మంత్రి రవికిరణ్, నల్ల రవి, రొంగలి వెంకటరావు, విజయ్ కుమార్, మహేష్, డి శ్రీనివాస్, మూర్తి పాల్గొన్నారు.

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL
Gr. & 1st Floor, Door No. 31-31-21, Sri Narayana Bhavan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020

O.A. No. 856 of 2020

BETWEEN:
Union Bank of India, Enikepadu Branch, Vijayawada, Rep. by its Chief Manager ... Applicant
AND :
Mr. Dhanekula Rama Kaleswara Rao and Another ... Defendants

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED

To
D -1 : Mr. Dhanekula Rama Kaleswara Rao, S/o. Koteswara Rao, R/o. D.No. 74-21-10, Sri Kasturi Towers, Entire First Floor, Deepthi High School Road, Patamata, Vijayawada, Krishna District - 520010
D -2 : Mrs. Dhanekula Indira Priyadarshini, W/o. Dhanekula Rama Kaleswara Rao, S/o. Koteswara Rao, R/o. D.No. 74-21-10, Sri Kasturi Towers, Entire First Floor, Deepthi High School Road, Patamata, Vijayawada, Krishna District - 520010

1) Whereas the applicant has instituted an application under section 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you (Defendants 1 to 4) for the recovery of sum of mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 a.m, or at such time immediately thereafter according to the convenience of Tribunal **on 14-08-2023** to answer the claim.
2. You are directed to collect the annexure on your appearance before the Tribunal.
3. If you intend to file any documents, you may file the same with a list along with the written statement.
4. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader / Advocate duly instructed.
5. Take notice that in default of your appearance on the day mentioned herein before, the proceedings will be heard and determined in your absence.

Given under my hand and seal of the Tribunal on this the day of 17 th April, 2023 at Visakhapatnam.

Signature of the Officer Authorised
Debts Recovery Tribunal
Visakhapatnam

కనుమరుగవుతోన్న చెరకు సాగు

- నాడు 30 వేల ఎకరాల్లో సాగు
- 10 వేలకు పడిపోయిన సాగు విస్తీర్ణం
- గిట్టుబాటు ధరల్లేక విలవిల
- భారంగా మారిన పెట్టుబడులు
- ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి-పెద్దమండ్యం (అన్నమయ్య జిల్లా)

అన్నమయ్య జిల్లాలో చెరకు సాగు చితికిపోయింది. ఒకప్పుడు జిల్లాలో 'మూడు పువ్వులు.. ఆరు కాయలుగా' వెలుగొందిన చెరకు సాగు ప్రస్తుతం కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడింది. ఎంతో కష్టపడి పండించిన పంటకు సరైన ధర లేక చెరకు రైతులు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు. ఒకప్పుడు జిల్లాలో 30 వేల ఎకరాల నుంచి 40 వేల ఎకరాల్లో చెరుకు పంటను రైతులు సాగు చేస్తుండేవారు.

గిట్టుబాటు లేక తగ్గిన సాగు..

చెరకు పంట సాగు చేసిన రైతులకు సరైన గిట్టుబాటు ధరలు లేకపోవడంతో భారీగా సాగు విస్తీర్ణం తగ్గిపోయింది. అరకొర సాగైన పంటను కూడా వివిధ రూపాల్లో రైతులు కష్టపడుతూ విక్రయించుకుంటున్నారు. కొద్ది మంది రైతులు మాత్రమే ఫ్యాక్టరీలకు తరలిస్తారు. మరి కొంత మంది రైతులు గానుగ ఆడిస్తున్నారు. చాలా మంది రైతులు ఖర్చులకు బయపడి సంతల్లో వ్యాపారం కోసం సాగు చేస్తున్నారు. దుక్కి దున్నేటప్పుడు నుండి పంట పండించే దాకా డబ్బులు రాకపోవడంతో రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదురు కొంటున్నారు. ఫ్యాక్టరీ యాజమాన్యం నగదు చెల్లించినప్పుడు తీసుకుంటూ అంతవరకు పంట సాగుకు చేసిన అప్పులకు వడ్డీలు కట్టుకుంటున్నారు.

ఇబ్బందిగా బారిన ఆంక్షలు

నల్లబెల్లంపై ఆంక్షలు లేని సమయంలో విరివిగా బెల్లం తయారీ చేస్తూ రైతులు బెల్లం అమ్ముకుంటు లాభాలు గడించేవారు. ప్రస్తుతం బెల్లం తయారీ కేంద్రాలు ఎక్కువుగా లేవు. కూలీల ఖర్చు, ప్రమాదాలు వీటిలో దృష్టిలో పెట్టుకొని రైతులు బెల్లం తయారీని నిలిపి వేశారు. పల్లెల్లో రైతులు అక్కడక్కడ కొంత మంది రైతులు మాత్రమే బెల్లం తయారు చేస్తున్నారు. ఈ బెల్లం తయారీలో కూడా నష్టాలు అధికం అవుతున్నాయని రైతులు వాపోతున్నారు.

భారంగా మారిన పెట్టుబడులు

బెల్లం తయారీకి ఖర్చులు అధికం కావడంలో గిట్టుబాటు ధరలు లేక రైతులు విలవిల్లాడిపోతున్నారు. కిలో బెల్లం తయారీకి దాదాపు40-50 వరకు ఖర్చు అవుతోంది. చెరకు సాగు మొదలు పెట్టినప్పుడు దుక్కి దున్నేటప్పుడు గంటకు రూ.వెయి నుంచి రూ. 1200 ఖర్చు అవుతుంది. ట్రాక్టర్ ఖర్చులకు 10 వేలుకు పైగా అవుతుంది. చెరకు సాగు మద్యలో యూరియా, కూలి ఖర్చులకు ఎకరాకు రూ.లక్ష వరకు ఖర్చు అవుతోంది. ఒక కూలి ఖర్చు సుమారు రూ.వెయ్యి ఇవ్వాల్సి ఉంది. లేకపోతే కూలీలు దొరకడం కష్టంగా మారింది.

సంస్కృతిని వీడలేక...

పాత సంస్కృతిని వీడలేక నష్టమూనా చెరకు గానుగ మంచిదని బావిస్తున్నారు. చిన్న, సన్నకారు రైతు లు ఖర్చులు భరించలేక కుటుంబ సభ్యులతోనే చెరకు గానుగాలు ద్వారా నల్లబెల్లం తయారు చేస్తున్నారు. వ్యాపారులు తక్కువ రేటు ఉన్నప్పుడే రైతుల నుండి నల్లబెల్లం కొనుగోలు చేస్తున్నారు. రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. చెరకు రైతులు అభివృద్ధి చెందాలంటే చెరకు పంటకు సైతం ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తే మంచిదని పలువురు రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కనీసం చెరకు పంటలలో వ్యవసాయ అధికారులు సరైన సూచనలు, సలహాలు ఇవ్వకపోవడంతో పంట దిగిబడి తక్కువ వస్తుందని రైతులు వెల్లడిస్తున్నారు. వ్యవసాయ అధికారులు చెరకును కొనుగోలు చేసి రైతులు గిట్టుబాటు ధర కల్పించాలని పలువురు కోరుతున్నారు.

నల్లబెల్లం తయారీపై ఆంక్షలు ఎత్తివేయాలి

ప్రభుత్వం గతంలో నల్లబెల్లం తయారీపై ఆంక్షలు విధించింది. ఈ ఆంక్షలు ఎత్తివేయాలి. బెల్లంకు ప్రభుత్వం గిట్టుబాట ధర కల్పించి కొనుగోలు చేయాలి. చెరకు పంట పండించేందుకు రుణాలు మంజూరు చేయాలి.

తుమ్మల మహేశ్వర, రైతు, పెద్దమండ్యం

చెరకు రైతుకు ప్రోత్సహమేదీ?

చెరకు రైతుకు ప్రభుత్వ ప్రోత్సాహం దారుణంగా వుంది. కనీసం అధికారులు సలహాలు, సూచనలు కూడా ఇవ్వడం లేదు. మా పొలాలల్లో చెరకు తప్ప వేరే పంట సరిగ్గా పండదు. గత్యంతరం లేక చెరకును పండిస్తున్నాం. గిట్టుబాటు ధర లేక తల్లడిల్లుతున్నాం. అధికారులు చెరకు రైతులకు ప్రోత్సాహం అందించాలి.

నారా గంగాధర్, రైతు, పెద్దమండ్యం.

చక్కెర ఫ్యాక్టరీలకు తరలిస్తే గిట్టుబాటు ధర

రైతులు పండించిన చెరకును చక్కెర పరిశ్రమలకు తరలిస్తే గిట్టుబాటు ధర వచ్చే అవకాశం ఉంది. మండలంలోని వెలిగల్లు, కలిచర్ల, పెద్దమండ్యం పంచాయతీల్లో చెరకు సాగు చేశారు. దగ్గర్లో ఫ్యాక్టరీలు లేకపోవడంతో ఇబ్బందిగా మారింది. సంతలల్లో అమ్ముకోవటం, గానుగ ఆడుకోవటం వలన బెల్లం అమ్ముకోచ్చు. జ్యూస్ బండ్లకు అమ్మితే కొంత మేరకు నష్టాలు రాకుండా చూసుకోవచ్చు.

సురేష్ కుమార్‌నాయక్, ఎఒ, పెద్దమండ్యం.

వయోవృద్ధులకు ఇంటి వద్దే సర్వీస్

షావోమి వెల్లడి

న్యూఢిల్లీ : స్మార్ట్‌ఫోన్, స్మార్ట్ టివి బ్రాండ్ షావోమి తమ ఉత్పత్తులకు సంబంధించి వయోవృద్ధులకు ఇంటి వద్దనే సర్వీసు మద్దతును అందించనున్నట్లు తెలిపింది. వారి కోసం ప్రత్యేకమైన ఎట్-హోమ్ ఫోన్ సపోర్ట్ సేవలను ప్రవేశపెట్టినట్లు పేర్కొంది. వినియోగదారులు 1800 103 6286 నెంబర్‌కు ఫోన్ చేయడం లేదా 8861826286 వాట్సాప్ ద్వారా తమను సంప్రదించవచ్చని పేర్కొంది. తమ సమీప సర్వీస్ సెంటర్‌కు 20 కిలోమీటర్ల లోపున నివసిస్తున్న సీనియర్ సిటిజన్లకు మాత్రమే ఈ అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించింది. తొలుత హైదరాబాద్ సహా 15 నగరాల్లో ఈ సేవలను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపింది.

27 నుంచి పంబ్లింగ్ ఎగ్జిబిషన్

ఐపిఎ

బెంగళూరు : ఇండియన్ ప్లంబింగ్ అసోసియేషన్ (ఐపిఎ) ఏప్రిల్ 27 నుంచి 29వ తేది వరకు బెంగళూరులో అతిపెద్ద నీరు, పారిశుద్ధ్యం, ప్లంబింగ్‌కు సంబంధించి ప్లంబెక్స్ ఇండియా 2023 ప్రదర్శనను నిర్వహించనున్నట్లు తెలిపింది. ఇక్కడ నీరు, పారిశుద్ధ్య, ప్లంబింగ్ ఉత్పత్తులలో తాజా ఆవిష్కరణలు, వినూత్నమైన పరిష్కారాలు, ఆ రంగం ఉత్పత్తులను ప్రదర్శించనున్నట్లు పేర్కొంది. దాదాపు 10వేల మంది వ్యాపార, వాణిజ్య సందర్శకులు హాజరు కావొచ్చని ఐపిఎ తెలిపింది.

టైడ్‌లోకి 50వేల ఎస్‌ఎంఇలు

హైదరాబాద్ : భారత్‌లో 2022 డిసెంబర్‌లో కార్యకలాపాలు ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటి వరకు 50వేలకు పైగా ఎస్‌ఎంఇలను తమ బోర్డుపై చేర్చుకున్నట్లు ఆర్థిక సేవల వేదిక టైడ్ తెలిపింది. 2024 ముగింపు నాటికి 10 లక్షల యూనిట్లకు చేరాలని లక్ష్యంగా చేసుకున్నామని టైడ్ ఇండియా సిఇఒ గుర్జోద్‌పాయ్ సింగ్ తెలిపారు. బ్రిటన్ కేంద్రంగా పని చేస్తున్న ఈ సంస్థ ప్రధానంగా ఫిన్‌టెక్ సేవలను అందిస్తుంది. వీటిలో బ్యాంక్‌ల భాగస్వామ్యంతో సేవింగ్స్, కరెంట్ ఖాతాలు, చెల్లింపుల కోసం క్యూఆర్ కోడ్, బ్యాంక్ బదిలీ, జిఎస్‌టి, క్రెడిట్ సర్వీసు తదితర సేవలున్నాయి.

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
TATA
సంప్రదించు చిరునామా: 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్సుల బిజినెస్ పార్కు, గణ్‌పత్రావ్ కదం మార్గ్, లోవర్ ప్యారెల్, ముంబయి 400013 సంప్రదించాల్సిన నెం.(022) 61827414, (002) 61827375.

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(సెక్యూరిటీ ఇంటెరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

ఏదైతే, క్రింది సంతకందారు ది **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క ఆధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని,దిగువ చూపినట్లుగా తేదీన డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీతలను సదరు నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. రుణగ్రహీత, మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరురూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనంలోకి తీసుకున్నారు. ప్రత్యేకించి రుణగ్రహీత, మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారికి దిగువ పేర్కొన్న మొత్తాలను మరియు డిమాండ్ నోటీసు తేది నుండి దానిపై వడ్డీ మరియు ఫైనల్ వడ్డీ, చార్జీలు, ఖర్చులు మొ॥వాటిని చెల్లించుటకులోబడి ఉంటుంది. సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్(8) యొక్క నియమాలపై రుణగ్రహీత శ్రద్ధ వహించవలసిందిగా కోరబడుచున్నది.

రుణ ఖాతా సంఖ్య	బాధ్యులు/చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధుల పేరు	మొత్తం & డిమాండ్ నోటీసు తేది	స్వాధీనతా తేది
10556840	శ్రీ. బండి శ్రీనివాస్ (రుణగ్రహీత) శ్రీమతి. బండి సాయిలక్ష్మి (సహ-రుణగ్రహీత)	07.12.2022 నాటికి మొత్తం రూ॥9,41,379/- (తొమ్మిది లక్షల నలభై ఒక వేల మూడు వందల డెభై తొమ్మిది రూపాయలు మాత్రమే)	20 ఏప్రిల్, 2023

స్థిరాస్తి యొక్క వివరణ: నందిగామ ఎస్ఆర్‌ఓ, చందర్లపాడు మండలం, ముప్పల గ్రామ పంచాయతీ ఏరియా, ముప్పల గ్రామం లో ఉన్న మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ విస్తీర్ణం 150 చ.గ.లు. ఆర్.ఎస్.నం.225/4, 225/5, ఎపిసిఆర్‌డిఎ ఎల్.పి.నం.28/2016, ప్లాట్ నం.27, శ్రీ. బండి శ్రీనివాస్ పేరు మీద ఉన్న వైడ్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.1991/2019 మరియు క్రింది విధమైన హద్దులు: తూర్పు: 40-00 అడుగుల వెడల్పు రోడ్డు 30-0 అడుగులు., దక్షిణం: ప్లాట్ నం.26 యొక్క సరిహద్దు 45-0 అడుగులు., పడమర: ఇతరుల స్థలం 30-0 అడుగులు., ఉత్తరం: ప్లాట్ నం.26 యొక్క సరిహద్దు 45-0 అడుగులు. ఈ సరిహద్దుల పరిధిలో 150-0 చ.గ.లు. లేదా 125-419 చ.మీ.లు. ఓపెన్ స్థలం తో అన్నీ సౌలభ్య హక్కులు.

తేది: 21 ఏప్రిల్, 2023
ప్రదేశం: విజయవాడ

సం/- ఆధీకృత అధికారి
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

రిలయన్స్‌కు రూ.19,299 కోట్ల లాభాలు

ముంబయి : గడిచిన ఆర్థిక సంవత్సరం 2022-23 మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో రిలయన్స్ ఇండస్ట్రీస్ నికర లాభాలు 19.1 శాతం పెరిగి రూ.19,299 కోట్లకు చేరాయి. ఇదే సమయంలో కంపెనీ రెవెన్యూ 2.1 శాతం పెరిగి రూ.2.16 లక్షల కోట్లుగా చోటు చేసుకుంది. గడిచిన క్యూ4లో రిలయన్స్ జియో నికర లాభాలు 1.7 శాతం పెరిగి రూ.4,716 కోట్లుగా నమోదయ్యింది. గడిచిన ఆరు మాసాల్లో 2300 పైగా నగరాలకు జియో 5జి సేవలను విస్తరించినట్లు తెలిపింది.

సీటు కోసం వీధి నాటకాలు

- మంత్రి సురేష్‌పై అచ్చెన్నాయుడు ఆగ్రహం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వచ్చే ఎన్నికల్లో సీటు కోసం మంత్రి సురేష్ వీధి నాటకాలకు తెరలేపారని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాగుబోతుల్ని పోగుచేసుకుని చంద్రబాబు పర్యటనలో అలజడికి కుట్ర పన్నారని శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. యర్రగొండపాలెం మంత్రి జాగీరు కాదని పేర్కొన్నారు. ఆయన నియోజకవర్గంలో దళితులపై దాడులు జరుగుతుంటే స్పందించకుండా దళితుల గురించి మాట్లాడుతావా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు కాన్వాయ్‌పై దాడి చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. మంత్రి సురేష్‌ను గవర్నరు తక్షణమే మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మరో ప్రకటనలో డిమాండ్ చేశారు.

వివేకా హత్యకేసులో నిందితుల్ని కాపాడటానికే జగన్ తన లండన్ పర్యటన రద్దు చేసుకున్నారని టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పొలిట్‌బ్యూరో సభ్యులు బోండా ఉమామహేశ్వరరావు విమర్శించారు. ఈ నెలఖారులోపు కేసు విచారణను పూర్తిచేయాలని సుప్రీంకోర్టు ఆదేశిస్తే జగన్ లాబీయిస్టులను రంగంలోకి దించి నిందితుల్ని కాపాడుతున్నారని ఆరోపించారు. పండగ వేళ ఇమామ్, మౌజన్‌లను పస్తులుంచిన ఘనుడు జగన్ అని టిడిపి అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ విమర్శించారు.

యూనియన్ బ్యాంక్ Union Bank of India

చిలకలూరిపేట్ శాఖ
గుంటూరు ఆర్.ఓ.
(టెలి నం.లు 08647-253075)

ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ కొరకు యాక్ట్ 54 ఆఫ్ 2002 యొక్క సెక్షన్- 13(2) క్రింద నోటీసు

డిమాండ్ నోటీసు ఫ్రం,

పి. విజయ కుమారి దేవి, అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యాక్ట్ 54 ఆఫ్ 2002 క్రింద, చిలకలూరిపేట్ శాఖ.

టు, క్ర.సం.1: రుణగ్రహీత పేరు: శ్రీ శనివారపు సాంబశివ రావు యొక్క చట్టబద్ద వారసులు శ్రీమతి శనివారపు మంగ, కేరాఫ్ సంబశివ రావు, 5-304/3, ఫ్లాట్ నం.401, ఎంవి.నారాయణ పురం, చిలకలూరిపేట్ మండలం, చిలకలూరిపేట్, పల్నాడు జిల్లా, ఎ.పి.-522616. **1. శ్రీ శనివారపు హరి ప్రసాదు,** డోరు నం.2-101/3, పండరీపురం, చిలకలూరిపేట పల్నాడు జిల్లా, ఎ.పి.522616, **2. శ్రీ శనివారపు విశ్వనాథు** తండ్రి శనివారపు సాంబశివ రావు, 1-5, వేబ్రిడ్జి వెనుక రోడ్డు, అతోట, కొల్లిపార మండలం, గుంటూరు జిల్లా, ఎపి. 522306. **3. శ్రీమతి సింగరాజు వెంకట నాగలక్ష్మి,** భర్త శివశంకరు, 8-34, ఆరుటిసి కాలనీ, 5వ వార్డు, కొత్తపేట (రూరలు), ప్రకాశం జిల్లా, ఎపి -523157, **ఎనుపిఏ తేది: 19.03.2023, డిమాండు నోటీసు తేది: 21.04.2023.**

క్ర. సం.	రుణం/సదుపాయం	పరిమితులు	వ్యవధి	19.03.2023 నాటికి బకాయి
1	ఇంటి రుణం (007730100140536)	Rs 20,00,000/-	2018-2028	Rs 17,11,411/-

తాకట్టుపెట్టిన ఆస్తుల వివరాలు దిగువ విధంగా:
గుంటూరు రెవెన్యూ జిల్లా, నర్సారావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట ఉప-జిల్లా, చిలకలూరిపేట మున్సిపల్ ఏరియా, బ్లాకు నం.5, డోర్ నం.5-304 దగ్గర, పురుషోత్తపట్నం గ్రామం, డి.నం.89,90 "శ్రీ హనుమాను హైట్సు" పేరున బహుళ అంతస్తుల భవనము నిర్మించిన, అన్ని వసతులు కార్ పార్కింగ్ కార్పెట్ ఏరియా విస్తీర్ణం 1190చ.అ.లుతో 3వ అంతస్తులోని ఫ్లాటు నం.401, మరియు సరిహద్దులు: **తూర్పు:** ఉమ్మడి కారిడార్& మెట్లు, **పడమర:** ఒపెన్ టు స్కై, **ఉత్తరం:** ఫ్లాట్ నం.401& 402 మధ్య ఒపెన్ టు స్కై, **దక్షిణం:** ఒపెన్ టు స్కై.

టు, క్ర.సం.2: రుణగ్రహీత పేరు: శ్రీ శనివారపు సాంబశివ రావు యొక్క చట్టబద్ద వారసులు శ్రీమతి శనివారపు మంగ, కేరాఫ్ సంబశివ రావు, 5-304/3, ఫ్లాట్ నం.401, ఎంవి.నారాయణ పురం, చిలకలూరిపేట్ మండలం, చిలకలూరిపేట్, పల్నాడు జిల్లా, ఎ.పి.-522616. **1. శ్రీ శనివారపు హరి ప్రసాదు,** డోరు నం.2-101/3, పండరీపురం, చిలకలూరిపేట పల్నాడు జిల్లా, ఎ.పి.522616, **2. శ్రీ శనివారపు విశ్వనాథు** తండ్రి శనివారపు సాంబశివ రావు, 1-5, వేబ్రిడ్జి వెనుక రోడ్డు, అతోట, కొల్లిపార మండలం, గుంటూరు జిల్లా, ఎపి. 522306. **3. శ్రీమతి సింగరాజు వెంకట నాగలక్ష్మి,** భర్త శివశంకరు, 8-34, ఆరుటిసి కాలనీ, 5వ వార్డు, కొత్తపేట (రూరలు), ప్రకాశం జిల్లా, ఎపి -523157, **ఎనుపిఏ తేది: 19.03.2023, డిమాండు నోటీసు తేది: 21.04.2023.**

క్ర. సం.	రుణం/సదుపాయం	పరిమితులు	వ్యవధి	19.03.2023 నాటికి బకాయి
1	SOD (007731043201213)	Rs.50,00,000/-	2022-2023	Rs.56,56,929/-
2	VL (007716520000004)	Rs.14,00,000/-	2022-2029	Rs.13,86,614/-
3	UGECL(007716990000012)	Rs.5,00,000/-	2021-2024	Rs. 4,99,289/-

తాకట్టుపెట్టిన ఆస్తుల వివరాలు దిగువ విధంగా:
గుంటూరు రెవెన్యూ జిల్లా, కొల్లిపార ఉప-జిల్లా, అతోట గ్రామపంచాయతి, అతోట గ్రామం, డి.నం.333/ఎ5, బ్లాక్ నం.2, విస్తీర్ణం 220చ.గ.ల సైటు సరిహద్దులు: **తూర్పు:** శనివారపు వెంకట స్వామి ఇంటి సైటు 65'అ.లు, **పడమర:** శనివారపు పిచ్చయ్య మరియు శనివారపు రామయ్య సైటు 65'అ.లు, **ఉత్తరం:** కుండకర్ల లక్ష్మయ్య సైటు 31అ.లు, **దక్షిణం:** సర్కార్ రోడ్డు.

విషయం: ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్షన్ నోటీసు-ఈ విషయంలో మీ ద్వారా పొందిన రుణ సదుపాయాలు ఎన్‌పిఏగా వర్గీకరించబడినవి.

ఇందుమూలంగా మీకు తెలియజేయబడునది ఏమనగా, **చిలకలూరిపేట్ బ్రాంచి**తో మీ ఖాతా అనునది, పై చూపినట్లుగా మీ ఖాతాలో బకాయి మొత్తాలకు అసలు రుణం/సదుపాయం మరియు/లేదా వాయిదాలు/వడ్డీ లేదా రెండూ, మరియు/లేదా ఖాతా తిరిగి చెల్లించుటలో మీరు డిఫాల్టిచెందినందున, ఆర్‌బిఐ మార్గదర్శకాలు మించిపోయినందున, మీ ఖాతా ఎన్‌పిఏగా వర్గీకరించబడినవి మరియు మీరందరూ ఉమ్మడిగా మరియు విడివిడిగా పై పేర్కొన్న మొత్తాన్ని ఈ నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా అప్‌టు డేట్ వడ్డీతోపాటు సదరు బకాయిలను చెల్లించవలసిందిగా మిమ్ములను కోరబడుచున్నది, విఫలం చెందిన ఏదైతే, బ్యాంకు ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్ (54 ఆఫ్ 2002), అనగా పై వివరించిన బ్యాంకు యొక్క సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ క్రింద ఇవ్వబడినట్లుగా, కోర్టు ప్రవేయం లేకుండా, మొత్తాల రికవరికి ఆస్తుల హైపోతికేటెడ్/తాకట్టుపెట్టిన ఆస్తులపై దిగువ ప్రమాలలో ఏదేని ఒకటి లేదా అనేకంను వినియోగించుట జరుగుతుంది.

1. సెక్యూర్డ్ అసెట్స్ లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం మరియు రియలైజ్ రూపేనా బదిలీచేయు హక్కులతోపాటు, సెక్యూర్డ్ అసెట్స్ స్వాధీనంచేసుకోబడును;
2. సెక్యూర్డ్ అసెట్స్ లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం మరియు రియలైజ్ రూపేనా బదిలీచేయు హక్కులతోపాటు సెక్యూర్డ్ అసెట్స్ నిర్వహణ చేపట్టబడుతుంది.
3. సెక్యూర్డ్ క్రెడిటర్ ద్వారా స్వాధీనంచేసుకున్న, ఏదైతే సెక్యూర్డ్ అసెట్స్ నిర్వహణకు ఎవరైనా వ్యక్తిని (ఇందు తదుపరిగా మేనేజర్ అనబడును) ను నియమించుట జరుగుతుంది.
4. రుణగ్రహీత నుండి సెక్యూర్డ్ అసెట్స్ యొక్క ఏవేని సేకరణచేయదలచిన మరియు ఎవరి నుండైన బాకీయున్న లేదా రుణగ్రహీతలకు బకాయి వున్న, సెక్యూర్డ్ డెట్‌కు చెల్లించుటకు తగినంత నగదు కలిగియున్న వారు, ఏ సమయమునైనా వ్రాతపూర్వకంగా నోటీసు ద్వారా కోరవచ్చును.

ఈ నోటీసు స్వీకరణ తరువాత, సెక్యూర్డ్ అసెట్స్‌ను మీరు అమ్మకం, లీజు లేదా ఏదేని ఇతర విధానాలు రూపేనా బదిలీచేయలేరు. అమ్మకపు ప్రక్రియలుతో బ్యాంకు బాకీయున్న మొత్తాలుతో సంతృప్తిచెందనట్లైతే మిగతా మొత్తాల కొరకు షార్ఫసీ యాక్ట్ 54 ఆఫ్ 2002లో లేదా అవసరమైనట్లుగా ఏదేని ఇతర చట్టం క్రింద ఇవ్వబడినట్లు మీ పై చట్టబద్ధమైన చర్యలు తీసుకోబడుతాయి మీరందరు ఉమ్మడిగా మరియు విడివిడిగా అన్ని ఖర్చులు మరియు దానికి తగినట్లు చెల్లించవలెను. సెక్యూర్డ్ అసెట్స్ లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం రూపేనా బదిలీచేయుట కొరకు ప్రజల నుండి టెండరు లేదా ప్రైవేట్ ట్రీటి లేదా బహిరంగ వేలం లేదా కొటేషన్లు కొరకు, నోటీసు ప్రచురించు తేదికి ముందు ఏదేని సమయంలో బ్యాంకుచే వెచ్చించిన అన్ని ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాలతోపాటు బ్యాంకు బకాయిలను చెల్లించుట ద్వారా మీకు అందుబాటులోని విడిపించుకొను హక్కులు చట్టం యొక్క సెక్షన్ 13(8) యొక్క నియమాల క్రింద ఉంటాయని గమనించగలరు.

ఏదేని ఇతర చట్టం క్రింద అందుబాటులోగల బ్యాంకు హక్కులకు పక్షపాతంలేకుండా ఈనోటీసు తాజాగా జారీచేయబడినది.

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

డార్విన్ సిద్ధాంతాన్ని పునరుద్ధరించాలి

- ఎన్‌సిఇఈఆర్‌టి సిలబస్‌లో కొన్ని భాగాల తొలగింపుపై శాస్త్రవేత్తలు, సైన్స్ టీచర్లు, విద్యావేత్తల ఆగ్రహం
- 1,800 మంది సంతకాలతో ఎన్‌సిఈఆర్‌టి డైరెక్టర్‌కు లేఖ



ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఈ) పదో తరగతి పాఠ్యాంశాల్లోని సైన్స్ సిలబస్ నుంచి జీవ పరిణామ సిద్ధాంతాన్ని ఉపసంహరించాలని ఎన్‌సిఈఆర్‌టి తీసుకున్న నిర్ణయంపై శాస్త్రవేత్తలు, సైన్స్ టీచర్లు, విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు. సైంటిఫిక్ టెంపర్‌ను అభివృద్ధి చేసుకోవడం కోసం పరిణామ ప్రక్రియను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. దీని గురించి విద్యార్థులకు తెలియజేయకపోవడాన్ని తప్పుబట్టారు.

దేశవ్యాప్తంగా సభ్యులుగల స్వచ్ఛంద సంస్థ బ్రేక్‌త్రూ సైన్స్ సొసైటికి చెందిన ఈ శాస్త్రవేత్తలు, సైన్స్ టీచర్లు, విద్యావేత్తలు బహిరంగ లేఖను రాశారు. పాఠ్యాంశాల నుంచి జీవ పరిణామాన్ని తొలగించడానికి వ్యతిరేకంగా ఈ లేఖను రాశారు. సెకండరీ ఎడ్యుకేషన్‌లో డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పదో తరగతి సిలబస్ నుండి బయోలాజికల్ ఎవల్యూషన్ థియరీని తొలగించాలని కేంద్రం ఉన్నత పాఠశాల పాఠ్యప్రణాళిక బోర్డు తీసుకున్న నిర్ణయాన్ని విమర్శించారు. ఇది పాఠశాల సైన్స్ విద్యకు "ప్రమాదకరమైన మార్పు" అని పేర్కొన్నారు.

ఈ లేఖపై దాదాపు 1,800 మంది సైంటిస్టులు, సైన్స్ టీచర్లు, విద్యావేత్తలు సంతకాలు చేశారు. టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ (టిఐఎఫ్ఆర్), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఈఆర్), ఐఐటిలు వంటి ప్రముఖ సంస్థలకు చెందినవారు సంతకాలు చేశారు.

సంతకం చేసినవారిలో కలకత్తాలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ నుండి భౌతిక శాస్త్రవేత్త సౌమిత్రో బెనర్జీ ఉన్నారు. బెంగుళూరులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ నుండి జీవశాస్త్రవేత్త రాఘవేంద్ర గడగ్కర్, బెంగళూరు నేషనల్ సెంటర్ ఫర్ బయోలాజికల్ సైన్సెస్ డైరెక్టర్, జీవశాస్త్రవేత్త ఎల్.ఎస్ శశిధర, ముంబై హెూమీ భాభా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ నుండి ఖగోళ భౌతిక శాస్త్రవేత్త అనికేత్ సూలే, ఐఐఎస్ఈఆర్ పూణే నుండి జీవశాస్త్రవేత్త సుధా రాజమణి తదితరులు ఉన్నారు. ఎన్‌సిఇఈఆర్‌టి డైరెక్టర్‌కు ఇమెయిల్ పంపారు. సైన్స్ ప్రాథమిక ఆవిష్కరణ గురించి విద్యార్థులకు తెలియకపోతే, వారి ఆలోచనా ధోరణి కుంటుపడుతుందని తెలిపారు. పరిణామ జీవ శాస్త్రాన్ని అర్థం చేసుకోవడం, దానిపై పట్టు సంపాదించడం జీవ శాస్త్రంలోని ఉప శాఖలకు చాలా ముఖ్యమని, అంతేకాకుండా, మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి కూడా చాలా కీలకమని తెలిపారు. సమాజాలుగా, దేశాలుగా మనం ఎదుర్కొంటున్న అనేక సమస్యలతో మనం ఏ విధంగా వ్యవహరించాలనే అంశాన్ని అత్యధికంగా ప్రభావితం చేసే శాస్త్ర విభాగం పరిణామ జీవ శాస్త్రమని తెలిపారు. ఔషధాలు, వైద్య రంగం నుంచి ఎపిడమియాలజీ, ఎకాలజీ, పర్యావరణం వంటివాటి నుంచి మానసిక ఆరోగ్య శాస్త్రం వరకు అన్నింటిలోనూ ఏ విధంగా వ్యవహరించాలో నిర్ణయించుకోవడంపై అత్యధిక ప్రభావం చూపే శాస్త్ర విభాగం పరిణామ జీవ శాస్త్రమని తెలిపారు. తోటి మానవులను మనం ఏవిధంగా అర్థం చేసుకోవాలి? జీవితంలో వారి స్థానం ఏమిటి? అనే అంశాలకు కూడా దీనితో సంబంధం ఉందన్నారు. మనలో చాలా మంది బాహాటంగా తెలుసుకోకపోయినప్పటికీ, ఏదైనా మహమ్మారి ఏ విధంగా వృద్ధి చెందుతుంది? కొన్ని జీవులు ఎందుకు అంతరించిపోతున్నాయి? వంటి అనేక ఇతర ముఖ్యమైన అంశాల గురించి మనం అర్థం చేసుకోవడానికి సహజ ఎంపిక సిద్ధాంతాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

ఎన్‌సిఈఆర్‌టి ఇటీవల విడుదల చేసిన డాక్యుమెంట్ లో పదో తరగతి పాఠ్య పుస్తకాల్లో సైన్స్ సబ్జెక్టులో చాప్టర్-9ను కేవలం 'హెరెడిటీ'గా మాత్రమే ఉంచినట్లు తెలిపింది. అంతకుముందు ఈ చాప్టర్ 'హెరెడిటీ అండ్ ఇవల్యూషన్' అని ఉండేది. ఈ చాప్టర్ నుంచి తొలగించిన భాగాల్లో, చార్లెస్ రాబర్ట్ డార్విన్, ఆరిజిన్ ఆఫ్ లైఫ్ ఆన్ ఎర్త్, మాలెక్యులార్ ఫైలోజెనీ, ఇవల్యూషన్, ట్రేసింగ్ ఇవల్యూషనరీ రిలేషన్‌షిప్స్ వంటివి ఉన్నాయి.

9 స్థానల్లో ఎన్‌సిపి పోటీ

ముంబయి : కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో 9 స్థానాల్లో పోటీ చేయనున్నట్లు నేషనల్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) శుక్రవారం నాడు ప్రకటించింది. ఈ మేరకు అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. నిపాని నుంచి ఉత్తమ్ రౌసాహెబ్ పాటిల్, దేవర్ హిపర్గి నుంచి మన్సూర్ సాహెబ్ బిలాగి, బస్వన్ బాగేవాడి నుంచి జమీర్ అహ్మద్ ఇనాందార్, నఫ్తూన్ నుంచి కుల్లప్ప చవాన్, యెల్‌బుర్గ నుంచి హరి ఆర్, అలాగే రనేబెన్నూరు నుంచి మాజీ మంత్రి ఆర్ శంకర్, హగ్రి బొమ్మనహల్లి నుంచి సుగుణ కె, విరాజీ పేట్ నుంచి ఎస్‌వైఎం మసూద్ ఫౌజ్దార్, నర్సింహరాజా స్థానం నుంచి రెహనా బానోను పోటీలో నిలపనున్నట్లు ఎన్‌సిపి తెలిపింది. ఎన్‌సిపికి జాతీయ పార్టీ హోదాను ఇటీవల ఎన్నికల సంఘం రద్దు చేసిన నేపథ్యంలో ఎన్‌సిపి కర్ణాటక ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు ప్రకటించడం విశేషం.

మూడు స్థానాల్లో సిపిఎంకు జెడిఎస్ మద్దతు

బెంగళూరు : కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులకు జనతా దళ్ (సెక్యులర్) – జెడిఎస్ మద్దతు ప్రకటించింది. వామపక్ష అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ శుక్రవారం నాడు జెడిఎస్ తన శ్రేణులకు పిలుపునిచ్చింది. సిపిఎంతో పాటు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్‌పిఐ), కాంగ్రెస్ అభ్యర్థులకు మొత్తం ఏడు స్థానాల్లో జెడిఎస్ తన మద్దతు తెలియజేసింది. సిపిఎం తరుపున బాగేపల్లిలో పోటీ చేస్తున్న డాక్టర్ అనిల్ కుమార్‌కు, కల్బుర్గి రూరల్ నుంచి బరిలో ఉన్న పాండురంగ మావింకర్‌కు అలాగే కెఆర్ పురం నుంచి పోటీ చేస్తున్న నంజేగౌడకు జెడిఎస్ మద్దతు ప్రకటించింది. కాగా సివి రామన్ నగర్, విజయనగర్, మహదేవపుర నియోజకవర్గాల్లో ఆర్‌పిఐ అభ్యర్థులను బలపర్చనుంది.

కాగా నంజనగడ్ స్థానం నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్న దర్శన్ ధ్రువనారాయణకు మద్దతు తెలియజేసింది. దర్శన్ ఇటీవల మరణించిన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్రువ నారాయణ తనయుడు కావడంతో ఆయన గౌరవార్థం ఆ స్థానంలో పోటీ చేయకుండా కాంగ్రెస్‌కు మద్దతిస్తున్నట్లు జెడిఎస్ ప్రకటించింది.

మద్రాస్ ఐఐటీలో మరో విషాదం..

- బీటెక్ విద్యార్థి ఆత్మహత్య?

చెన్నై: తమిళనాడులోని మద్రాస్ ఐఐటీలో మరో విషాద ఘటన చోటు చేసుకుంది. ఈ ఏడాదిలో ఇప్పటికే ముగ్గురు విద్యార్థులు ఆత్మహత్య చేసుకోగా.. తాజాగా మరో విద్యార్థి హాస్టల్ గదిలో విగతజీవిగా పడి ఉండటం కలకలం రేపుతోంది. బీటెక్ (కెమికల్ ఇంజినీరింగ్) రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నట్టుగా భావిస్తున్న పోలీసులు.. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసినట్టు వెల్లడించారు. ఈ విద్యార్థి మహారాష్ట్రకు చెందినవాడిగా గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఒకవేళ ఇది ఆత్మహత్యగా నిర్ధారణ అయితే.. ఈ ఏడాది క్యాంపస్‌లో జరిగిన నాలుగో ఆత్మహత్య ఘటనగా ఇది నమోదు కానుందది. ఐఐటీ మద్రాస్‌లో పీహెచ్‌డీ చేస్తున్న బెంగాల్‌కు చెందిన విద్యార్థి (32) ఇటీవల తన గదిలో ఆత్మహత్య చేసుకోగా.. మార్చిలో ఏపీకి చెందిన బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థి (20) ఫిబ్రవరిలో మహారాష్ట్రకు చెందిన ఓ రీసెర్చి స్కాలర్ బలవన్మరణానికి పాల్పడిన ఘటనలు కలకలం రేపిన విషయం తెలిసిందే.

క్షేమంగా భారతీయులను తరలించండి

సుడాన్ పరిస్థితిపై మోడీ సమీక్ష

న్యూఢిల్లీ : సూడాన్‌లో ప్రస్తుత పరిస్థితిపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం సమీక్షించారు. శుక్రవారం ఉన్నతాధికారులతో అత్యవసరంగా భేటీ అయిన ప్రధాని మోడీ సూడాన్‌లో నెలకొన్న పరిస్థితులను సమీక్షించినట్లు ప్రభుత్వ అధికారులు తెలిపారు. వర్చువల్‌గా జరిగిన ఈ సమావేశంలో విదేశాంగమంత్రి జైశంకర్, ఎయిర్‌ఫోర్స్, నేవీ అధినేతలతోపాటు విదేశాంగ, రక్షణశాఖలకు చెందిన ఉన్నతాధికారులు, సీనియర్ దౌత్యవేత్తలు పాల్గొన్నట్లు తెలిపారు. ఉన్నతస్థాయిలో సమీక్షలో భాగంగా సూడాన్‌లో పరిస్థితులపై ఆరా తీసిన ప్రధాని . అక్కడ చిక్కుకుపోయిన భారతీయులను అత్యవసర పరిస్థితుల్లో యుద్ధప్రాతిపదికన తరలించే ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఆ ప్రాంతంలో భద్రత పరిస్థితులు వేగంగా మారుతున్నందున పౌరులను తరలించేందుకు ఉన్న అన్ని అవకాశాలను పరిశీలించాలన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని.. స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలన్నారు. ఈ క్రమంలో అక్కడి పొరుగు దేశాలతోనూ టచ్‌లో ఉండాలని అధికారులకు సూచించారు.

ఐరాస చీఫ్‌తో జైశంకర్ భేటీ..

'సూడాన్‌లో పరిస్థితులు అత్యంత ఆందోళనకరంగా ఉన్నాయి. భారతీయుల రక్షణ, వారి భద్రతపై దష్టి సారించాం. అక్కడి నుంచి తరలించే సాధ్యాసాధ్యాలపై ఆలోచిస్తున్నాం' అని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈ తరుణంలో ఐరాస సెక్రటరి జనరల్ ఆంటోనియా గుటెరస్‌తో భారత విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్ న్యూయార్క్‌లో భేటీ అయ్యారు. సాధ్యమైనంత తొందరగా ముందస్తు కాల్పుల విరమణ కోసం దౌత్యాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. సూడాన్‌లోని భారతీయులు అక్కడి భారత రాయబార కార్యాలయానికి వెళ్లొద్దని కేంద్రం ఇప్పటికే సూచనలు జారీ చేసింది.

సూడాన్‌లో 72గంటల పాటు కాల్పుల విరమణ

- పారా మిలిటరీ ప్రకటన

ఖార్టూమ్ : శుక్రవారం ఉదయం 6 గంటల నుండి 72గంటల పాటు కాల్పుల విరమణ పాటించేందుకు సూడాన్ పారా మిలటరీకి చెందిన రాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ (ఆర్ఎస్ఎఫ్) అంగీకరించింది. ఈద్ ఉల్ ఫితర్ సందర్భంగా ప్రజలు వారి కుటుంబాలను కలుసుకోవడానికి వీలుగా కాల్పుల విరమణ పాటించేందుకు తాము అంగీకరించినట్లు ఆర్ఎస్ఎఫ్ శుక్రవారం ప్రకటించింది. కాల్పులు ప్రారంభమైన ఆరు రోజుల తర్వాత ఈ ప్రకటన వెలువడింది. కాగా ఈ ప్రకటనపై సైన్యం నుండి లేదా ఆర్మీ చీఫ్ నుండి ఎలాంటి స్పందన లేదు. ఆర్మీ ఫేస్‌బుక్ పేజీలో పోస్టు చేసిన వీడియో ప్రసంగంలో కాల్పుల విరమణ ప్రస్తావనే లేదు. కాల్పుల విరమణ ప్రకటించడానికి ముందు వరకు రాజధాని ఖార్టూమ్ నగరం బాంబు పేలుళ్లతో దద్దరిల్లింది. అయితే సమీప ప్రాంతాలకు సైనికులు కవాతులు చేస్తూ వెళ్ళడం కనిపిస్తోందని, బహుశా మరిన్ని ఘర్షణలకు సైన్యం సిద్ధపడుతూ వుండవచ్చని ఖార్టూమ్‌వాసులు పేర్కొంటున్నారు. నీల్ నదికి రెండో వైపున గల బహ్రి నగరవాసులు మాట్లాడుతూ, తమకు ఇంకా కాల్పుల మోతలు వినిపిస్తున్నాయని చెప్పారు. గత శనివారం ఈ రెండు పక్షాల మధ్య ఘర్షణలు ప్రారంభమయ్యాయి. సైనిక దాడులను తిప్పికొట్టేందుకే తాము ఆత్మరక్షణ కోసం దాడులు చేస్తున్నామని ఆర్ఎస్ఎఫ్ తెలిపింది. సూడాన్‌లో వారం రోజులుగా కొనసాగుతున్న ఈ దాడుల్లో ఇప్పటివరకు 413 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. మరో 3500 మందికి పైగా గాయపడినట్లు తెలిపింది.

నిప్పుతో చెలగాటమే!

- తైవాన్‌పై చైనా హెచ్చరిక

షాంఘై : తైవాన్‌పై ఒత్తిడి తీసుకురావాలని ప్రయత్నిస్తే వారు నిప్పుతో చెలగాటమాడినట్లేనని చైనా విదేశాంగ మంత్రి కిన్ గాంగ్ హెచ్చరించారు. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో, వర్ధమాన దేశాల ప్రయోజనాల్లో చైనా కృషి, వాటా గురించి మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశసార్వభౌమాధికారం ,ప్రాదేశిక సమగ్రతలను పరిరక్షించడం అన్నింటికంటే కీలకమైనదని అన్నారు. తైవాన్ విషయంలో బయటి జోక్యాన్ని తామెన్నడూ అంగీకరించేది లేదని స్పష్టం చేశారు. తైవాన్ విషయంలో జోక్యం చేసుకోవడమంటే నిప్పుతో చెలగాటమాడటమేనని ఆయన హెచ్చరించారు.

వెనిజులా-బొలీవియాల మధ్య 13 ఒప్పందాలు

కారకాస్ : పరస్పర సహకారాన్ని పెంపొందించుకునేందుకు ఉద్దేశించిన 13 ఒప్పందాలపై వెనిజులా, బొలీవియా గురువారం సంతకాలు చేశాయి.. చమురు, గ్యాస్, మైనింగ్, విద్య, ఆరోగ్యం, వైమానిక రంగాల్లో సహకారంతోబాటు, సాంస్కృతిక రంగంలోనూ సహకారం అందిపుచ్చుకోవాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో, బొలీవియన్ అధ్యక్షుడు లూయిస్ ఆర్స్ ఈ ఒప్పందాలపై సంతకాలు చేశారు. అనంతరం వెనిజులా రాజధాని కారకాస్‌లోని అధ్యక్ష భవనం మిరాఫ్లోర్స్ ప్యాలెస్‌లో ఈ ఇరువురు నేతలు మీడియాతో మాట్లాడుతూ,. ఈ ఒప్పందాలు ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక మైత్రిని మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. ఈ సందర్భంగా ఆర్స్‌కి లిబరేటర్ సైమన్ బొలివర్ కత్తి ప్రతిరూపాన్ని మదురో బహుకరించారు.

బొలీవియన్ అధ్యక్షుడు లూయిస్ ఆర్స్ , వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో

ఉక్రెయిన్ బలగాలకు అమెరికా శిక్షణ

వాషింగ్టన్ : రాబోయే వారాల్లో అబరామ్స్ ట్యాంకులను ఉపయోగించడం, నిర్వహించడం పై ఉక్రెయిన్ బలగాలకు శిక్షణ ఇవ్వడాన్ని అమెరికా ప్రారంభిస్తుందని అధికారులు శుక్రవారం తెలిపారు. సాధ్యమైనంత త్వరలో ఈ ట్యాంకులను యుద్ధ రంగంలోకి తీసుకురావడానికి ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నట్లు చెప్పారు. రాంస్టెన్ వైమానిక స్థావరంలో యూరప్, ప్రపంచ దేశాల నుండి రక్షణ నేతలు సమావేశమైన నేపథ్యంలో ఈ నిర్ణయం వెలువడింది. ఉక్రెయిన్‌కు ఆయుధాలను, ఇతర సైనిక పరికరాలను సరఫరా చేయడాన్ని సమన్వయం చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాల్లో భాగంగా ఈ సమావేశం జరిగింది. మే31 నాటికి జర్మనీలోని గ్రాఫెన్‌వోర్ ట్రెయినింగ్ ఏరియాకు 31 ట్యాంకులు చేరుకుంటాయి. ఆ తర్వాత కొన్ని వారాలకు బలగాలకు శిక్షణ ఇవ్వడం ఆరంభమవుతుంది. పది వారాల పాటు ఈ శిక్షణ వుంటుందని అధికారులు తెలిపారు. ఇప్పుడు శిక్షణ ఇచ్చే ట్యాంకులు, ఉక్రెయిన్‌కు అందచేసే ట్యాంకులు ఒకటి కావు. బదులుగా 31 ఎం1ఎ1 యుద్ధ ట్యాంకులు అమెరికాలో ఉక్రెయిన్ అవసరాలకు తగినట్లుగా సిద్ధమవుతున్నాయి. అవి సిద్ధమైన రోజున వాటిని కదన రంగానికి తరలిస్తారు. ఈ ట్యాంకులు సిద్ధమయ్యే సమయానికి బలగాలకు శిక్షణ కూడా అందితే వాటిని వెంటనే ఉపయోగించాలన్నది లక్ష్యంగా వుంది.

జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదదాడిపై

సమగ్ర విచారణ జరిపించాలి

- సిపిఐ(ఎం) పొలిట్‌బ్యూరో డిమాండ్

న్యూఢిల్లీ : జమ్ముకాశ్మీర్‌లోని రాజౌరి సెక్టార్‌లో భింబర్ గాలి– పూంచ్ మధ్యలో సైనిక వాహనంపై గురువారం జరిగిన ఉగ్రదాడిని సిపిఎం తీవ్రంగా ఖండించింది. ఈ దాడిలో అయిదుగురు జవాన్లు చనిపోయిన సంగతి తెలిసిందే. దీనిపై పొలిట్‌బ్యూరో శుక్రవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదలజేసింది. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా వాటిపై మన పోరులో ఎలాంటి రాజీ ఉండదని పొలిట్ బ్యూరో స్పష్టం చేసింది. ఈ హేయమైన ఉగ్రవాద దాడికి దారి తీసిన పరిస్థితులను తెలుసుకోడానికి, అలాగే ఉగ్రవాదంపై పోరుకు మరింత మెరుగ్గా సన్నద్ధం కావడానికి ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని సిపిఎం పొలిట్ బ్యూరో డిమాండ్ చేసింది.

సత్యపాల్ మాలిక్‌కు సిబిఐ సమన్లు

న్యూఢిల్లీ : ప్రభుత్వాన్ని విమర్శించేవారిని వేటాడి, వేధించడమే పనిగా పెట్టుకున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తాజాగా జమ్ముకాశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్‌పై పడింది. ఆ వెంటనే సిబిఐ ఆయన కు సమన్లు జారీ చేసింది. జమ్ముకాశ్మీర్‌లో అవినీతి జరిగిందనే ఆరోపణలపై తాము అడిగే ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని సత్యపాల్ మాలిక్‌ను సిబిఐ సమన్లలో ఆదేశించింది. ఈ సమన్లు గురించి సత్యపాల్ మాలిక్ మీడియాతో మాట్లాడుతూ సిబిఐ కార్యాలయానికి ప్రత్యక్షంగా హాజరై సమాధానం ఇవ్వాలని కోరారని, అయితే తాను రాజస్థాన్ పర్యటనకు వెళుతున్నందున, ఈ నెల 27 నుంచి 29 తేదీల్లో సమాధానం ఇస్తానని తెలిపినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వైద్య బీమా సౌకర్యంలోనూ, సివిల్ కాంట్రాక్ట్ విషయాల్లోనూ సుమారు 2,200 కోట్ల రూపాయిల కుంభకోణం జరిగిందని ఇటీవల మాలిక్ ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. అలాగే ఇంటెలిజెన్స్ వైఫల్యం, సిఆర్‌పిఎఫ్ సిబ్బందికి విమానాలు కేటాయించడంలో కేంద్రం వైఫల్యం కారణంగానే పుల్వామా ఘటన చోటు చేసుకుందని సత్యపాల్ మాలిక్ ఆరోపించారు.

ఢిల్లీ కోర్టులో కాల్పుల కలకలం

- ఇద్దరుకు తీవ్ర గాయాలు

న్యూఢిల్లీ : న్యూఢిల్లీలోని ఒక కోర్టులో శుక్రవారం ఉదయం కాల్పులు కలకలం సృష్టించాయి. దక్షిణ ఢిల్లీలోని సాకేత్ కోర్టు ప్రాంగణంలోనే ఒక మహిళపై గుర్తుతెలియని వ్యక్తి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. లాయర్ దుస్తుల్లో వచ్చిన దుండగుడు.. మహిళపై నాలుగు రౌండ్లు కాల్పులు జరిపి అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ ఘటనలో మహిళ సహా మరో వ్యక్తి తీవ్రంగా గాయపడగా.. పోలీసులు వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. సాకేత్ కోర్టులోని లాయర్ ఛాంబర్ వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన కేసు విచారణ నిమిత్తం ఆ మహిళ కోర్టుకు హాజరయ్యారు.. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితుడి కోసం గాలిస్తున్నారు.

మూడో రోజు విచారణకు హాజరైన ఎంపి అవినాష్ రెడ్డి

ప్రజాశక్తి – హైదరాబాద్ బ్యూరో

మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కడప ఎంపి అవినాష్ రెడ్డి మూడో రోజు శుక్రవారం సిబిఐ విచారణకు హాజరయ్యారు. దాదాపు ఆరు గంటలపాటు ఆయన్ను సిబిఐ ఎస్‌పి వికాస్ కుమార్ బృందం ప్రశ్నించింది. వివేకా హత్యకు గురైన విషయం తెలిసిన తర్వాత కూడా గుండెపోటని స్టేట్‌మెంట్ ఎందుకు ఇచ్చారనే దానిపైనే ప్రధానంగా సిబిఐ ప్రశ్నలు సంధించినట్లు తెలిసింది.మరోవైపు ఇదే కేసులో నిందితులుగా ఉన్న వైఎస్ భాస్కరరెడ్డి, ఉదయ్‌కుమార్‌రెడ్డిలనూ సిబిఐ అధికారులు విచారించారు. కేసు దర్యాప్తులో సిబిఐ సేకరించిన సాక్ష్యాలు, సాంకేతిక ఆధారాలను వారి సమక్షంలో ఉంచి ప్రశ్నించినట్లు తెలిసింది. విచారణ అనంతరం భాస్కర్ రెడ్డి, ఉదయ్‌లను చంచల్‌గూడ జైలుకు తరలించారు. కోర్టు ఆదేశాల మేరకు ఈ నెల 24 వరకు వీరిని సిబిఐ విచారించనుంది. అవినాష్ రెడ్డి 25 వరకు సిబిఐ విచారణకు హాజరుకావాల్సి ఉంది.

గోద్రా రైలు దగ్ధం కేసు

- ఎనిమిది మంది దోషులకు బెయిల్

న్యూఢిల్లీ: గుజరాత్‌లో 2002 నాటి గోద్రా రైలు దగ్ధం కేసులో ఎనిమిది మంది దోషులకు సుప్రీం కోర్టు శుక్రవారం బెయిల్ మంజూరు చేసింది. 17 ఏళ్లకుపైగా జైలు శిక్ష పూర్తి చేసుకున్నారనే దాన్ని ఆధారంగా చేసుకుని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం వీరికి బెయిల్ మంజూరు చేసింది. ఈ ఎనిమిది మంది ప్రస్తుతం యావజ్జీవ కారాగార శిక్ష అనుభవిస్తున్నారు. అయితే ఇదే కేసులో మరో నలుగురు దోషులకు నేర తీవ్రత దృష్ట్యా బెయిల్ పిటిషన్‌లను తిరస్కరించింది. ఈ నలుగురికి ట్రయల్ కోర్టు తొలుత మరణ శిక్ష విధించగా తరువాత గుజరాత్ హైకోర్టు జీవిత ఖైదుగా మార్చింది. 2002 ఫిబ్రవరిలో గుజరాత్‌లోని గోద్రా రైల్వే స్టేషన్‌లో ఓ రైలు దగ్ధమైన ఘటనలో దాదాపు 58 మంది ప్రాణాలు కోల్పోయారు.

భారత పర్యటనపై పాక్ మంత్రి వివరణ

ఇస్లామాబాద్: షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ) సదస్సులో పాల్గొనేందుకు పాకిస్థాన్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో జర్దారీ భారత్‌కు రానున్న విషయం తెలిసిందే. అయితే, ఈ సమావేశంలో తాను పాల్గొనడం.. పాక్‌కు 'ఎస్‌సీఓ చార్టర్ ' పట్ల ఉన్న నిబద్ధతకు అద్దం పడుతుందని, తన పర్యటనను ద్వైపాక్షిక సంబంధాల కోణంలో చూడకూడదని బిలావల్ శుక్రవారం వ్యాఖ్యానించారు.

సిపిఎం కేంద్ర కమిటీ మాజీ సభ్యులు

మదన్ ఘోష్ మృతి

- పొలిట్‌బ్యూరో సంతాపం

ఇండియా న్యూస్ నెట్‌వర్క్- న్యూఢిల్లీ : సిపిఎం కేంద్ర కమిటీ మాజీ సభ్యులు మదన్ ఘోష్ శుక్రవారం ఉదయం పశ్చిమ బెంగాల్‌లోని బర్ద్వాన్ టౌన్‌లో తన నివాసంలో తుది శ్వాస విడిచారు. ఆయన వయస్సు 81 ఏళ్లు. మదన్ ఘోష్ మృతి పట్ల సిపిఎం పొలిట్ బ్యూరో ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసింది. 1959లో అవిభక్త కమ్యూనిస్ట్ పార్టీలో మదన్ ఘోష్ సభ్యుడిగా చేరారు. 1960, 1970 దశకాల్లో పశ్చిమ బెంగాల్‌లో అర్ధ–ఫాసిస్ట్ శక్తుల అరాచక పాలనకు వ్యతిరేకంగా పార్టీ వెనుక ప్రజలను సమీకరించడంలో చురుకైన పాత్ర పోషించారు. రెండున్నరేళ్లపాటు అజ్ఞాతంలో ఉండి కూడా ఈ పనిని ఆయన సమర్థంగా నిర్వహించారు. 1992లో పార్టీ పశ్చిమ బెంగాల్ రాష్ట్ర కమిటీ సభ్యులుగానూ, 2002లో రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగానూ ఎన్నికయ్యారు. 2008లో కోయంబత్తూర్‌లో జరిగిన 19వ పార్టీ ఆలిండియా మహాసభలో కేంద్ర కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. వ్యవసాయ ఉద్యమ నాయకుడిగా మదన్ ఘోష్ చురుగ్గా వ్యవహరించారు. ఈ ఉద్యమం దేశవ్యాప్తంగా విస్తరించడంలో కీలక పాత్ర పోషించారు. పిబికెఎస్ రాష్ట్ర అధ్యక్షులుగానూ, ఎఐకెఎస్ ఉపాధ్యక్షులుగానూ పనిచేశారు. అలాగే బుర్ద్వాన్ జిల్లా పరిషద్ సభాదిపతిగా కొంతకాలం సేవలు అందించారు. నిబద్ధత కలిగిన మార్క్సిస్ట్–లెనినిస్ట్‌గా మదన్ ఘోష్ పేరొందారు. వినయం, ఎదిగే కొద్దీ ఒదిగి ఉండే వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి మదన్ ఘోష్. ఆయన మృతికి సంతాపం ప్రకటిస్తూ, ఆయన భార్య, మిగతా కుటుంబ సభ్యులకు పొలిట్ బ్యూరో తన ప్రగాఢ సానుభూతిని తెలియచేసింది.

మహమ్మారి ఇంకా ముగియలేదు

- ఎనిమిది రాష్ట్రాలకు కేంద్రం లేఖ

న్యూఢిల్లీ : కోవిడ్ కేసులు, పాజిటివిటీ రేటు పెరుగుతోన్న నేపథ్యంలో అప్రమత్తంగా వ్యవహరించాలని ఎనిమిది రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం శుక్రవారం లేఖ రాసింది. ఉత్తర్‌ప్రదేశ్, తమిళనాడు, రాజస్థాన్, మహారాష్ట్ర, కేరళ, కర్ణాటక, హర్యానా, ఢిల్లీ ఈ జాబితాలో ఉన్నాయి. ఈ రాష్ట్రాల్లోని మొత్తం 63 జిల్లాల్లో పాజిటివిటీ రేటు 10 దాటింది.

'మహమ్మారి ఇంకా ముగియలేదు. వైరస్ కట్టడి విషయంలో అలసత్వం వహించకుండా.. అప్రమత్తంగా వ్యవహరించాలి' అని కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి రాజేష్ భూషణ్ రాష్ట్రాలకు రాసిన లేఖలో పేర్కొన్నారు. కొవిడ్ కారణంగా ఆసుపత్రిలో చేరికలు, మరణాల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ.. అధిక సంఖ్యలో కేసుల నమోదు స్థానికంగా వైరస్ వ్యాప్తిని సూచిస్తోందన్నారు. ఈ నేపథ్యంలో ప్రారంభ దశలోనే దీన్ని నియంత్రించేందుకు అవసరమైన ప్రజారోగ్య చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని జిల్లాల్లో కొవిడ్ వ్యాప్తిపై పర్యవేక్షణను పెంచాలని, ఇన్ఫ్లుయెంజా, శ్వాసకోస ఇన్ఫెక్షన్ల కేసులపైనా దృష్టి సారించాలని తెలిపారు. జీనోమ్ సీక్వెన్సింగ్ కోసం పంపే నమూనాల సంఖ్యనూ పెంచాలని చెప్పారు.కాగా, శుక్రవారం ఉదయానికి గత 24 గంటల్లో 11,692 కొత్త కోవిడ్ కేసులు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ వెల్లడించింది. కోవిడ్ వల్ల గురువారం ఒక్కరోజే 28 మంది మృతి చెందారు. ప్రస్తుతం దేశంలో 66,170 యాక్టివ్ కేసులున్నాయి.

యుపిలో వామపక్షాల నిరసనలు

లక్నో : ఉత్తరప్రదేశ్‌లో శాంతిభద్రతలు క్షీణించిపోవడంపై వామపక్షాలు ఆందోళన వ్యక్తం చేశాయి. సిపిఎం, సిపిఐ తదితర పక్షాలు శుక్రవారం నాడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు చేపట్టాయి. శాంతిభద్రతలను పరిరక్షించాలని కోరుతూ జిల్లా అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. బిజెపి పాలనలో రాష్ట్రంలో అరాచకం రాజ్యమేలుతోందని ఈ సందర్భంగా వామపక్షాల నాయకులు విమర్శించారు.

గ్యాన్‌వాపి మసీదులో తగినన్ని నీటి తొట్టెలు ఏర్పాటుచేయండి

- వారణాసి జిల్లా యంత్రాంగానికి సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ : నమాజ్ చేయడానికి ముందుగా వుజూ లేదా చేతులు, ముఖం శుభ్రం చేసుకోవడానికి అవసరమయ్యే నీటిని నిల్వ వుంచుకోవడానికి తగిన సంఖ్యలో టబ్బులను గ్యాన్‌వాపి మసీదులో అందుబాటులో ఉంచాల్సిందిగా వారణాసి అధికారులను సుప్రీం కోర్టు శుక్రవారం ఆదేశించింది. ప్రధాన న్యాయమూర్తి డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. మసీదు ఆవరణలో శివలింగాన్ని కనుగొన్నట్లు వార్తలు రావడంతో గతేడాది ఆవరణలో కొంత భాగాన్ని మూసివేశారు. ఎవరూ లోనికి ప్రవేశించకూడదని నిషేధం విధించిన ప్రాంతంలో వుజూ ఖాన్, ఆ పక్కనే వాష్‌రూమ్‌లున్నాయి. అయితే ఈ నిషేధం అమల్లో వున్నా ముస్లింలు నమాజ్ చేసుకోవడానికి ఏ విధమైన ఆటంకం కలగరాదని సుప్రీం కోర్టు గతేడాదే స్పష్టం చేసింది. వుజూ ఏర్పాట్ల విషయాన్ని పరిశీలించి తగు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ మసీదు నిర్వాహకులు సుప్రీంను ఆశ్రయించారు. వాష్‌రూమ్‌ల్లోకి వెళ్ళడానికి నిషిద్ధ జోన్ గుండా వెళ్లాల్సి వుందని, అదే గనుక జరిగితే శాంతి భద్రతల సమస్యలు ఉత్పన్నమవుతాయని వారణాసి అధికారులు పేర్కొన్నారు. కావాలంటే మొబైల్ టాయిలెట్లు అందచేస్తామని మసీదు కమిటీకి ప్రతిపాదించినట్లు ప్రభుత్వం తరపున వాదనలు వినిపిస్తున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తెలిపారు. అయితే 70మీటర్ల దూరంలో ఆ టాయిలెట్లు పెట్టారని, వారు ఆవరణలోనే కావాలని కోరుతున్నారని మెహతా తెలిపారు. ప్రస్తుతం వుజూ కోసం ఉపయోగిస్తున్న స్థలం ఏళ్ళ తరబడి వాడుతున్నదని, అటువంటపుడు దాన్నే మేం ఎందుకు ఇప్పుడు వాడకూడదని సీనియర్ న్యాయవాది హుఫియా అహ్మది ప్రశ్నించారు. వుజూ గురించి తాను మాట్లాడడం లేదని, టాయిలెట్లు గురించి మాట్లాడుతున్నానని చెప్పారు. చివరిగా కోర్టు కలుగచేసుకుని, ఆరు టబ్‌లతో నీటిని సిద్ధం చేయాల్సిందిగా ఆదేశించింది. డ్రమ్ములు కాదు, టబ్బులని నొక్కి వక్కాణించింది.

బ్రిటన్ ఉప ప్రధాని రాజీనామా

లండన్: బ్రిటన్ ఉప ప్రధాని, న్యాయ శాఖ మంత్రి డొమినిక్ రాబ్ పదవికి శుక్రవారం రాజీనామా చేశారు. రాబ్ తన మంత్రిత్వశాఖలోని సిబ్బంది పట్ల అనుచితంగా వ్యవహరించినట్లు నిర్ధారణ కావడంతో ఆయన నిష్క్రమణ అనివార్యమైంది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సునాక్ నేతృత్వంలోని కన్సర్వేటివ్ పార్టీపై ప్రతికూల ప్రభావం చూపనుంది. సీనియర్ న్యాయవాది టోలి నేతృత్వంలోని విచారణ కమిటీ ఆయనను దోషిగా నిర్ధారించడంతో రాబ్ తన రాజీనామాను ట్విట్టర్‌లో వెల్లడించారు. సహెూద్యోగులపై అనుచిత ప్రవర్తనకు సంబంధించి వచ్చిన ఆరోపణల్లో న్యాయశాఖ మంత్రి దోషా, నిర్దోషా వెంటనే తేల్చాలని, లేకుంటే తాము ఉద్యోగం నుంచి తప్పుకోవాల్సి వస్తుందని ఆ శాఖ సీనియర్ అధికారులు స్పష్టంగా తేల్చి చెప్పారు. మొన్నటివరకు రాబ్‌పై తనకు పూర్తి విశ్వాసం ఉందన్న ప్రధాని రిషి సునాక్ టోలి కమిటీ నివేదిక చేతికి వచ్చాక క్షుణ్ణంగా పరిశీలిస్తున్నానని చెప్పారు. ఆ తరువాత కొన్ని గంటల్లోనే రాబ్ రాజీనామా వార్త వెలువడింది. . ఆయన తన రాజీనామా లేఖను ప్రధాని రిషి సునాక్‌కు ట్విటర్‌లో పోస్ట్ చేశారు. సునాక్ మంత్రివర్గం నుంచి రాజీనామా చేసిన మంత్రుల్లో రాబ్ మూడవ వాడు. టోలీ కమిటీ నివేదికను బయటపెట్టాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

మీకోసం

నెయ్యి కరగబెట్టినప్పుడు గిన్నె అడుగుభాగంలో పేరుకుపోయిన జిడ్డు వదలాలంటే ఆ గిన్నెలో కొంచెం నీళ్లు, ఒక చెంచా సోడా ఉప్పు వేసి ఐదు నిమిషాలు బాగా మరగబెట్టాలి.

జీవన సౌరభం

ఓడిపోతాననే భయంతో ముందుకు సాగని వ్యక్తి జీవితంలో ఎప్పటికీ విజయం సాధించలేడు.

రామ్ - రహీం

రామాపురంలో రామ్, రహీం ఒకే పాఠశాల్లో పదో తరగతి చదువుతున్నారు. మంచి స్నేహితులు. కొంతమంది ఈర్ష్యతో వీరి మధ్య గొడవలు పెట్టేందుకు ప్రయత్నించేవారు. అయినా రాము, రహీం సఖ్యంగానే ఉండేవారు. దాంతో వారి స్నేహం ఎప్పుడూ ఇలాగే ఉండాలని టీచర్లు మెచ్చుకునేవారు.

ఏ పండగ వచ్చినా రామ్ ఇంట్లో పులిహోర, పొంగలి చేసేది వాళ్ల అమ్మ. అవంటే రహీంకి చాలా ఇష్టం. రుచిగా ఉన్నాయంటూ మళ్లీ మళ్లీ అడిగి పెట్టించుకునేవాడు. ఇది రామ్ వాళ్ల నాన్న గోపయ్యకు నచ్చేది కాదు. రహీం ఇంట్లో ఉన్నంతసేపూ ముఖం చిట్లించుకుంటూ తిరుగుతుండేవాడు. రహీం వెళ్లిపోయాక రామ్‌ను తిట్టేవాడు. కాని రామ్ అవేమీ పట్టించుకునేవాడు కాదు.ఆ ఏడాది రహీం వాళ్ల నాన్నకు వ్యాపారంలో నష్టం వచ్చింది. ఆర్థిక సమస్యల వల్ల రహీం ఫీజు కట్టడం కూడా ఆలస్యం అయ్యింది. ఈ విషయం తెలిసిన రామ్ తన స్నేహితుడికి నిత్యం ధైర్యం చెబుతుండేవాడు. అప్పుడే రంజాన్ మాసం వచ్చింది. రహీంకు ఇఫ్తార్ విందు ఇవ్వాలనుకున్నాడు రామ్. పరీక్షలు అయ్యాక స్కూలుకు సెలవులు ఇవ్వడంతో ఓ హోటల్లో పనికి కుదిరాడు రామ్. తండ్రి గోపయ్య చూసి ఆశ్చర్యపోయి, 'నీకు డబ్బులు కావాలంటే అడగొచ్చుగా? ఎందుకు పనికి వెళ్లావు?' అంటూ కోప్పడ్డాడు. 'రహీం ఇంట్లో పరిస్థితి ఏమీ బాగోలేదు. రంజాన్ కదా! ఇంటికి పిలిచి విందు ఇవ్వాలనుకున్నా. నిన్ను అడిగితే ఒప్పుకోవని, చెప్పలేదు నాన్న' అంటూ ఏడుపు ముఖం పెట్టాడు రామ్. ఆ మాటలు విన్న గోపయ్య ఆలోచనలో పడ్డాడు. చిన్నవాడైనా స్నేహితుడి కుటుంబ స్థితి అర్థం చేసుకున్న రామ్‌ను అభినందించి దగ్గరకు తీసుకున్నాడు. తరువాత తానే స్వయంగా కొడుకుకు తీసుకొని రహీం ఇంటికి వెళ్లాడు. విందుకు రమ్మని పిలిచి, రామ్ స్నేహానికి విలువ ఇచ్చాడు. దాంతో రామ్-రహీం చాలా సంతోషపడ్డారు.

– పద్మావతి

లెక్క తేల్చండి

చిన్నారులూ... ఇక్కడున్న పట్టికలో రకరకాల బొమ్మలున్నాయి. వాటిని నెంబర్లు గా గుర్తించి గణించాము. చివరి లైన్లో ఉన్న బొమ్మల అంకెల ఆధారంగా మీరు జవాబు రాబట్టండి.



జవాబు : 56

నేను గీసిన బొమ్మ

నేను గీసిన బొమ్మ

కొలకలపూడి సాక్షిక, 2వ తరగతి, నలందా విద్యానికేతన్ స్కూలు, బెంజ్ సర్కిల్, విజయవాడ.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

రంజాన్ వేళ .. రుచిగా.. శుచిగా...

ఈరోజు రంజాన్. ఈ పండగను పాటించే ఇళ్లల్లో నెలరోజుల ఉపవాసదీక్షల తరువాత ... ఈరోజే అనేక వంటకాలు ఘుమఘుమలాడతాయి. అందులోని కొన్ని వంటకాలను ఇక్కడ పరిచయం చేస్తున్నాం. రుచిగా .. శుచిగా .. వాటిని ఎలా తయారు చేయాలో చూద్దాం. తీపి తీపిగా ఆరంభించి.. హాట్ హాట్‌గా ఆరగింపులు చేద్దాం.

డబుల్ కా మీఠా

కావాల్సినవి
బ్రెడ్ స్లైస్‌లు : 8
జీడిపప్పు : 10, కిస్‌మిస్ : 20
నెయ్యి : ఒక టేబుల్‌స్పూన్
చక్కెర : అర కప్పు
పాలు : 600 మి.లీ
సారపప్పు : ఒక టీస్పూన్,
యాలకుల పొడి : కొద్దిగా

తయారీ : బ్రెడ్ చుట్టూ ఉన్న బ్రౌన్ కలర్ లేయర్‌ని తీసేయాలి. త్రిభుజాకారం వచ్చే విధంగా బ్రెడ్‌ని ముక్కలుగా కట్‌చేయాలి. ఇప్పుడు స్టౌపై పాత్ర పెట్టి.. దానిలో నెయ్యి వేసి బ్రెడ్ ముక్కలను దోరగా వేయించి పక్కన పెట్టుకోవాలి. ఇదే పాత్రలో సారపప్పు, జీడిపప్పు వేయించి పక్కన పెట్టుకోవాలి. పాలు బాగా మరిగించి దించేయాలి. మరిగించిన పాలలో వేయించుకున్న బ్రెడ్ ముక్కలు, యాలకుల పొడి వేసి పక్కన పెట్టాలి. ఒక గిన్నెలో అరకప్పు నీళ్లు పోసుకొని చక్కెర వేసి మరగనివ్వాలి. ఈ పాకాన్ని పాలలో పోయాలి. పైన జీడిపప్పు, కిస్‌మిస్, సారపప్పు వేసి గార్నిష్ చేయాలి. అంతే తియ్యటి డబుల్ కా మీఠా రెడీ!

షీర్ కుర్మా

కావాల్సినవి :
సేమియా : 150 గ్రా
పాలు : 2 లీటర్లు
ఖర్జూరం : 12, యాలకులు : 6
బాదం : 10, పిస్తా : 10
కిస్‌మిస్ : 10, జీడిపప్పు : 10
చక్కెర : 250 గ్రా
నెయ్యి : ఒక టేబుల్ స్పూన్
ఫ్రెష్ క్రీమ్ : అర కప్పు

తయారీ : ముందుగా ఖర్జూరం తీసుకుని వాటిలోని గింజలు తీసేయాలి. ఒక గిన్నెలో లీటరు పాలు పోసి అందులో ఖర్జూరాలు వేసి ఉడికించాలి. చిక్కగా మరిగేంత వరకు ఉంచాలి. ఇప్పుడు పాలను దించి.. కాసేపు చల్లారనివ్వాలి. ఆ తర్వాత ఖర్జూరాలను మాత్రం తీసి చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. యాలకులను పొడి చేసుకోవాలి. ఇప్పుడు పొయ్యి మీద గిన్నె పెట్టి నెయ్యి వేసి సేమియాను వేయించాలి. గోల్డెన్ బ్రౌన్ వచ్చే వరకు వేగనివ్వాలి. ఇందులో కిస్‌మిస్ ఒక నిమిషం పాటు ఉంచాలి. దీంట్లోనే ఖర్జూరం ముక్కలు, ఉడికించిన పాలు, మిగిలిన ఒక లీటర్ పాలు పోసి బాగా మరగనివ్వాలి. పది నిమిషాల తర్వాత చక్కెర వేసి దించాలి. చివరగా ఫ్రెష్ క్రీమ్‌ని కలిపి, బాదం, పిస్తా, జీడిపప్పులతో గార్నిష్ చేయాలి. దీన్ని వేడిగా తిన్నా లేదంటే ఫ్రిజ్‌లో పెట్టుకుని తిన్నా బాగుంటుంది.

కద్దూ కా ఖీర్

కావాల్సినవి :
సొరకాయ ముక్కలు : 250 గ్రా
పాలు : 2 లీటర్లు
నెయ్యి : 2 టేబుల్ స్పూన్స్
చక్కెర : 150 గ్రా
యాలకులపొడి : ఒక టేబుల్ స్పూన్
జీడిపప్పు : 10, బాదం : 6
కుంకుమపువ్వు : కొద్దిగా, సారపప్పు : ఒక టీస్పూన్

తయారీ : పాలను బాగా మరిగించి.. కొంచెం పాలు తీసి అందులో కుంకుమపువ్వు వేసి పక్కన పెట్టాలి. సొరకాయ పొట్టు, గింజల్ని తీసేసి తురుముకోవాలి. ఈ తురుములో నీళ్లు పోసి బాగా ఉడికించాలి. ఆ తర్వాత నీళ్లను తీసేసి.. పాత్రలో నెయ్యి వేసి ఉడికించిన సొరకాయ తురుమును వేసి కొద్దిగా వేయించాలి. ఆ తర్వాత పాలు, చక్కెర, యాలకులపొడి, కుంకుమపువ్వు వేసి 10 నిమిషాలు సన్నని మంట మీద ఉడకనివ్వాలి. చివరిగా జీడిపప్పు, బాదం, సారపప్పులను దోరగా వేయించి ఖీర్‌పై గార్నిష్ చేయాలి. అంతే తియ్యని కద్దూ కా ఖీర్ రెడీ!

చికెన్ బిర్యానీ

కావల్సినవి : నానబెట్టిన బాస్మతి బియ్యం : రెండు గ్లాసులు, చికెన్: అరకేజి, నెయ్యి– మూడు టేబుల్ స్పూన్లు, నూనె –2 టేబుల్ స్పూన్స్, తరిగిన పచ్చి మిర్చి – 4 లేదా 5, కరివేపాకు – ఒక రెబ్బ, నిలువుగా తరిగిన ఉల్లిపాయ ముక్కలు– ఒక కప్పు, అల్లం వెల్లుల్లి పేస్ట్– 2 టీ స్పూన్స్, పెరుగు: అర కప్పు, పసుపు: ఒక స్పూను, కారం: రెండు స్పూన్లు, ఉప్పు– మూడు స్పూన్లు, ధనియాల పొడి – ఒక టీ స్పూన్, నీళ్ల – మూడు గ్లాసులు, తరిగిన కొత్తిమీర, పుదీనా– కొద్దిగా. నిమ్మరసం : ఒక స్పూన్.

మసాలా : బిర్యానీ ఆకు 1, లవంగాలు – 3, యాలకులు – 2, దాల్చిన చెక్క ముక్కలు – 2, మరాఠీ మొగ్గలు– 2, జీరా – ఒక టీ స్పూన్, అనాస పువ్వు – 1.

తయారీ : ముందుగా ఒక గిన్నెలోకి చికెన్ తీసుకుని కారం, ఉప్పు, ధనియాల పొడి, బిర్యాని మసాలా, పసుపు, పెరుగు, అరచెక్క నిమ్మరసం, అల్లం వెల్లుల్లి పేస్ట్, కొత్తిమీర, పుదీనా, పచ్చి మిర్చి ముక్కలు వేయాలి. ఇవి ముక్కలకు పట్టేలా బాగా కలిపి, గంటసేపు నానబెట్టాలి. దానివల్ల మసాలా చికెన్‌కు బాగా పడుతుంది.

వేరొక గిన్నెలో రెండు గ్లాసుల బాస్మతి రైస్ తీసుకుని శుభ్రంగా కడిగి పెట్టుకోవాలి. తగినన్ని నీళ్లు పోసి అరగంటసేపు నానబెట్టాలి. ఒక పెద్ద పాన్ తీసుకుని పొయ్యి మీద పెట్టాలి. మూడు స్పూన్ల నెయ్యి వేయాలి. రెండు స్పూన్ల ఆయిల్ వేసి వేడి చేయాలి. బిర్యాని ఆకు, అనాస పువ్వు, దాల్చిన చెక్క, లవంగాలు, యాలకులు, మరాఠీ మొగ్గలు, జీరా వేసి దోరగా వేపాలి. పొడవుగా కట్ చేసిన ఉల్లిపాయ ముక్కలు వేసి బాగా వేగనివ్వాలి. బ్రౌన్ కలర్ వచ్చాక.. కలిపి పెట్టుకున్న చికెన్ వేసి కలయపెట్టాలి. మూత పెట్టి 20 నిమిషాలు బాగా ఉడకబెట్టాలి. 80 శాతం ఉడికిన తర్వాత రైస్ వేయాలి. మూడు గ్లాసుల నీళ్ల, ఉప్పు, కొత్తిమీర, పుదీన వేసి కలపాలి. మూత పెట్టి పావు గంట ఉంచాలి. అంతే వేడి వేడి బిర్యానీ రెడీ.

23న హైదరాబాద్‌లో ...

ప్రముఖ దర్శకుడు మణిరత్నం డ్రీమ్ ప్రాజెక్ట్ పొన్నియిన్ సెల్వన్ పార్ట్ –2. ఏప్రిల్ 28న విడుదలకు సిద్ధం అవుతోంది. పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ కానున్న ఈ మూవీకి మేకర్స్ ప్రమోషన్స్ ముమ్మరంగా చేస్తున్నారు. ప్రముఖ నగరాల్లో ఒక్కో ఈవెంట్ చేస్తున్న పొన్నియిన్ సెల్వన్ 2 టీం, హైదరాబాద్ కూడా వచ్చేసారు. ఆదివారం నోవోటెల్ హోటల్లో ప్రీరిలీజ్ ఈవెంట్ జరుగుతున్నట్లు పోస్టర్ ఒకటి విడుదల చేశారు. ఈ సినిమా నుంచి 'మిన్నంచు వెన్నెల' అనే సాంగ్‌ని రిలీజ్ చేశారు. విక్రమ్, ఐశ్వర్య రాయ్‌లపైన ఈ సాంగ్‌ని డిజైన్ చేశారు. చిన్నతనంలో విక్రమ్–ఐష్‌ల ప్రేమ, ఎలా విడిపోయారు? శత్రువులుగా ఎందుకు మారారు? అనేది ఈ సినిమాలో చూపించనున్నారు.

మమ్ముట్టికి మాతృవియోగం

మలయాళ సూపర్‌స్టార్ మమ్ముట్టి ఇంట విషాదం చోటు చేసుకుంది. ఆయన తల్లి ఫాతిమా ఇస్మాయిల్ (93) శుక్రవారం కన్నుమూశారు. ఆమె వృద్ధాప్య సమస్యలతో కొచ్చిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. తెల్లవారుజామున పరిస్థితి విషమించి ఆమె చనిపోయారు. ఆమెకు మొత్తం మమ్ముట్టితో కలిపి ఆరుగురు సంతానం. కొచ్చికి సమీపంలోని చెంబు గ్రామంలో జమాత్ మసీదులో ఆమె అంత్యక్రియలు జరగనున్నాయి.

'మళ్లీ పెళ్లి' టీజర్

నరేష్, పవిత్ర మెయిన్ లీడ్‌గా నటిస్తున్న చిత్రం 'మళ్లీ పెళ్లి'. ఎమ్మెస్ రాజు డైరెక్ట్ చేస్తున్నాడు. నరేష్ హోమ్ బ్యానర్ అయిన 'విజయకృష్ణ మూవీస్'లో చిత్రం రూపొందుతుంది. షూటింగ్ పూర్తి అయిన నేపథ్యంలో టీజర్ రిలీజ్ చేశారు మేకర్స్. ఇది సినిమా కథలా కాకుండా నరేష్ రియల్ లైఫ్ ఆధారంగా తెరకెక్కించారు. నరేష్, అతని భార్య రమ్యల మధ్యలో పవిత్ర ఎలా వచ్చింది? అసలు రమ్య పాత్ర ఎలా ఉంది? అనేది ఈ సినిమా ద్వారా చూపిస్తారు. ఆర్టిస్టుల పేర్లు కూడా ఒరిజినల్ నేమ్స్ పెట్టారు. నరేష్ భార్య పాత్రలో వనితా నటించింది. సమ్మర్‌లో చిత్రం విడుదల కానుంది.

ప్రపంచ చూపు తెలుగు చిత్రసీమ వైపు!

'బాహుబలి, పుష్ప, ఆర్ ఆర్ ఆర్ వంటి చిత్రాలతో యావత్ ప్రపంచం తెలుగు సినిమా వైపు చూసేలా చేశారని నేపాల్ సూపర్ స్టార్ భువన్ కె.సి., యంగ్ క్రేజీ స్టార్ ఆయుష్మాన్, నేపాల్ చలన చిత్ర ప్రముఖులు పేర్కొన్నారు. నేపాల్ ఫిలిం బోర్డ్ ఆడిటోరియంలో ఫిలిం అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, నేపాల్ ఫిల్మ్ ప్రమోషన్ సర్క్యూట్ సంయుక్తంగా 'ఇండో నేపాల్ ఫిలిమ్ ఎక్స్ఛేంజి – 2023' నిర్వహించారు. నేపాల్ రాజధాని ఖాట్మాండులో ఈ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా అతిధులు తెలుగు చిత్రపరిశ్రమ గురించి అభినందించారు. ఇప్పుడు దేశం, భాషలకు అతీతంగా దక్షిణ భారత చిత్రాల పట్ల, ముఖ్యంగా తెలుగు సినిమాలంటే అబ్బురపడేలా చేశారని ఈ ఎదుగుదల క్రమం చూసి ప్రాంతీయ, చిన్న దేశాల చలన చిత్ర నిర్మాణ సంస్థలు సాంకేతిక నిపుణులు నేర్చుకోవాల్సింది ఎంతో ఉంద'ని కొనియాడు. ఇండియా నుండి ఎఫ్.టి.పి.సి. అధ్యక్షులు చైతన్య జంగా, కార్యదర్శి వి.ఎస్. వర్మ పాకలపాటి హాజరయ్యారు. ఇందులో నేపాల్ చలన చిత్ర ప్రముఖులు పాల్గొన్నారు. నేపాల్ చిత్రాలకు భారత్ దేశంలో వ్యాపార అవకాశాలు కల్పించడంతో పాటు ఇండియన్ మూవీస్ నేపాల్‌లో చిత్రీకరణ జరుపుకొనేలా కృషి సల్పుతున్న ఎఫ్‌టిపిసి ఇండియా సంస్థ సేవలను నేపాల్ ఫిలిం ప్రమోషన్ సర్క్యూట్ సంస్థ అధ్యక్ష కార్యదర్శులు నూతన్ నిపాడే, హిమాల్ అభినందించారు.

రుహానీ శర్మ లుక్

హీరో వెంకటేశ్ నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ జోనర్ చిత్రం 'సైంధవ్'. దీనికి శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నాడు. శ్రద్ధా శ్రీనాథ్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. సైంధవ్ మిషన్‌లో కీలక పాత్రలో కనిపించబోయే రేణు ఎవరనేదానిపై క్లారిటీ ఇచ్చారు మేకర్స్.ఆ పాత్రలో రుహానీ శర్మ నటించింది. ఆమె ఫస్ట్ లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇందులో రుహానీ శర్మ డాక్టర్‌గా కనిపించబోతున్నట్లు పోస్టర్ ద్వారా తెలియజేశారు. నేచురల్ స్టార్ నాని, బాలీవుడ్ నటుడు నవాజుద్దీన్ సిద్దిఖీ కీలక పాత్రలో నటించారు. చంద్రప్రస్థ ఫిక్షనల్ పోర్ట్ ఏరియా నేపథ్యంలో సాగే స్టోరీతో తెరకెక్కుతున్న ఈ చిత్రం డిసెంబర్ 22న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈ చిత్రాన్ని నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి తెరకెక్కిస్తున్నారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నాడు.

చెలరేగిన చెన్నై బౌలర్లు

సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై ఏడు వికెట్ల తేడాతో గెలుపు ● కేక పుట్టించిన కాన్వే

కాన్వే(77నాటౌట్)

చెన్నై: ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపిఎల్) సీజన్–16లో సన్‌రైజర్స్ హైదరాబాద్ నిరాశాజనక ప్రదర్శన కొనసాగుతోంది. చిదంబరం స్టేడియం వేదికగా చెన్నై సూపర్‌కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఏడు వికెట్ల తేడాతో ఘోర పరాజయాన్ని చవిచూసింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 134పరుగులే చేయగా.. ఛేదనలో చెన్నై జట్టు 18.4ఓవర్లలో 3వికెట్లు కోల్పోయి 138పరుగులు చేసి గెలిచింది.

తొలుత చెన్నై సూపర్ కింగ్స్ కట్టుదిట్టమైన బౌలింగ్, ఫీల్డింగ్ ముందు సన్‌రైజర్స్ బ్యాటర్లు క్రీజ్‌లో నిలవలేకపోయారు. ఓపెనర్ అభిషేక్ శర్మ 34 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. చెన్నై స్పిన్నర్ రవీంద్ర జడేజా 3 వికెట్లు తీసి సన్‌రైజర్స్‌ను దెబ్బకొట్టాడు. అభిషేక్ శర్మ, రాహుల్ త్రిపాఠి (21), మయాంక్ అగర్వాల్ (2)లను జడేజా పెవిలియన్ చేర్చాడు. ఓపెనర్ హ్యారీ బ్రూక్ మరోసారి నిరాశపరిచాడు. 18 పరుగులు చేసిన బ్రూక్... ఆకాశ్ సింగ్ బౌలింగ్‌లో అవుటయ్యాడు. కెప్టెన్ మార్క్రమ్ 12, వికెట్ కీపర్ హెన్రిచ్ క్లాసెన్ 17 పరుగులు చేశారు. మార్క్రమ్‌ను తీక్షణ అవుట్ చేయగా, క్లాసెన్‌ను పథీరణ పెవిలియన్ చేర్చాడు. మార్కో జాన్సెన్ 17 పరుగులతో అజేయంగా క్రీజ్‌లో నిలిచాడు. చెన్నై బౌలర్లలో రవీంద్ర జడేజా మూడు, మథీశ పథిరన, ఆకాశ్ సింగ్, మహీశ్ థీక్షణ తలా ఒక వికెట్ తీశారు.

ఛేదనలో చెన్నైకు శుభారంభం దక్కింది. గైక్వాడ్(35), కాన్వే(77నాటౌట్) కలిసి తొలి వికెట్‌కు 87పరుగులు జతచేశారు. ఆ తర్వాత గైక్వాడ్‌ను ఉమ్రన్ రనౌట్ చేయగా.. రహానే(9), రాయుడు(9) మరోసారి నిరాశపరిచారు. ఈ క్రమంలో కాన్వే, మొయిన్(6) కలిసి మరో వికెట్ పడకుండా మ్యాచ్‌ను ముగించారు. మార్ఖండేకు రెండు వికెట్లు దక్కాయి. దీంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఈ సీజన్‌లో నాల్గో ఓటమిని చవిచూడగా.. చెన్నై జట్టు 4 విజయాలతో మూడోస్థానానికి ఎగబాకింది.

పాయింట్ల పట్టిక

ఫ్రాంచైజీ	మ్యా	గె	ఓ	పా	నె.ర.
రాజస్తాన్	6	4	2	8	+1.04
లక్నో	6	4	2	8	+0.70
చెన్నై	6	4	2	8	+0.35
గుజరాత్	5	3	2	6	+0.19
బెంగళూరు	6	3	3	6	-0.06
ముంబయి	5	3	2	6	-0.16
పంజాబ్	6	3	3	6	-0.29
కోల్‌కతా	6	2	4	4	+0.19
హైదరాబాద్	6	2	4	4	-0.79
ఢిల్లీ	6	1	5	2	-1.18

మ్యా:మ్యాచ్‌లు; గె:గెలుపు; ఓ:ఓటమి; పా:పాయింట్లు; నె.ర: నెట్‌రన్‌రేట్

ఐపిఎల్‌లో నేడు..

లక్నో × గుజరాత్
(వేదిక: లక్నో; రా.7.30గం॥లకు)
ముంబయి × పంజాబ్
(వేదిక: ముంబయి, రా.7.30గం॥లకు)

కోహ్లీ, ధోనీ, రోహిత్‌కు ట్విట్టర్ షాక్

న్యూఢిల్లీ : క్రికెటర్లు ఎంఎస్ ధోనీ, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మకు ట్విట్టర్ షాకిచ్చింది. శుక్రవారం ఉదయం తమ ట్విట్టర్ ఖాతాలకు ఉన్న బ్లూ టిక్‌ను కోల్పోయారు. టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ట్విట్టర్ పగ్గాలు అందుకున్న తర్వాత మైక్రో బ్లాగింగ్ ప్లాట్‌ఫామ్‌లో పలు మార్పులు చోటుచేసుకున్నాయి. ట్విట్టర్ వెరిఫైడ్ బ్లూటిక్ కావాలనుకున్నవారు సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాల్సిందేనని మస్క్ తొలుత ప్రకటించారు. అయితే, ధోనీ, కోహ్లీ, రోహిత్ ఇతర ట్విట్టర్ యూజర్లు సబ్‌స్క్రిప్షన్ తీసుకోలేదు. ఫలితంగా వారి ప్రొఫైల్స్ నుంచి తాజాగా బ్లూటిక్ ఎగిరిపోయింది. వెరిఫైడ్ బ్లూటిక్ కోసం యూజర్లు డబ్బులు చెల్లించాల్సిందేనని, చెల్లించని వారి ప్రొఫైల్స్ నుంచి బ్లూటిక్ మార్క్‌ను తీసేస్తామని ట్విట్టర్ ఇటీవల తెలిపింది. వెరిఫికేషన్ టిక్ ఇవ్వడానికి కారణం ఉందని కూడా పేర్కొంది. యూజర్లకు బ్లూటిక్ కావాలంటే ఇండియాలో నెలకు రూ.900 సమర్పించుకోవాల్సిందే. అదే వెబ్‌లో అయితే ఈ ఫీజు నెలకు రూ.650గా ఉంది. రూ.6,800 చెల్లించి ఏడాది పాటు ట్విట్టర్ ప్రీమియం సేవలను పొందొచ్చు. అంటే నెలకు దాదాపు రూ.566 పడుతుంది. అయితే, ఈ ప్లాన్ వెబ్‌కు మాత్రమే పరిమితం.

మిక్స్‌డ్ టీమ్ ఫైనల్‌కు భారత్



అంటాల్య(టర్కీ): ఆర్చరీ ప్రపంచకప్ స్టేజ్–1 మిక్స్‌డ్ టీమ్ విభాగం ఫైనల్లోకి భారత ఆర్చరీ జట్టు ప్రవేశించింది. శుక్రవారం జరిగిన సెమీస్‌లో జ్యోతి సురేఖ, ఓజాస్ డియోటాలే జోడీ 157–155పాయింట్ల తేడాతో మలేషియాకు చెందిన ఫతిన్–సలేహ్‌లపై విజయం సాధించారు. 2వ ర్యాంకర్‌గా బరిలోకి దిగిన భారత మిక్స్‌డ్ జోడీకి తొలిరౌండ్‌లో బై లభించగా.. లక్సెంబర్గ్‌పై 159–157తో, ఫ్రాన్స్‌పై 159–156, మలేషియాపై 157–155తో గెలిచి ఫైనల్లో చైనీస్ తైపీతో పోటీకి సిద్ధమైంది. 4వ ర్యాంకర్ అతాను దాస్ 6–0తో ప్యూర్టోరియాకు చెందిన ఆడ్రియన్‌పై గెలుపొందగా.. రికర్వ్ విభాగంలో బి. ధీరజ్ సెమీస్‌కు చేరాడు. ఇక అంకిత భగత్ మూడోరౌండ్‌లో ఓటమిపాలైంది.

2023 ప్లే-ఆఫ్ మ్యాచ్‌ల షెడ్యూల్:
మే 23(మంగళ) : క్వాలిఫయర్–1(చిదంబరం స్టేడియం, చెన్నై)
మే 24(బుధ) : ఎలిమినేటర్ (చిదంబరం స్టేడియం, చెన్నై)
మే 26(శుక్ర) : క్వాలిఫయర్–2(నరేంద్ర మోడీ స్టేడియం, అహ్మదాబాద్)
మే 28(ఆది) : ఫైనల్(నరేంద్ర మోడీ స్టేడియం, అహ్మదాబాద్)

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68